కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 293 పేజీలు : 8+16 వెల : 6.50


## గత ప్రభుత్వాల కంటే 15 రెట్లు అధిక ఉద్యోగాల్ని కల్పించుకున్నాం

*కలిసి కట్టుగా అవకాశాలను కల్పించుకుంటూ బంగారు భవితకు బాటలు వేసుకున్నాం*

ప్రభుత్వ ఉద్యోగాలు, ఐటీ ఉద్యోగాలు, ప్రైవేటురంగంలోని వివిధ రకాల ఇతర ఉద్యోగాలు, నూతన పారిశ్రామిక రంగ అవకాశాలు... ఇలా అన్నీ కలిపి ప్రతి ఒక్కరూ ఉపాధి పొందేలా ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించుకున్నాం. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలలోనే విఫలమైనవాళ్లు తెలంగాణాని ఏం ఉద్ధరిస్తారు? వారు చెప్పే మాయమాటలకు మోసపోకండి. వారు ఇచ్చే ఉత్తుత్తి హామీలను నమ్మకండి.


2014 నుంచి 2023 వరకూ ఆయా శాఖలవారీగా ప్రభుత్వ ఉద్యోగాల గురించి, నియామకాల పరిస్థితి గురించి మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు **క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి.**

TelanganaJobStats.in

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ 2004-2023

| | |
|---|---|
| 2004-2014 | 10,116 |
| 2014-2023 | 1,60,083 |

మరో 42,652 కొత్త ఉద్యోగ నియామకాల ప్రక్రియ వివిధ దశల్లో ఉంది



**ఐటీ ఉద్యోగాలలో నంబర్ 1 రాష్ట్రం**

10 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన

దేశంలో ప్రతి 100 కొత్త ఐటీ ఉద్యోగాల్లో 44 హైదరాబాదుకు చెందినవే

ఐటీ ఉద్యోగాల కల్పనలో గత రెండేళ్ళుగా బెంగళూరును దాటిన హైదరాబాద్

**ఇండియాలోనే పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం**

24,000 పరిశ్రమలకు టీఎస్-ఐపాస్ ద్వారా అనుమతులు లభించాయి

4 లక్షల కోట్ల పెట్టుబడులు

ప్రైవేటు రంగంలో 24 లక్షల ఉద్యోగాల కల్పన

**దేశంలోనే అత్యుత్తమ స్టార్టప్ ఎకోసిస్టమ్ గల రాష్ట్రం**

T-హబ్ । వి హబ్ । టి ఎస్ ఐ సి । టి-వర్క్స్ టాస్క్ । టి-ఐడియా । టి-ఫైడ్

## సాధించింది చాలా ఉంది సాధించాల్సింది ఇంకా ఉంది

## కారు గుర్తుకే ఓటేద్దాం తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి

**కేసీఆర్ భరోసా**

సౌభాగ్యలక్ష్మి: పేద మహిళలకు నెలకు రూ. 3,000

ఆసరా పింఛను: నెలకు రూ. 5,016కు పెంచబడుతుంది

గ్యాస్ సిలిండర్: అర్హులైన పేద కుటుంబాలకు రూ. 400కే

అన్నపూర్ణ పథకం: తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం

రైతుబంధు: ఎకరాకు ఏటా రూ. 16,000కు పెంచబడుతుంది

కేసీఆర్ ఆరోగ్య రక్ష: ఆరోగ్య బీమా కవరేజీ రూ. 15 లక్షలకు పెంచబడుతుంది



బుధవారం సూర్యాపేటలో మాయావతిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

# దళితులను మోసం చేసిన బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

## ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

### బహుజన రాజ్యాధికార సభలో మాయావతి

**ప్రభాతవార్త, సూర్యాపేట:** దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయనందున ఈ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్‌కు లేదని బిస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నిర్వహించిన బహుజన రాజ్యాధికార సభలో ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో శాంతిభద్రతలను ప్రభుత్వం విఫలమైందని రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్నా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆమె దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పాలనలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ఈ ఎన్నికల్లో బిఎస్పీని గెలిపించాలని కోరారు. బిఎస్పీ ఒక్కటే బహుజన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా పెట్టుకుని నడుస్తున్న పార్టీ బిఎస్పీ అన్నారు. దేశంలో బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్‌లు సంపన్న వర్గాల కోసం నడుపుతున్నారని ఆమె విమర్శించారు. బిఎస్పీ అధికారంలోకి వస్తే దళిత,బహుజన వర్గాలకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పీ బలోపేతం అవుతుందని తెలంగాణలో రాజ్యాధికారం త్వరలో సాధిస్తామనే నమ్మకం ఉందన్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బిసిలను రాజకీయంగా ఎదగకుండా వివిధ పార్టీలు అణచివేస్తున్నాయన్నారు. అందుకు నిదర్శనం వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన కేసులు, దాడులే నిదర్శనమన్నారు. బిఎస్పీ అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్‌సభ్యులు రాంజీ గౌతమ్, వట్టె జానయ్యయాదవ్, రేణుక, గండూరి కృపాకర్, మాంద్ర మల్లయ్య, బాణాల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నటి దివ్యావాణి

**హైదరాబాద్,నవంబర్22,ప్రభాతవార్త:** అహంకార ప్రభుత్వ పాలనలో బానిస బ్రతుకులకు కాంగ్రెస్ విజయంతో విముక్తి కలుగుతుందని అందుకే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రముఖ సినినటీ దివ్యావాణి అన్నారు. బుధవారం ప్రముఖ సినీనటిదివ్యావాణి ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే సమక్షంలో గాంధీభవన్‌లో



బుధవారం కాంగ్రెస్‌లో చేరిన దివ్యవాణి

కాంగ్రెస్ పార్టీలో చేరినారు. దివ్యావాణికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి మాణిక్‌రావ్ ఠాక్రే ఆహ్వానించారు. 2019లో దివ్యావాణి తెలుగుదేశం పార్టీలో చేరినారు. 2022లో పార్టీకి రాజీనామాచేశారు. ప్రస్తుతం తెలంగాణలో శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో కాంగ్రెస్ విజయం ఆకాంక్షిస్తూ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు గతంలో ఆయన వద్ద పనిచేయడం ఎంతో ఆనందంగా వుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రగతిభవన్ కాదు ప్రజాభవన్ అని ప్రకటించడం నాకు నచ్చింది అందుకే ఆ పార్టీలో చేరుతున్నాను.

## కాంగ్రెస్, బిజెపి దొందూదొందే

>> కాంగ్రెస్, బిజెపి పార్టీల బండారం బయపెట్టిందన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలతో సైత ం మోటార్లకు మీటర్లు పెట్టి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. కర్ణాటక ప్రభుత్వం సైతం మోటార్లకు మీటర్లు బిగించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో ఎక్కడ చర్చకు పెట్టిన తాము సిద ్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులను ముంచడంలో కాంగ్రెస్, బిజెపి దొ ందు దొందేనని చమత్కరించారు. స్వామినాథన్ కమీషన్ నివేదికను కాంగ్రెస్ తుంగలో తొక్కిందన్నారు. తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిందని బిజెపి, కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తలసరి అదాయంలో ఉన్న రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే యేడాది 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మోసం చేసిన ఘనత బిజెపిదేనని తెలిపారు. రాష్ట్రంలో 1.50 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. కాంగ్రెస్, బిజెపికి ఓట్లు వేస్తే మోటార్లకు మీటర్లు పెట్టుమని అంగీకరించినట్లే అవుతుందన్నారు.

**అంగన్‌వాడీ, అర్టీసి కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత సిఎందే**

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు అందించడంలో అలస్యమైన రాబోయే రోజుల్లో అలా జరగదని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 43 శాతం, 33 శాతం పిఆర్‌సి ఇచ్చిన ఘనత సిఎందేనని పేర్కొన్నారు. అంగన్‌వాడీ, అశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించమన్నారు. అర్టీసి కార్మికులను, విఆర్ఎను సైతం ప్రభుత్వ ఉదో ్యగులుగా గుర్తించి ప్రభత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు. సీపీఎస్, ఓపిఎస్ విధానంపై కమిటీ వేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సారి బిఆర్ఎస్‌ను దీవించాలన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కూర మాణిక్యరెడ్డి, కొ ండం సంపత్‌రెడ్డి, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 221573
2nd Prize Rs.7000/- 46988
3rd Prize Rs.3500/-
35305 39972 49663 67771 74889
76427 83614 84159 90220 91324
4th Prize Rs.200/-
0955 1219 2366 2861 3394 4049 6903
7072 8030 9229
5th Prize Rs.100/-
0103 0998 1627 3983 4501 5173 6728
7086 8802 9845
6th Prize Rs.50/-
0193 2011 3482 4406 5638 7018 8533
0214 2054 3538 4561 5817 7052 9026
0657 2321 3580 4627 5870 7310 9283
0725 2433 3686 4672 5910 7354 9287
0745 2442 3823 4679 6017 7503 9312
0761 2489 3903 4752 6058 7605 9575
0777 2507 3913 4846 6132 7619 9695
1008 2595 4048 4915 6171 7883 9723
1012 2625 4092 4931 6183 7945 9729
1286 2849 4110 5066 6295 7949 9906
1695 2987 4114 5106 6322 8173
1718 3057 4148 5161 6347 8303
1755 3163 4212 5328 6431 8328
1955 3365 4216 5429 6644 8446
1999 3395 4310 5478 6850 8457

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 448192
2nd Prize Rs.7000/- 80341
3rd Prize Rs.3500/-
08670 17177 25830 30972 36939
70332 78059 94422 97458 97978
4th Prize Rs.200/-
2149 5143 5152 6375 6590 7849 8171
8251 8509 9004
5th Prize Rs.100/-
1355 3901 4461 5628 5805 5821 6476
7508 8303 8514
6th Prize Rs.50/-
0021 1471 2897 4709 5954 7271 8328
0251 1519 2943 4876 5962 7274 8899
0303 1649 2961 4902 5969 7407 8917
0401 1733 2967 4974 6068 7503 9069
0440 1792 3019 5035 6203 7509 9197
0811 1845 3123 5122 6249 7557 9407
0851 1861 3375 5136 6392 7572 9422
0898 1921 3470 5339 6454 7592 9442
0903 2041 3505 5361 6626 7614 9494
0943 2049 3727 5368 6682 7895 9602
0967 2272 3827 5468 6796 7970
0987 2274 4118 5609 6859 8012
1015 2421 4263 5693 6930 8131
1094 2511 4267 5854 7164 8291
1399 2736 4281 5877 7215 8324

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 821285
2nd Prize Rs.7000/- 29228
3rd Prize Rs.3500/-
06351 12462 26082 48674 56153
62015 88186 90635 91781 93777
4th Prize Rs.200/-
2563 4125 4969 5107 6789 7024 7180
7248 7968 8544
5th Prize Rs.100/-
0690 1735 1860 5157 7247 7542 8167
8941 9514 9948
6th Prize Rs.50/-
0043 1647 2928 4085 5812 7202 8976
0131 1772 3170 4119 5849 7214 8991
0180 1845 3194 4520 5916 7348 9017
0594 1982 3318 4645 5919 7462 9078
1011 2172 3495 4686 6045 7527 9129
1064 2272 3562 4719 6221 7547 9153
1104 2307 3570 4941 6294 7588 9222
1106 2341 3596 4970 6477 7706 9536
1179 2357 3724 5143 6500 8050 9595
1352 2390 3730 5204 6530 8136 9986
1537 2583 3781 5223 6586 8396
1556 2632 3797 5347 6625 8472
1572 2650 3807 5558 7034 8538
1580 2736 3966 5561 7040 8550
1582 2784 3976 5637 7177 8885

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 567237
2nd Prize Rs.7000/- 38086
3rd Prize Rs.3500/-
07554 10786 16441 29448 32222
48898 67921 76981 89923 98426
4th Prize Rs.200/-
0509 2096 2487 2595 3648 3803 4939
5499 5893 9127
5th Prize Rs.100/-
3868 3922 4581 4614 5239 5730 7795
7887 8802 9707
6th Prize Rs.50/-
0000 2005 4135 5247 6212 8114 9139
0101 2205 4200 5321 6276 8349 9315
0265 2279 4203 5381 6311 8359 9333
0690 2379 4240 5388 6323 8452 9384
0876 2813 4366 5597 6346 8465 9619
0921 2828 4436 5599 6618 8470 9624
1088 2892 4509 5670 6818 8478 9725
1236 3259 4535 5682 7363 8512 9738
1312 3361 4583 5688 7700 8558 9797
1393 3481 4675 5697 7720 8579 9995
1495 3693 4728 5944 7800 8658
1824 3732 4940 6033 7815 8746
1829 3747 4999 6095 7843 8840
1851 3948 5187 6194 7900 8899
1993 4050 5228 6199 8026 8945

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 378624
2nd Prize Rs.7000/- 81739
3rd Prize Rs.3500/-
13285 22271 26978 44640 46664
55628 70369 73820 75134 89715
4th Prize Rs.200/-
0891 3275 3791 4941 5155 5366 5852
6604 7766 9023
5th Prize Rs.100/-
0305 1344 3004 4778 5534 5598 5947
7365 8549 9241
6th Prize Rs.50/-
0013 1893 2982 4234 6306 7834 9365
0058 2118 3012 4439 6319 7952 9421
0220 2131 3026 4483 6325 8017 9472
0320 2277 3028 4571 6408 8148 9515
0324 2297 3032 4750 6442 8262 9561
0553 2525 3090 4837 6536 8275 9627
0620 2541 3195 5084 6606 8449 9815
0792 2622 3473 5171 6619 8663 9844
1363 2836 3603 5357 6658 8842 9851
1466 2844 3766 5521 6709 8966 9975
1484 2855 3933 5666 6795 9115
1512 2876 4102 5938 7232 9167
1526 2896 4142 6013 7281 9223
1655 2959 4159 6215 7542 9224
1842 2972 4187 6302 7548 9344

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 768748
2nd Prize Rs.7000/- 30430
3rd Prize Rs.3500/-
16994 24242 32083 35632 46815
48136 52178 67918 75400 86125
4th Prize Rs.200/-
0100 1193 2639 3442 3929 5102 6087
6863 8582 9460
5th Prize Rs.100/-
0164 2252 2966 4239 4618 4959 5296
5544 6897 9046
6th Prize Rs.50/-
0016 1050 2611 4580 6157 7576 8749
0163 1074 2670 4795 6329 7733 8779
0172 1115 2696 5180 6392 7734 9079
0230 1207 2865 5194 6398 7783 9080
0254 1297 3084 5197 6399 7802 9311
0509 1314 3301 5236 6402 7871 9501
0573 1325 3646 5442 6459 7876 9723
0600 1369 3737 5472 6663 8053 9817
0675 1914 3756 5475 6759 8150 9887
0733 1935 3772 5670 7026 8183 9951
0741 1996 3778 5712 7049 8237
0837 2254 4122 5766 7308 8508
0848 2255 4235 5985 7464 8531
0859 2277 4359 5986 7506 8602
1009 2331 4408 6061 7561 8680

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 172395
2nd Prize Rs.7000/- 36149
3rd Prize Rs.3500/-
07112 08277 11633 22841 61958
67314 67485 76525 95777 96017
4th Prize Rs.200/-
0043 0509 1007 2098 2295 3808 4834
4900 8244 8877
5th Prize Rs.100/-
1451 2268 3043 3759 5914 7310 7814
8555 8917 9489
6th Prize Rs.50/-
0112 1510 3526 5473 6947 8125 9275
0384 1531 3858 5627 7098 8231 9302
0414 1651 3997 5664 7121 8284 9392
0636 1664 4036 5758 7215 8285 9418
0650 1792 4125 5873 7242 8340 9457
0668 2150 4297 5916 7289 8393 9490
0753 2384 4536 5996 7440 8411 9609
0824 2432 4544 6098 7446 8514 9610
0891 2640 4627 6131 7460 8533 9623
0967 2861 4649 6316 7545 8591 9757
1050 2866 4680 6446 7626 8751
1136 3177 4844 6594 7700 8889
1211 3275 4856 6605 7743 9005
1213 3290 5236 6637 7774 9175
1485 3520 5254 6810 8024 9202

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 843512
2nd Prize Rs.7000/- 85219
3rd Prize Rs.3500/-
13524 34608 40236 40642 46084
51676 64154 69387 70123 72446
4th Prize Rs.200/-
0282 1063 3291 3561 3911 5415 5764
6047 7134 7881
5th Prize Rs.100/-
0073 1264 1692 1909 3144 3445 4066
4828 7119 8567
6th Prize Rs.50/-
0110 0793 2554 4198 5545 6864 8351
0221 0978 2571 4299 5564 7007 8971
0381 1027 2799 4305 5665 7059 9062
0388 1257 2858 4320 5760 7150 9263
0399 1283 2915 4455 5807 7259 9268
0421 1467 2959 4533 5960 7566 9339
0453 1503 3111 4540 5980 7591 9575
0483 1522 3293 4834 6271 7709 9652
0518 1775 3435 4843 6285 7719 9716
0625 1850 3650 4915 6478 7757 9935
0719 2064 3684 4986 6630 7930
0729 2076 3786 5015 6666 8017
0751 2132 4045 5098 6790 8107
0773 2198 4076 5247 6799 8162
0790 2456 4143 5393 6820 8219

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 342432
2nd Prize Rs.7000/- 83178
3rd Prize Rs.3500/-
01908 03327 06631 10713 20966
41537 46951 48230 56545 97563
4th Prize Rs.200/-
0551 0763 1898 3384 3979 4165 6328
7754 7828 9890
5th Prize Rs.100/-
0670 0938 1850 5100 5651 8664 8734
8738 9100 9430
6th Prize Rs.50/-
0064 1551 3232 4478 5832 7312 8652
0105 1568 3271 4717 5948 7644 8673
0180 1664 3276 4786 6011 7720 9090
0263 1709 3337 4922 6213 7768 9420
0509 1725 3366 4924 6265 7797 9528
0652 1792 3373 5065 6388 8079 9564
0669 1868 3455 5090 6624 8098 9568
0847 2088 3509 5220 6736 8216 9785
1120 2289 3602 5269 6821 8231 9840
1134 2488 3692 5302 6857 8432 9921
1173 2508 3731 5365 6958 8438
1284 2513 3800 5428 7096 8475
1323 2539 4109 5498 7148 8512
1389 2784 4182 5581 7177 8539
1412 3114 4444 5693 7194 8603

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 658834
2nd Prize Rs.7000/- 43856
3rd Prize Rs.3500/-
09503 25567 32538 35941 51441
59504 75563 88949 92499 93981
4th Prize Rs.200/-
0356 1485 4288 4488 4864 5944 5995
8040 9047 9217
5th Prize Rs.100/-
2549 3444 4083 4757 7184 7440 7981
8215 8892 9486
6th Prize Rs.50/-
0064 1763 3529 4898 6166 7304 8881
0135 1881 3545 4994 6349 7476 8931
0386 1930 3661 5014 6377 7681 9026
0508 1950 3864 5293 6505 7759 9120
0518 1955 3893 5294 6535 7861 9283
0559 2231 4021 5523 6548 7994 9458
0753 2315 4146 5620 6583 8042 9644
0974 2377 4249 5692 6775 8182 9663
0989 2386 4265 5701 6861 8283 9832
0992 2602 4354 5823 6872 8460 9961
1309 2806 4417 5826 6891 8568
1511 2872 4423 5895 7064 8586
1550 2934 4745 5922 7125 8740
1716 3311 4801 5992 7131 8768
1755 3366 4802 6125 7195 8795

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 258769
2nd Prize Rs.7000/- 14181
3rd Prize Rs.3500/-
28586 32760 39674 48593 54894
68305 74938 75563 84638 91478
4th Prize Rs.200/-
0123 0748 1663 1827 1953 2466 6462
7151 8347 8424
5th Prize Rs.100/-
0496 1111 2988 3677 3897 4852 5315
7249 9300 9621
6th Prize Rs.50/-
0184 2348 2953 4315 5718 7341 9325
0236 2367 3003 4385 5779 7550 9357
0255 2372 3260 4507 5850 7730 9367
0285 2417 3301 4652 5954 7845 9441
0438 2468 3432 4653 6061 7871 9459
0774 2486 3522 4663 6063 8101 9588
1076 2602 3563 4692 6078 8117 9714
1255 2636 3571 4843 6172 8126 9834
1291 2660 3728 4864 6600 8256 9861
1393 2673 3744 4895 6974 8280 9955
1476 2798 3804 5220 7040 8335
1555 2833 3862 5270 7091 8726
2048 2869 4027 5358 7100 8798
2262 2871 4111 5399 7224 8841
2328 2936 4183 5613 7303 9174

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 681427
2nd Prize Rs.7000/- 92143
3rd Prize Rs.3500/-
24523 29476 35869 46589 57694
64949 71355 83764 94637 95749
4th Prize Rs.200/-
0182 0981 1855 1870 4759 5373 6323
6802 9311 9894
5th Prize Rs.100/-
0375 1429 2122 2845 4341 5627 7079
8093 8307 9323
6th Prize Rs.50/-
0262 1322 3094 4430 5883 7064 8112
0318 1488 3140 4493 5985 7082 8313
0482 1576 3150 4844 6063 7129 8488
0559 1747 3289 4889 6081 7142 8528
0576 1952 3596 4894 6135 7172 8632
0581 1973 3615 4913 6166 7334 8853
0587 1980 3640 4986 6277 7491 8866
0838 2414 3994 5143 6614 7643 8999
0840 2419 3996 5146 6659 7659 9313
0962 2427 4005 5264 6698 7748 9811
1126 2472 4087 5304 6817 7807
1187 2617 4139 5351 6822 7908
1279 2771 4203 5367 6927 7975
1309 2810 4248 5420 6941 8012
1311 3063 4403 5655 6944 8056

## 27న హైదరాబాద్‌లో ప్రధాని భారీ రోడ్‌షో

>> వరకు బహిరంగ సభలో పాల్గొని అక్కడి నుంచి 7.35గంటలకు బేగంపేట విమానశ్రయానికి చేరుకుని అక్కడిని రోడ్డు మార్గంలో రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. 26వ తేదిన దుబ్బాక, నిర్మల్ పబ్లిక్ సమావేశాలలో పాల్గొంటారు. ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు కస్తయ్య శాంతి వనంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా మధ్యాహ్నం 2గంటలకు దుబ్బాకకు వెళ్లారు. 2.15 గంటలకు 2.45 వరకు దుబ్బాకలో నిర్వహించే పబ్లిక్ మీటింగ్‌లో మోడి పాల్గొంటారు. ఆ సభ అనంతరం నిర్మల్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 3.45 నుంచి సాయంత్రం 4.25 వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడి నుంచి దుండిగల్ విమానశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి సాయంత్రం 5.45గంటలకు తిరుపతికి వెళ్లనున్నారు. 27వ తేదిన మహబూబ్‌బాద్, కరీంనగర్ పబ్లిక్ మీటింగ్, హైదరాబాద్ రోడ్‌షోలలో పాల్గొననున్నారు. 27వ తేదిన ఉదయం తిరుపతి నుంచి బయలుదేరి 11.30గంటలకు హకీంపేట విమానశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయటకు మహబుబాబాద్‌కు చేరుకుని మధ్యాహ్నం 12.45గంటల నుంచి 1.25ంటల వరకు నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని కరీంనగర్‌కు చేరుకుని అక్కడ 2.45గంటల నుంచి 3.25 గంటలకు నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని సాయంత్రం 4.40గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు. సాయంత్రం 5గంటల నుంచి 6గంటల వరకు రోడ్ సో నిర్వహించి సాయంత్రం 6.25గంటలకు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.

## అక్బరుద్దీన్‌పై కేసు

>> దిగాయి, కత్తి పోట్లు వున్నాయి.. నన్ను కామెంట్లు చేసేందుకు, నాపై పోటీచేసేందుకు వస్తున్నారు.. అంటూ వ్యాఖ్యానించారు. అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శివచంద్ర ఫిర్యాదు చేశారు. అక్బరుద్దీన్ ఓవైసి రెండు మతాల మధ్య గొడవలు పెట్టే విధంగా వ్యవహరించారని, ఆయన ప్రసంగం అలాగే వుందని, తన విధులకు కూడా ఆటకం కలిగించారని ఫిర్యాదులో తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు సంతోష్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఐపిసి 353, 506, 253ఎ, 505 (2), 125 ఆర్‌పి సెక్షన్ల కింద బుధవారం కేసు నమోదు చేశారు. కాగా అక్బరుద్దీన్‌పై నమోద్దైన కేసుపై విచారించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని దక్షిణ, తూర్పు మండల డిసిపి రోహిత్ రాజ్ మీడియాకు తెలిపారు. కాగా అక్బరుద్దీన్‌పై నమోద్దైన కేసు గురించి కొత్వాల్ సందీప్ శాండిల్యా స్పందిస్తూ దీనిపై విచారణ చేస్తున్నామని తెలిపారు. అక్బరుద్దీన్ విజ్ఞత లేకుండా మాట్లాడారని, పోలీసులు ప్రజల కోసమే విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. మరోవైను అక్బరుద్దీన్‌పై పోలీసులు కేసు నమోదు చేయడంపై మజ్లిస్ పార్టీ నాయకులు సీఈఓ వికాస్ రాజ్‌ను కలిశారు. పోలీసులు తమ నేత అక్బరుద్దీన్ ప్రచారానికి ఆటంకం కలిగించారని, సమయానికి ముందే సమావేశాన్ని ముగించాలని చెప్పారని వారు ఆ ఫిర్యాదులో తెలిపారు. నిబంధనలు పాటించని పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కాంగ్రెస్ వస్తే రైతులు ఆగమాగం

>> చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 15ఏండ్ల సుదీర్ఘంగా పోరాటం అనంతరం తెలంగాణ వచ్చిందన్నారు. తెచ్చుకున్న ప్రత్యేక అభివృద్ధి సంక్షేమం నినాదంతో దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దామన్నారు. తెలంగాణలో విధివంచితులను ఆదుకోవాలని, పింఛన్ 200 ఇస్తే ఎవరి ముక్కున సరిపోతుందని చెప్పి మొదలు రూ.1016 చేసినం, తదనంతరం సంపద పెంచి మళ్లీ 2016కు పెంచినం. రానున్న రోజుల్లో 5వేలకు పెంచుతాం..కంటి వెలుగు లాంటి పథకాలు వస్తుందని ఎవరైనా ఊహించినరా, మూలకు పడ్డ ముసలవ్వలను కంటి పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేశామని చెప్పారు. ప్రతి గ్రామానికి, బస్తీకి, వార్డులకు 3కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 80లక్షల మందికి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అమ్మఒడి వాహనలు గర్భిణిలకు పరీక్షలు నిర్వహించి, ఆడపిల్ల పుడితే రూ.13వేలు, మగపిల్లవాడు పుడితే 12వేలు అందజేశాం. ఇలా ఎన్నో పథకాలను పేదల కోసం అమలు చేశామని చెప్పారు. రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టుల ద్వారా నీళ్లిస్తే అన్ని రాష్ట్రాల్లో పన్ను ఉంటది కానీ తెలంగాణ రద్దు చేసినట్లు వెల్లడించారు. 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు అందజేస్తున్నామని, ఎరువులు విత్తనాలు అందజేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుబీమా అమలు చేస్తూ పండిన పంటనే ప్రభుత్వం కొంటుందన్నారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ మాట్లాడున్నడు రైతు బంధు దుబారా ఖర్చు అని, మరి రైతు బంధు కావాలో వద్దా అని ప్రశ్నించారు. మళ్లీ బీఆర్ఎస్ వస్తే ఎకరాకు ఏడాదికి రూ.16వేలు చేస్తామన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 24గంటల కరెంట్ వేస్ట్ అంటున్నాడని, 3గంటలు చాలని అంటున్నాడని 24కరెంట్ కావాలో, 3గంటల కరెంట్ రైతులే నిర్ణయించుకోవాలన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మళ్లీ గెలిస్తేనే ఈపథకాలు అన్ని అమలు అవుతాయని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలను ఎత్తుకొని పోతుందన్నారు. 10హెచ్‌పీ మోటారు పెడితే 3గంటలకు ఒక ఎకరా పారుతదని రేవంత్‌రెడ్డి అంటున్నాడని రైతులు 10హెచ్‌పీ మోటారు ఎక్కడి తేవాలో చెప్పాలన్నారు. 3, 5హెచ్‌పీ మోటార్లే రైతులు వాడుకుంటారని కనీసం అవగాహన మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు మాత్రం ధరణి ఎత్తేస్తామని బంగాళాఖాతంలో కలుపుతామని మాట్లాడుతున్నారని చెప్పారు. ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. వైకుంఠంలో పెద్దపాము మింగినట్లు అయితది మన బతుకులు మళ్లీ ఆగం అయితాయన్నారు. గతంలో మహబూబ్‌నగర్ ఎట్లుండే ఇవాల ఎట్లయిందో ప్రజలు గమనించాలన్నారు. బైపాస్‌రోడ్డు, శిల్పారామం, మినీట్యాంక్‌బండ్, ఐటీ టవర్, ఐలాండ్, నెక్లెస్ రోడ్డు, కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ తెలంగాణలో ఎక్కడా లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం కింద మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 30కోట్లు చెక్కులు అందించారన్నారు. దివిటిపల్లిలో నేడు 10వేల కోట్లతో అమర్‌రాజా లిథియం గిగాసెల్ పరిశ్రమ తీసుకొచ్చారని చెప్పారు. మంచి వాళ్లు గెలిస్తే మళ్లీ మంచి జరుగుతది. ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడు 14రోజులకు ఒకసారి నీళ్లొస్తే సిగ్గుపడుతుంటిమని గుర్తుచేశారు. ఇవాలా ఎట్లొస్తున్నయి నీళ్లు..గమనించి ఓటేయాలని కోరారు.



బుధవారం హైదరాబాద్‌లో మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులతో భేటీ అయిన గవర్నర్ తమిళిసై

## మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులను కలిసిన గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్22:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం తెలంగాణ గవర్నర్,పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్... రాష్ట్ర మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులను ఐటీసీ కాకతీయ హోటల్‌లో కలిశారు. మర్యాదపూర్వకంగానే తమిళిసైను కలిసి నరసింహన్ దంపతులు ముచ్చటించినట్లు సమాచారం. రాజకీయంగా వీరి మధ్య ఎలాంటి చర్చ జరగలేదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.

## ఇంటి వద్దే ఓటు

>> వినియోగించుకునే వారికి ఓటింగ్ ప్రక్రియను ఈనెల 26 కల్లా పూర్తి చేయాలని ఆర్వోలకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు.

ఇంటి వద్ద ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డు చేస్తున్నారు. ఆ ఓట్లను భద్ర పరిచి ఓట్ల లెక్కింపు రోజున మొదట లెక్కిస్తారు.

## మళ్లీ ఇందిరమ్మ రాజ్యం

>> భూములను కాల్వలకు పోకుండా ఆపి పక్కన ఉన్న రైతుల భూములు గుంజుకున్నారని ఆరోపించారు. రైతుల వడ్లకు గిట్టుబాటు ధర ఉండదు కానీ కెసిఆర్ ఫాంహౌజ్‌లో పండించే వడ్లను మాత్రం రూ.4,250కి కొనుగోలు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయం అన్నారు. నీవు బక్కటోనివి కాదని బకాసురుడివి అని, కెసిఆర్ తింటే బకాసురుడు పంటే కుంభకర్ణుడు అన్నారు. నా నియోజకవర్గానికి వెళ్ళి నాపై విమర్శలు చేస్తావా నాది కంపు నోరు అని మాట్లాడుతున్నావా కెసిఆర్, ఒక్కసారి మనిద్దరం కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేసుకుందామని, ఎవరిది కంపు నోరో తెలుస్తుందన్నారు. సిఎం కెసిఆర్‌పై రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నష్టపరిహారం ఇప్పిస్తామని, పరిశ్రమలు ఏర్పాటు చేపిస్తామని, అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ రావాలని, ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించిందని, ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.2500 నగదు, అర్హులైన వారందరికీ రూ.500లకే సిలిండర్, మహిళలకు ఎక్కడికి వెళ్ళినా బస్సు ప్రయాణం ఉచితమని, పేదవారికి ఇండ్లు, రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.15వేలు, కౌలు రైతులకు కూడా ఇస్తామన్నారు. ఉపాధి హామీ కింద సంవత్సరానికి రూ.12వేలు, ఫీజు రియంబర్స్‌మెంట్, రూ.4వేల పెన్షన్ ఇవన్నీ రావాలంటే సిఎం కెసిఆర్‌ను బొంద పెడితేనే అమలు అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి కామ్రేడ్‌లు కూడా మద్దతు ఇస్తున్నారని, సిఎం కెసిఆర్‌ను అంతమొందించేందుకు అన్ని శక్తులు ఒక్కటయ్యాయన్నారు. అంతకు ముందు రేవంత్‌రెడ్డి స్టేజీ పైకి ఎక్కగానే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సిఎం సిఎం అంటూ నినాదాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఓడిపోతాననే భయంతోనే కామారెడ్డికి వెళ్ళాడని, గతంలో తన గ్రామం చింతమడకలో ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చాడని, పది సంవత్సరాల నుండి గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండి ఏ ఒక్కరికి సహాయం చేయలేదన్నారు. సిఎం చంద్రశేఖర్‌రావు పనికిరాని పువ్వు అని, ఏడు సంవత్సరాల క్రితం గజ్వేల్‌లో సమావేశం ఏర్పాటుచేసినప్పుడు ఇండ్లులేని నిరుపేదలందరికీ 5వేల ఇండ్లు నిర్మించి ఇస్తానని మాట ఇచ్చి 5ఇండ్లు కూడా ఇవ్వలేదన్నారు. గజ్వేల్‌లో కెసిఆర్‌ను ఓడించి తీరుతామని, కెసిఆర్‌ను ఓడించి రేవంత్‌రెడ్డికి గిఫ్ట్‌గా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, మొనగారి రాజు, నక్క రాములుగౌడ్,మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ్ కృష్ణ, నాయకులు పోచయ్య, రాజ్యం, స్వామి, మల్లేశం, నర్సింలు, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 23-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
ఏకాదశి రా.9.02, ఉత్తరాభాద్ర
సా.5.16, వ.తె.4.38-6.09,
దు.ఉ.10.01-10.46, 2) మ.2.31-3.16
శుభసమయం ఉ.5.00-5.50 అనురాధ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** బ్యాంకింగ్ వ్యవహారాలు అనుకూలిస్తాయి. చిరకాల పరిచితుల సలహాలను అమలు చేస్తారు.

**వృషభం :** వివాదాస్పద అంశాలు ప్రతికూలం కాకుండా జాగ్రత్త వహిస్తారు. కార్యదక్షతను కనబరుస్తారు.

**మిథునం :** మొండి వైఖరిని కనబరుస్తారు. మూలకు పడిన పనులు కొంతవరకు పూర్తవుతాయి.

**కర్కాటకం :** ఊహాలోకాలకు తెరదించి వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు.

**సింహం :** కుటుంబంలో ఒకరికి నూతన ఆదాయ మార్గం లభిస్తుంది. గోప్యంగా వ్యవహరిస్తారు.

**కన్య :** ప్రయోజనాలను పదిల పరచుకోవడానికి గాను ఒదిగి ఉంటారు. ధనలాభ సూచన.

**తుల :** స్థాయికి మించి వ్యాపార వ్యవహారాలను నేర్పుగా సర్దుబాటు చేస్తారు. వాహన యోగ సూచన.

**వృశ్చికం :** కాలహరణం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. మీలోని కొత్త కోణం వెలుగు చూస్తుంది.

**ధనుస్సు :** నమ్మకమే పునాదిగా ఆత్మ విశ్వాసంతో శ్రమించి మంచి ఫలితాలను సాధిస్తారు.

**మకరం :** సంతకాల విషయంలో జాగ్రత్తలు అవసరం. మంచి అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** సొంత విషయాలలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్టవేస్తారు. ధనలాభం.

**మీనం :** నూతనోత్సాహాన్ని కలిగి ఉంటారు. ఇతరులు చెప్పేది ఓర్పుగా వింటారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## 80 సీట్లు గ్యారంటీ

>> ఉంటుందన్నారు. పేదల కష్టాలను తీర్చిన కాంగ్రెస్‌పార్టీని మీరంత ఆద రించాలని కోరారు. ఈ సందర్భంగా నల్లగొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదరించాలని పేర్కొన్నారు. అనంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ ఠాక్రే, నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, నేతి విద్యాసాగర్, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్ముల మోహన్‌రెడ్డి, పాశం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కే ఓటేస్తారు

>> ఉన్న పీసీసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి... బిజెపి సిద్ధాంతాలను.. కాంగ్రెస్‌లో అమలు చేస్తున్నారని కెటిఆర్ ఆరోపించారు. ప్రధాని మోదీ గురించి రేవంత్ ఒక్కరోజు కూడా ఎందుకు విమర్శలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్,బిజెపి రెండు ఒక్కటే అని కెటిఆర్ తెలిపారు. యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పనకు కట్టుబడిఉన్నామన్న ఆయన... ఇప్పటికే భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని, వెబ్‌సైట్‌లో అన్ని వివరాలు పొందుపరిచినట్లు వివరించారు. హామీలో ఇచ్చిన వాటి కంటే ఎక్కువ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. యువతకు తమ పట్ల అవిశ్వాసం ఉందని కెటిఆర్ తెలిపారు. ఎన్నికల ఫలితాలు రాగానే ఉద్యోగాల భర్తీ,జాబ్ క్యాలెండర్‌పై దృష్టి సారిస్తామని అన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో మైనారిటీలకు చాలా చేశామని, వారి మద్దతు తమకే ఉంటుందని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. రైతుబంధు చెల్లింపులకు అనుమతించాలని ఈసీని ఇప్పటికే రెండుసార్లు కోరినట్లు తెలిపారు. రైతుబంధు చెల్లింపులకు వెంటనే అనుమతి ఇవ్వాలన్న ఆయన పిఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదలకు లేని అడ్డంకి రైతుబంధుకు ఎందుకని ప్రశ్నించారు. ఈసీ అనుమతించకపోతే ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే రైతుబంధు చెల్లింపులు చేస్తామని కెటిఆర్ తెలిపారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 293 పేజీలు : 8+16 వెల : 6.50

వివేక్ వెంకటస్వామిపై 'ఫెమా' ఉల్లంఘన కేసు 6లో
ఏడాదిన్నరలోపు పాలమూరు పథకంతో సాగునీరు: సిఎం 7లో

# 80 సీట్లు గ్యారంటీ


నల్లగొండ విజయభేరి సభలో అభివాదం చేస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

## యువత ఉద్యోగ కల్పనకు పెద్దపీట
## పేదల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్
## ధనిక రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన బిఆర్ఎస్
## మోడీ, కెసిఆర్, ఒవైసిలు ఒక్కటే
## నల్లగొండ కాంగ్రెస్ విజయభేరి సభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**ప్రభాతవార్త నల్లగొండ:** యువతకు ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేస్తామని ఐఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నల్లగొండలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభకు ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కుంభకోణాలో కూరుకపోయిందన్నారు. ప్రధాని మోదీ, సిఎం కెసిఆర్, ఓవైసిలు ఒక్కటే అని పేర్కొన్నారు. తెలంగాణలో 80స్థానాలతో అధికారం చేపట్టబోతున్నామన్నారు. పేదల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్‌పార్టీ, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను తీసుకవస్తామన్నారు. అణగారినవర్గాలకు న్యాయం చేస్తామని తెలిపారు. అధికారం చేపట్టాక ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. సిఎం కెసిఆర్ ఇందిరాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖర్గే ఖండించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరా గాంధీ నాగార్జునసాగర్ ప్రాజెక్టును నిర్మించిందని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించకుంటే ఏ విధంగా ఉండేదోనని తెలియజేశారు. ఇందిరా గాంధీ దేశంలో 20 సూత్రాల పథకం తీసుకవచ్చి పేదరిక నిర్మూలనను ప్రారదో లిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలు అనేక కుంభకోణాలలో ఉన్నారన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చాడని పేర్కొన్నారు. కెసిఆర్, ప్రధాని మోదీ, ఒవైసిలువంతన పాడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను అందిస్తామన్నారు. పేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ముందు

≫2

# కాంగ్రెస్ వస్తే రైతులు ఆగమాగం


సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

## రైతుబంధుకు దూరమవుతారు
## ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్
## మహబూబ్‌నగర్ ఎంపీగానే తెలంగాణ సాధించాం
## ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, 22 ప్రభాతవార్త:** ధరణి ఎత్తివేసి దాని స్థానంలో భూమాత పేరుతో కాంగ్రెస్ నేతలు కొత్త విధానం తీసుకొస్తామని చెబుతున్నారని, భూమాత పేరుతో భూమేతగా మారుతారని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ దుయ్యబట్టారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్‌పార్టీ అని, బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ఏర్పాటు కోసమని, 1969లో ఇదే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమంలో 400మందిని పొట్టనపెట్టుకుందని, 2004లో తెలంగాణ ఇస్తామని చెప్పి పదేండ్లు నానా ఇబ్బందులకు గురిచేసి, చివరకు తాను కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడోనినదించి అందరినీ ఏకం చేసి ముందుకుసాగితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని సీఎం కేసీఆర్‌అన్నారు. మహబూబ్‌నగర్‌లో బుధవారం బీఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు

≫2


బుధవారం మహబూబ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం

## పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి లేని అడ్డంకి రైతుబంధుకు ఎందుకు?: మంత్రి కెటిఆర్

# ఆలోచించేవారు బిఆర్ఎస్‌కే ఓటేస్తారు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్22:** రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో యువత,మహిళలు,మైనారిటీలు సహా అన్ని వర్గాల వారు తమ వైపే ఉన్నారని కెటిఆర్ తెలిపారు. ఎన్నికల్లో 80కి పైగా సీట్లతో బిఆర్ ఎస్ మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విశ్వాసం వ్యక్తం చేశారు. పలు అంశాలపై మీడియా ప్రతినిధులతో కెటిఆర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాంగ్రెస్ హవా అనేది ఉట్టి ప్రచారం మాత్రమే అన్న ఆయన... అదంతా సోషల్ మీడియాలో మాత్రమే సాధ్యం అని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్‌కు ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందన్న కెటిఆర్... ఆలోచించే ప్రతి ఒక్కరూ గులాబీ పార్టీకు ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆరెస్సెస్ మూలాలు

≫2

# ఇంటి వద్దే ఓటు

## వినియోగించుకున్న వృద్ధులు, దివ్యాంగులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్22:** రాష్ట్రంలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో 9వేల మంది ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు,80 ఏళ్లపైబడిన వారు,అత్యవసర సేవలు అందించే 13శాఖల అధికారులు,ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించింది. ఈ తరహాలో ఓటింగ్‌కు 12 డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు అర్హులైన 29,267 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 9,174 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఈ 9174 ఓటర్లలో 80 ఏళ్లకు పైగా వయస్సు ఉన్నవారు 6,226 మంది, దివ్యాంగుల్లో 2,884 మంది, అత్యవసర సర్వీసుల విధుల్లో ఉన్నవారు 64 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇంటి వద్దే ఓటు హక్కు

≫2

పోల్ పోరు

## 27న హైదరాబాద్‌లో ప్రధాని భారీ రోడ్‌షో

### 3 రోజులు ఆరు సభలు



**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 3 రోజులు పర్యటించనున్నారు. 6 సభలలో ప్రసంగించడంతో పాటు, హైదరాబాద్‌లో భారీ రోడ్ షో నిర్వహించేందుకు బిజెపి నేతలు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో మూడు రోజుల ప్రధాని పర్యటకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయింది. ఈనెల 25న కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాలో ప్రచారం, 26న దుబ్బాక, నిర్మల్, 27న మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాలో సమావేశంతో పాటు హైదరాబాద్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు. 25న రాత్రికి రాజ్‌భవన్‌లో బస చేయనున్నారు. ఈనెల 25వ తేదిన మధ్యాహ్నం 1.25గంటలకు దుండిగల్ విమానశ్రయానికి చేరుకుని కామారెడ్డి బహిరంగ సభలో 2.55గంటల వరకు పాల్గొని, అక్కడి నుంచి 4.05గంటలకు రంగారెడ్డి జిల్లాకు చేరుకుని 4.15గంటల నుంచి 4.55గంటల

≫2

## అక్బరుద్దీన్‌పై కేసు

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** మజ్లిస్ పార్టీ ఉప నాయకుడు చాంద్రాయణగుట్ట ఎంఎల్ఏ అక్బరుద్దీన్ ఓవైసి పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో సంతోష్ నగర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదయ్యింది. మంగళవారం రాత్రి స్థానిక లలితాబాగ్‌లో ఎన్నికల సభలో పాల్గొన్న అక్బరుద్దీన్ ఓవైసి పది గంటలకు సమయం ముగుస్తుందని సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శివచంద్ర గుర్తుచేసి ప్రచారాన్ని వెంటనే ముగించాలని కోరారు. దీంతో ఆగ్రహం చెందిన అక్బరుద్దీన్ తనను ఎవరూ ఆపలేరని, ఆపేవారు ఇంతవరకు ఎవరూ పుట్టలేదని, నాచేతికి వాచీవుందని, ఇంకా ఐదు నిమిషాల సమయం వుందని, ఏమైనా మాట్లాడతానని చిందులుతొక్కారు. నేను కను సైగ చేస్తే పోలీసులంతా పరుగులు పెట్టాల్సి వుంటుందని ఆగ్రహంగా ఊగిపోతు అన్నారు. నేను అలసి పోయాననుకుంటారా? అలసి పోలేదు, నా ఒంట్లో బుల్లెట్లు

≫2

## రైతులను ముంచడంలో కాంగ్రెస్, బిజెపి

# దొందూదొందే

### ఆ రెండు పార్టీలకు ఓటేస్తే రైతులకు మీటర్ల కష్టాలే: మంత్రి హరీష్



**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు బోరుబావులకు, బావికాడి మోటార్లకు మీటర్లు పెట్టానని చెప్పిన దమ్మున ఏకైక నాయకుడు సిఎం కెసిఆర్ అని మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర అర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యాలపై అయన ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓట్లు వేస్తే మోటార్లుకు ఇక మీటర్లేనని తెలిపారు. మోటార్లకు మీటర్లు బిగిస్తే కేంద్రం నుంచి రూ.25 వేల కోట్ల నిధులిస్తామని చెబితే సిఎం కెసిఅర్ మీ నిధులు అవసరం లేదని 69 లక్షల మంది రైతుల సంక్షేమమే తన ధ్యేయమని మోటార్లకు మీటర్లు బిగించలేదన్నారు. దేశంలో రైతులకు రక్షణ సిఎం కెసిఅర్ అనీ తేలిపోయిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంటును అందిస్తున్న ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. బోరుబావులకు, బావికాడి మోటార్లకు మీటర్ల పెట్టనందుకే తెలంగాణకు నిధులు ఇవ్వలేదని నిర్మలాసీతారామన్ కుండబద్దలు కొట్టినట్లు చెప్పారని మంత్రి గుర్తు చేశారు. మోటార్లకు మీటర్లు పెట్టని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బిజెపి నాయకులు పచ్చి అబద్దాలతో అదరగొట్టే మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశంలోని పలురాష్ట్రాలు మోటార్లకుమీటర్ల పెట్టడానికి లైన్‌లోసిద్ధంగాఉన్నారని నిర్మలాసీతారామన్

≫2


బుధవారం గజ్వేల్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తున్న రేవంత్‌రెడ్డి

# మళ్లీ ఇందిరమ్మ రాజ్యం

### కెసిఆర్ దోచుకున్న లక్ష కోట్లు తిరిగి వసూలు చేస్తాం: పిసిసి చీఫ్ రేవంత్

**గజ్వేల్ / గజ్వేల్ టౌన్, నవంబర్ 22 (ప్రభాతవార్త):** నేను సుక్క ముట్టను.. నీకు సుక్క లేనిదే నడువవు... నీకు నాకు పోలికనా అంటూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంట నర్సా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగసభలో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గజ్వేల్ గడ్డమీద కెసిఆర్‌ను ఓడిస్తే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందని అన్నారు. నేను ఏకలింగాన్ని అని, బుక్కెడు బువ్వ ఐతే చాలు అని తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణకే ముఖ్యమంత్రి అయ్యి వేల ఎకరాల భూములను కబ్జా చేస్తూ లక్షల కోట్ల రూపాయలను ప్రాజెక్టుల పేరుతో నొక్కేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదల వద్ద గుంజుకున్న భూములు పేదలకే తిరిగి ఇస్తామని అన్నారు. గజ్వేల్‌ను అభివృద్ధి చేస్తాడనే నమ్మకం ఇక్కడ ప్రజలకు పోయిందనే భావనతోనే కెసిఆర్ మనసులో పెట్టుకొని కామారెడ్డికి పోయాడని, అక్కడ సైతం నా చేతిలో ఓటమి తప్పదన్నారు. కెసిఆర్‌ను బొంద పెట్టడానికి గజ్వేల్ నుండే శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ప్రాజెక్టు కాల్వలుఅన్నీ ఫాంహౌజ్‌కే వెళ్తున్నాయని, కావేరీసీడ్స్ కంపెనీ భాస్కర్‌రావు

≫2

## నిరంకుశ పాలనను

# తరిమికొట్టాలి

### అవినీతి రహిత తెలంగాణ కోరుకుంటున్నా
### తూర్పులో కాషాయ జెండాను ఎగుర వేద్దాం
### జనసేన అధినేత పవన్ కల్యాణ్

**పోచమ్మ మైదాన్, నవంబర్ 22, ప్రభాతవార్త:** అవినీతి రహిత తెలంగాణను తాను కోరుకుంటున్నానని, ఇందుకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేసి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. బుధవారం బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మహానగరంలోని హంటర్‌రోడ్డులో బిజెపి ఏర్పాటు చేసిన ప్రచార సభలో ఆయన ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, పశ్చిమ అభ్యర్థి రావు పద్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది బలిదానం అయ్యారో వారి స్ఫూరినతని కొనసాగిస్తానని, తెలంగాణలో బిజెపితో పాటు జనసేన పార్టీ సేవలు అవసరం అనిపిస్తుందన్నారు. బిసి బిడ్డను సిఎంగా చూడాలని బిజెపి కోరుతునన అజెండాలో తాను కూడా ఒకడినని, ఆంధ్ర నాకు జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మ ఇచ్చిందన్నారు. తెలంగాణలో కనీసం తాగునీరు లేని తండాలను గతంలో తాను గుర్తించినట్టు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఒతండాలో తాను బోరుబావి వేయించినట్టు తెలిపారు. వరంగల్ తూర్పు, పశ్చిమ బిజెపి అభ్యర్థులను ఖచ్చితంగా గెలిపించుకుంటామన్నారు. ఇక నుండి మీ కష్టసుఖాల్లో నేను పాలు పంచుకుంటానని, అవినీతి రహిత తెలంగాణను తాను కోరుకుంటున్నానని, గద్దర్‌తో కలిసి సామాజిక తెలంగాణ సాధించాలనుకున్నా అన్నారు.

మోడీ తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిగా హామీ ఇచ్చారు. ఇప్పటికే 31 మంది ఓబిసిలను కేంద్ర మంత్రులుగా నియమించారు. గద్దర్ తన ఆశయాలు నెరవేరే క్షణం ఇపుడు సాకారం అవ్వబోతుందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే ఓరుగల్లు భద్రకాళి వారికి మొక్కులు తీర్చుకుంటానని అన్నారు.


బుధవారం వరంగల్ ఎన్నికల ప్రచారంలో జనసేన అధినేత పవన్

తెలంగాణ తన గుండె చప్పుడు అని ఆ మాట వింటే చాలు తన రోమాలు నిలుచుంటాయన్నారు. అందుకు జనసేన పార్టీని తెలంగాణ కేంద్రంగా ప్రారంభించానని తెలిపారు. రౌడీలను, ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొంటున్న తాను తెలంగాణ ప్రజల కోసం ఎంతకైనా తెగిస్తానన్నారు. నా అభిమాన నాయకుడు మోడీ దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దుతున్నాడని అన్నారు. మోడీ మనకు బిసి సిఎం హామీ ఇచ్చాడన్నారు.

మా అన్నయ్య, నేను 2009 నుంచి (బిసి సిఎం) ఈ లక్ష్యం కోసమే పోరాడుతున్నామన్నారు. ఈ సమావేశంలో పశ్చిమ, తూర్పు అభ్యర్థులు రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్‌రావులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎలు, పార్టీ నాయకులు, జనసేన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జనసేన అధినేతతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు పోటీ పడ్డారు. పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిజెపి, జనసేన రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి ప్రేమికులు ఆత్మహత్య

### సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఒకరినొకరు ప్రేమించుకున్నారు. ఇద్దరు అందమైనా జీవితాన్ని ఊహించుకున్నారు. కలల ప్రపంచమంలో ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నారు. కానీ ఇంతలోనే వారిప్రేమకు పెద్దలు ఒప్పుకోలేదు. ఒకరిని విడిచి ఒకరు జీవించలేమని మనస్థాపం చెందారు. ఆ ప్రేమికులు కలిసి జీవించడం వీలుకాకపోయిన, కలిసి మరణించాలనుకున్నారు. గడ్డిమందు తాగి ఆ ప్రేమికులు మృత్యులోకాని కలిసి వెళ్లిన ఈ హృదయ విధాకర ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్లకు చెందిన సామల శ్రీధర్(22)అనే యువకుడు, తంగళ్లపల్లి మండలం ఒగులాపురంకు చెందిన చెల్ల సంధ్య(17)అనే మైనర్ బాలిక పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కనగర్తి–మామిడిపల్లి గ్రామాలమధ్య గల మూలవాగు ప్రాంతంవద్ద ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడగా, ఆటుగా వచ్చినగొల్లకాపర్లు పోలీసులకు సమాచారం అందించారు. అయితే శ్రీధర్‌తల్లిదండ్రులు ఇందిర–లక్ష్మీనారాయణలుకనగర్తి గ్రామం నుంచి 15 ఏళ్ల క్రితం సిరిసిల్ల టెక్స్‌టైల్ ప్రాంతానికి వలస వెళ్లారు.అక్కడే శ్రీధర్ ఐటీఐ సెంకడ్ ఇయర్ చదువుతుండగా,ఒగులాపురంకు చెందిన చెల్ల రేణుక–రాజుల కూతురైనా సంధ్య ఇంటర్ సెంకడ్ ఇయర్ చదువుతోంది. కాగా వీరిద్దరు ప్రేమించుకోవడంతో, ఇంట్లో తమ పెండ్లికిపెద్దలు ఒప్పుకోరనే అనుమానంతో మంగళవారం ఇంటి నుంచి వెళ్లిపోయారు. కాగా విషయం తెలుసుకున్న సంధ్య తల్లిదండ్రులు తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో తన కూతురు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. కానీ బుధవారం కనగర్తి గ్రామశివారులో పురుగు మందు తాగి మృతి చెందారు. ఘటన స్థలం వద్ద గడ్డి మందు డబ్బా,చెప్పులు ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియాఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో అక్కడి చేరుకున్నారు.

వార్త

> పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకుడు మంచివాడైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.
>
> \- చాణక్యుడు

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మనుషులకే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయ త్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రాను రాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివ రకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీఅదీ అనే తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రాను రాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పి స్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగ మంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోతున్నా రు. ఒకరకంగా చెప్పాలంటే అవి నీతికి కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయి లో కల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నా యి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధిం చేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణ మిస్తున్నదనే సంకేతాలు వెలు వడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయిం ది. విచ్చలవిడిగా సాగుతున్న పాల కల్తీ ప్రజారోగ్యానికి సవాలుగా పరిణ మిస్తున్నది. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కూడా కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లోఅరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడిం చింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో దేశ ఉన్నత న్యాయస్థానం కల్పిం చుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పమంటూ నిగ్గుతీసి అడిగింది. ఈ దురాగతాలను నిలువరించడంలో విఫల మవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నా యి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో పెరగడం లేదు కదా తగ్గుతున్నాయి. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యా ప్తంగా దాదాపు ముప్పైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. రాబోయే వేసవిలో పరిస్థితి మరింత పెరగవచ్చునని అంచనాలు వెలువడుతు న్నాయి. వినియోగం,ఉత్పత్తుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు కల్తీ పాలను ప్రవేశపెడుతున్నారు. హోట ళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్‌పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడిం ది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రా ల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీ బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక వ్యాపారిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నా గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ, ఏనీళ్ల అంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ రసా యనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథ కాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీ ఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలిచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. అందుకు అవసర మైన మౌలిక వసతులు కల్పించడంలో గిట్టుబాటు కాక అధికశాతం మందిరైతులు పాడిపశువులను అమ్ముకున్నా రు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు,నగరాల నుండే గ్రామాలకు పాలు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితు లు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాల బాటలో మూసివేతకు దగ్గరకు చేరుకు న్నాయి.రాజకీయ జోక్యం పెరగడం కూడా ఈ డయిరీల పరిస్థితి దిగజారిపోతు న్నది. తెలుగు రాష్ట్రాల్లో వేళ్లమీద లెక్కపెట్టగలిగిన కొన్ని డయిరీలు తప్ప మిగిలిన డయి రీలు నష్టాల ఊబిలో దిగజారిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవస రాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితేనే కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడుతుందని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒకమార్గమని ఆనాడు ఆయన పిలుపునిచ్చారు. పాలకులు ఇప్పటికైనా పాల ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. పథకాలు చేపట్టడం,సబ్సిడీలు ఇవ్వడంతోనే సరిపోదు. పాడి రైతులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా దాణా, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గిట్టుబాటుకాక రైతులు పాడిపరిశ్రమకు మంగళంపాడుతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో, పథకాలతో ప్రోత్సాహకాలు ఇస్తూ పాడిరైతులకు చేయూతనివ్వాల్సిన తరుణమిది.

> కాగితం నాణ్యమైనది అయ్యే కొద్దీ మరక మరింత స్పష్టంగా కన్పిస్తుంది.
>
> 
>
> చార్లెస్ కాలెబ్ కాల్టన్

> భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.
>
> 
>
> సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది.వానలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం మార్కెట్లో పత్తి క్వింటాకు 6,730 రూపాయలుగా ఉంది.పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటుకావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50శాతం కలిపిమద్దతు ధరను నిర్ణయిం చాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. కావునా ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకులు పండించే పంటలకి అయ్యే సాగు ఖర్చులను కూడా లెక్కల్లోకి తీసుకొని వారు నష్టపోకుండా అన్ని పంటల మద్దతు ధరలను పెంచి అన్నదాతలను ఆదుకోవాలి.

-కూరపాటి శ్రవణ, హైదరాబాద్

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి.కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతం లో ఎన్నడూలేని విధంగా ఇతర రాష్ట్రాలకు భారీగా తరలి వెళు తున్నారు.ద్విచక్ర వాహన కొనుగోళ్లు దేశవ్యాప్తంగా పెరుగు తుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపుపెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం.

-ఎన్.రామకృష్ణ, జగిత్యాలజిల్లా

### మన ఊరు-మన బడి

తెలంగాణలో రెండో విడత 'మన ఊరు మన బడి' కార్య క్రమంకింద మరిన్ని పాఠశాలలను గుర్తించవలసిన అవస రం, అవశ్యకత చాలా ఉంది. చాలా పాఠశాలలకు మౌలిక వసతుల రూపకల్పన జరగవలసిన అవసరం ఉంది. మన ఊరు, మన బడి కార్యక్రమం కింద పాఠశాలలు గుర్తిస్తే అదనపుగదులు, ప్రహారిగోడలు,ఇతర సౌకర్యాలు సమకూ రుతాయి. సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం రెండోవిడత మన ఊరు, మన బడి కింద పాఠశాలలను గుర్తించాలి.

\- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయో గించే ఫార్మాల్డిహైడ్‌ను అందులోవాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యథేచ్ఛగా జరుగుతున్న పాల దందాకునిదర్శనం.యాదాద్రిజిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగు చూశాయి. ఈ జిల్లాలోని పల్లెల నుంచి పట్నా నికి అత్యధిక పాలసరఫరా జరుగుతుంది.ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం,ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాల సేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండుసార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తని ఖీ నిర్వహించాలి. ప్రజలు నేరుగా పాడి రైతుల నుంచి పాలు సమకూర్చుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి.

-టి.గణేష్, యాదాద్రిజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేక ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మం త్రాలయం,బ్రహ్మంగారి మఠం,యాగంటి, మహానంది, కాళ హస్తి, ద్వారకాతిరుమల, అన్నవరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలో అన్ని ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి. ఒక్కొక్కసారి యాత్రలకు వచ్చిన యాత్రికులు అస్వస్థతకు గురవుతుంటారు. వారికి వైద్యం అవసరం.

-ఎస్. రవి, సూర్యాపేటజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పని చేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచా లనే సంకల్పంతో, వారి సమస్యలను అర్థం చేసుకున్న మాతృభాషాభిమాని,ముఖ్యమంత్రిచంద్రశేఖర రావు 2018 ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషా పండితులకు సంతోషాన్ని ఇచ్చింది. అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది. జీవో 2,3లను కూడా జారీ చేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీ విరమణ చేస్తున్న భాషా పండితుల కలను సాకారం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

-వై. చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఉద్యమ నేలపై ఎగిరే జెండా ఎవరిది?

**తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ నువ్వానేనా అనే విధంగా మారిపోయిన తరుణంలో ఎంఐఎం బిజెపిలు గెలుచుకునే సీట్లు కీలకం కాబోతున్నా యనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. మోసపోతే గోస పడతారని బిఆర్‌ఎస్ ప్రచారం చేస్తుంటే మార్పు రావాలి. కాంగ్రెస్ రావాలని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది. కానీ గెలుపు ఎవరిది అనేది డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపులోనే తెలుతుంది. మెరుగైన మార్పు ప్రజాస్వామ్యవ్యవస్థల సహజ లక్షణం. తెలంగాణ కూడా పాలనలో గుణాత్మకమైన మార్పుని కోరుకుంటుంది.కాబట్టి ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఎవరినైనా ఏ పార్టీనైనా ప్రజలే గెలిపిస్తారు. ప్రజలే ఓడిస్తారు. అదే ప్రజాస్వామ్య వ్యవస్థల బలం గొప్పతనం.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ లాంటి ఉద్యమ నేలపై తమ జెండా మరొక సారి ఎగరాలని అధికార బిఆర్‌ఎస్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్ర శాసన ఎన్నికలలో గెలిచి దేశవ్యాప్తంగా తన ప్రభావాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్ తెలంగాణలో గెలిచి దక్షి ణాదిలో విస్తరించడం ద్వారా మరింత బలపడాలని బిజెపిలు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలను వేదికగా చేసుకొని గెలుపు కోసం రాజకీయ వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. తెలం గాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడోసారి జరు గుతున్న ఎన్నికలలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరుగుతున్నా ప్రధాన పోటీ మాత్రం అధికార బిఆర్‌ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్యనే ఉన్నట్లుగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం అవుతున్న నేపథ్యంలో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన పాలక బిఆర్‌ఎస్ పార్టీకి అభివృద్ధి సంక్షేమం ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిలకి ప్రభుత్వ వైఫ ల్యాలు ప్రధాన ఎన్నికల అస్త్రాలుగా కనిపిస్తున్నాయి. తెలంగాణ తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలలో ఎవరికి ఓటరు వీరగంధం దిద్దబో తున్నారనే చర్చలు విశ్లేషణలు జరుగుతున్నాయి. దశాబ్దకాలంగా మా పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దేశం లోనే అగ్రగామిగా నిలబడింది. కాబట్టి తెలంగాణలో పాలన ఇదే విధంగా కొనసాగాలంటే మాకు మరొక అవకాశం ఇవ్వాలని బిఆర్‌ఎస్ పార్టీ ప్రజలను కోరుతుంది. సాధించింది ఎంతో ఉంది. సాధించాల్సింది ఇంకా ఉంది. అప్పుడెట్లుండే తెలంగాణ ఇప్పుడు ఎట్లా అయింది. తెలంగాణ లాంటి నినాదాలతో ఓటర్లను ప్రస న్నం చేసుకుని మళ్లీ అధికారంలోకి రావడానికి బిఆర్‌ఎస్ ప్రయత్ని స్తుంది. రైతుబంధు, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, 24 గంటల కరెంటు, నీళ్లు లాంటి వాటితోపాటు కొత్తగా మేనిఫెస్టోలో ప్రకటిం చిన కెసిఆర్ బీమా అన్నపూర్ణ, సౌభాగ్యలక్ష్మి, గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు లాంటి హామీలు మరొకసారి గెలిపించి పెడతాయని బిఆర్‌ఎస్ విశ్వసిస్తుంది. బిఆర్‌ఎస్ సంస్థాగతంగా బలంగా ఉండ టం అధికారంలో ఉండటం గతంలో రెండుసార్లు జరిగిన ఎన్ని కలలో 53 నియోజకవర్గాల్లో రెండుసార్లు గెలుపొందడటం, ఉత్తర తెలంగాణలో పార్టీ బలంగా ఉండటం, పార్టీ తరపున బలమైన అభ్యర్థులు పోటీ పడటం లాంటి అంశాలు బిఆర్‌ఎస్‌కి కలిసి వచ్చేవే. కానీ పది సంవత్సరాలుగా అధికారంలో ఉండటం వలన ప్రభుత్వంపై ప్రజలలో ఏర్పడే ప్రభుత్వ ప్రజావ్యతిరేకత స్థాని కంగా ఎమ్మెల్యేలపై ఏర్పడిన ప్రజావ్యతిరేకత ప్రభుత్వ పథకాలలో ముఖ్యంగా దళితబంధు, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి పేపర్ లీకేజీ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వైఫల్యం వలన యువతలో ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకత బిఆర్‌ఎస్ పార్టీ మెజార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన సీట్లలో గెలవలేక పోవచ్చు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో రెండు పర్యాయాలు గెలుపు ముంగిట చతికిలబడి భంగపాటుకు గురైన కాంగ్రెస్ పార్టీ ఈసారైనా గెల వాలనే పట్టుదలతో సమిష్టిగా బలంగా పనిచేస్తుంది. కర్ణాటక ఎన్నికలలో గెలుపు తర్వాత కాంగ్రెస్‌లోకి భారీగా చేరికల వలన పార్టీ శ్రేణులలో పెరిగిన ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ పార్టీకి గెలుపుపై



ధీమాను పెంచిందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో నాయకత్వ సమస్య నుండి బయటపడటం వలన కాంగ్రెస్ ఎన్ని కలలో గతంలోకంటే భిన్నంగా పనిచేస్తుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం బలమైన సామాజిక వర్గం చేతిలో ఉండటం కాంగ్రెస్ సంప్రదాయక ఓటు బ్యాంకు షెడ్యూల్ కులా లు,షెడ్యూల్ తెగలలో పార్టీ బలంగా ఉండటం, జాతీయ అంశాల దృష్ట్యా ఈసారి బిఆర్‌ఎస్ వైపుకి కాకుండా మైనార్టీ వర్గాలు కాంగ్రెస్ వైపుకి మొగ్గుచూపడం బిఆర్‌ఎస్, బిజెపిలు రెండు ఒకటే అనే ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా తీసుకుపోవడం వలన ప్రభుత్వం ప్రజావ్యతిరేక ఓటులో పెద్దగా చీలిక లేకపోవడం వలన కాంగ్రెస్ తన బలాన్ని గణనీయంగా పెంచుకోబోతుందనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు మేని ఫెస్టోలో అన్నివర్గాలకి భారీ ప్యాకేజీ ప్రకటించడంతోపాటు కాంగ్రెస్ గెలుస్తుంది, కాంగ్రెస్ గెలవాలి అనే పాజిటివ్ వేవ్ కాంగ్రెస్‌ని విజయపథంలో నడిపిస్తుందని కాంగ్రెస్ శ్రేణులు విశ్వసి స్తున్నాయి. ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ బలహీనంగా ఉండటం గత శాసనసభ ఎన్నికలలో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామా బాద్, మెదక్ వరంగల్ జిల్లాల్లో ఉన్న 54 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ కేవలం ఆరు స్థానాలలో మాత్రమే విజయం సాధించ డం, అలాగే 15 శాసనసభ స్థానాలు ఉన్న హైదరాబాద్ జిల్లాలో గత రెండు ఎన్నికలలో ఒక్క శాసనసభ స్థానాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ గెలవకపోవడం, ఈసారి కూడా గెలిచే పరిస్థితులు లేకపో వడం దరిదాపు 30 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నుండి బలమైన అభ్యర్థులు లేకపోవడం కాంగ్రెస్ విజయంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో బిజెపి తెలం గాణ నాలుగు లోక్‌సభ స్థానాలు గెలిచిన తర్వాత బిజెపి గ్రాఫ్ పెద్దఎత్తున పెరిగింది. ఒక దశలో బిఆర్‌ఎస్‌కి బలమైన ప్రత్యామ్న యంగా భారతీయ జనతాపార్టీ ఎదిగింది. కానీ కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపిలో అంతర్గత పరిణామాలు ఎన్నికల రేసులో బిజెపిని అనివార్యంగా వెనుకబడేశాయి. అయితే బిజెపి చివరి అస్త్రంగా పార్టీని బలంగా నిలబెట్టడానికి బిసి ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ లాంటి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములాను ఎన్నికల తెరపైకి తెచ్చింది. బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా బలమైన దైనప్పటికీ తక్షణం బిజెపికి లబ్ధి చేకూర్చకపోవచ్చు అనే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన విశ్వవిద్యాలయం పసుపు బోర్డు ప్రకటన ఉత్తర తెలంగాణలో బిజెపికి కొంత సానుకూల రాజకీయ వాతావరణాన్ని కల్పించినా అది పార్టీ గెలుపులో పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. బలమైన కీలకమైన వ్యక్తులు పార్టీని వీడటం బిఆర్‌ఎస్ బిజెపికి అంతర్గత అవగాహన ఉంది. రెండు పార్టీలు ఒకటే అనే ప్రచారం క్షేత్రస్థాయికి వెళ్లడం వలన బిజెపికి రాజకీయంగా నష్టం జరిగింది. బిజెపి తను గెలవకపోయినాతనకి దేశవ్యాప్తంగా నష్టం జరగకుండా ఉండే విధానాన్ని తెలంగాణ ఎన్నికలలో అనుసరించబోతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుం ది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. కాబట్టి గెలు పుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ గెలిస్తే జాతీయ రాజకీయాలలో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగటానికి కాంగ్రెస్‌తో పొసగని పార్టీలతో కూటమిగా ఏర్పడటానికి మొదటి అడుగు పడుతుంది. కాంగ్రెస్ గెలిస్తే 2024లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీబలం పెరిగి బిజెపిని ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ నువ్వానేనా అనే విధంగా మారిపోయిన తరుణంలో ఎం ఐఎం బిజెపిలు గెలుచుకునే సీట్లు కీలకం కాబోతున్నాయనే అభి ప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. మోసపోతే గోష పడతారని బిఆర్‌ఎస్ ప్రచారం చేస్తుంటే మార్పు రావాలి. కాంగ్రెస్ రావాలని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది. కానీ గెలుపు ఎవరిది అనేదిడిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపులోనే తేలుతుంది. మెరుగైన మార్పు ప్రజాస్వామ్యవ్యవస్థల సహజలక్షణం. తెలంగాణ కూడా పాలనలో గుణాత్మకమైన మార్పుని కోరుకుంటుంది.కాబట్టి ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఎవరినైనా ఏ పార్టీనైనా ప్రజలే గెలిపిస్తారు. ప్రజలే ఓడిస్తారు. అదే ప్రజాస్వామ్య వ్యవస్థల బలం గొప్పతనం. ●

# వేతనాల్లో అసమానతలు తగ్గేదెలా?

దుంగ జయరాం


రెండువేల ఇరవైమూడు సంవత్సరానికి గాను ఆర్థిక శాస్త్రంలో ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని అమెరికా కు చెందిన ఆర్థికవేత్త, ప్రొఫెసర్ క్లాడియా గోల్డిన్‌కి వరించింది. స్త్రీ పురుషుల మధ్య వేతనాలు, లేబర్ మార్కెట్ అసమానత లకు గల కారణాలను విశ్లేషణ చేసినందుకుగాను ఈమె ఈ అవార్డును పొందారు.గత 200 సంవత్సరాలుగా పనిచేసే ప్రదే శంలో మహిళలు భాగస్వామ్యాన్ని ఈమె అధ్యయనం చేసి ఈ అసమానతలకు కారణాలు వివరించారు.ఈ తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా పనిచేసే ప్రదేశంలో స్త్రీ,పురుషుల ఆదాయాల వ్యత్యా సాన్ని ఒకసారి చూసుకుంటే,ఉత్పాదక ఉపాధి రంగంలో స్త్రీలు, పురుషులందరికీ సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం కల్పించడం. ఆర్థిక వృద్ధిని గణనీయస్థాయిలో ముందుకు తీసుకు పోవడానికి దోహదం చేస్తుంది. అన్నిరంగాలలో లింగ వివక్షతకు తావుండకూడదని యు.యన్.ఓ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో పొందుపర్చుకున్నప్పటికి, సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం పొందడంలో అన్ని ప్రాంతాలలో స్త్రీలు,పురుషులు కంటే తక్కువ వేతనం పొందుతున్నారని, ప్రపంచవ్యాప్తంగా 20శాతం లింగ వేతన వ్యత్యాసం ఉందని, ఈ అంతరాన్ని తగ్గించడంలో పురోగతి నమ్మెదిగా ఉందని, పురుషులు, మహిళలకు సమాన వేతనం విస్తృతంగా ఆమోదించబడినప్పటికీ, ఆచరణలో దానిని వర్తింపచేయడం కష్టంతో కూడుకున్న పని అని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలుపుతున్నాయి. సమానవ వేతనం సాధించడం మానవ హక్కులు, లింగ సమానత్వానికి ఒక ముఖ్యమైన మైలురాయి. సమాన చెల్లింపు అంతర్జాతీయ కూటమి అనేది ప్రస్తుతం ప్రపంచ, ప్రాంతీయ,జాతీయ స్థాయిలలో లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించడానికి పనిచేస్తున్న ఏకైక కూటమి. ప్రాంతీ యంగా విస్తృత అసమానతలతో ప్రపంచవ్యాప్తంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువగా నిరుద్యోగులుగా ఉన్నారు. ఉద్యోగం చేస్తున్నమహిళల్లో కేవలం 28శాతం మంది మాత్రమేవేతనంతో కూడిన ప్రసూతి సెలవులను పొందుతున్నారు. స్త్రీలు, పురుషుల కంటే కనీసం రెండున్నర రెట్లు ఎక్కువజీతం లేని గృహ, సం రక్షణ పనులను నిర్వహిస్తున్నారు.ఉప-సహారా ఆఫ్రికా, దక్షిణా సియాలో లింగ వేతనవ్యత్యాసం వరుసగా నాలుగు, 14 శాతం గా ఉంది.ఇంకా పిల్లలతో ఉన్న స్త్రీలు, పిల్లలు లేని స్త్రీల కన్న తక్కువ వేతనాన్ని పొందుతున్నారు. దీనిని మాతృత్వ వేతనా వ్యత్యాసం అనికూడా పిలుస్తారు. ఈ వ్యత్యాసం కూడా వరు సగా 4, 14 శాతాలుగా ఉన్నాయి. ఆర్థికశాస్త్రంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన అమర్త్యసేన్ మనదేశంలో ఏడురకాల అసమానతలు ఉన్నాయని తెలిపారు. అవి మరణాల అసమానత, జన్మత: అసమానత, ఉపాధి అసమానత, యాజ మాన్య అసమానత,ప్రత్యేక అవకాశాల అసమానత, ప్రాథమిక సౌకర్యాల అసమానత, గృహ అసమానత, మనదేశం అధిక జనాభాతోపాటు విస్తృత మార్కెట్ కలిగి ఉండటం మూలాన ప్రపంచ ఆర్థిక, నిర్మాణాత్మక అభివృద్ధిని ప్రభావితం చేసే ముఖ్యమైన దేశాలలో మనదేశం ఒకటిగా నిలుస్తుంది. ఈ అభివృద్ధి సాధించడానికి మనదేశ లేబర్ మార్కెట్లో పురుషులతో పాటుగా మహిళల వాటా కూడా కీలకపాత్ర కలిగి ఉన్నారు. అయినా మనదేశం లేబర్ మార్కెట్‌లో అసమానతలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ డేటా ప్రకారం మనదేశంలో ఉపాధి లింగ వ్యత్యాసం 50.9శాతం ఉంది. 70.1శాతం పురు షులతో పోలిస్తే శ్రామికశక్తిలో 19.2 శాతం మహిళలు మాత్రమే ఉన్నారు. భారతదేశంలో కాలక్రమేణా లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించడంలో ఎప్పుకోదగ్గ పురోగతి ఉన్నప్పటికీ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం వ్యత్యాసం ఎక్కువగా ఉంది. 1993-94 లో పురుషులతో పోలిస్తే భారతీయ మహిళలు సగటు 48శాతం తక్కువ సంపాదించారు. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ లేబర్ ఫోర్స్‌సర్వే డేటాప్రకారం 2018-19లో ఈ వ్యత్యాసం28శాతా నికి తగ్గింది.అధిక సంస్థలలో మహిళలపని సామర్థ్యాన్ని తక్కు వగా అంచనా వేస్తున్నారు.మాతృత్వ వేతనా వ్యత్యాసం మన దేశంలో కూడా ఉంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ జెండర్ గ్యాప్ రిపోర్టు 2022 ప్రకారం,భారతదేశం 146 దేశాలలో 135వ స్థానంలో ఉంది. లింగవేతన వ్యత్యాసాన్ని పూడ్చేందుకు భారత దేశం అనేక చట్టాలను తీసుకువచ్చింది.1948లో కనీస వేతనాల చట్టాన్ని రూపొందించింది. 1976లో సమాన వేతన చట్టాన్ని ఆమోదించిన అగ్రగామి దేశాల్లో మనదేశం ఒకటి.మనదేశంరెండు చట్టాల్లోనూ 2019 సమగ్ర సంస్కరణలు చేపట్టి వేతనాలపై కోడ్‌ను రూపొందించింది.దీనిద్వారా ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్మికుల వేతన స్థాయిలను పెరగడం, పరో క్షంగా అధిక సంపాదన ద్వారా వ్యవసాయ వృత్తులలో పాల్గొన్న మహిళలకు ప్రయోజనాలు చేకూర్చింది.స్కిల్ ఇండియా మిషన్ లింగ వేతన వ్యత్యాసాన్ని తగ్గించగలుగుతుంది. ●

# ఇచ్ఛంపల్లి, పోలవరం ఏదైనా ఎపికి నష్టమే!



వి.శంకరయ్య

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంతకైనా తెగిస్తుందనేందు కు గోదావరి, కావేరి అనుసంధానం పై గైకొంటున్న చర్యలే మరొక తార్కాణం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం కలిగించే కృష్ణజలాలు తిరిగి రెండు రాష్ట్రాల మధ్య పంపి ణీకి కొత్త ట్రిబ్యునల్ నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. గత పాతిక సంవత్సరాలుగా నానుతున్న మహానది కావేరీ అనుసంధానం పక్క నపెట్టి గోదావరి కావేరి అనుసంధానానికి తీవ్ర యత్నాలుచేస్తోంది. ఇటీవల జరిగిన నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ కమిటీ సమా వేశంలో భాగస్వామ్య రాష్ట్రాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తంచేసినా, తుదకు ఛత్తీస్‌గఢ్ తీవ్రంగా వ్యతిరేకించినా, భాగస్వామ్య రాష్ట్రాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని కమిటీ ఛైర్మన్ వెదిరె శ్రీరాం ప్రకటిం చడం గమనార్హం. గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం కుండబద్దలు కొట్టినట్లు చెప్పింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వాటాలో మిగులు ఉన్న నీళ్లు ఇవ్వబోమని ఖరాఖండిగా చెప్పింది. అయినా ఛత్తీస్ గఢ్ వాడుకోని నీటినే అనుసంధానానికి వాడుకొంటామని టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్ చెప్పారు. లేదా దిగువ రాష్ట్రమైన ఎపికి మాత్రమే చెందవలసిన మిగులు జిల్లాలను దృష్టిలో పెట్టుకొని పైకి ఛత్తీస్‌గఢ్ వాటా పేరు చెబుతుండాలి. ఛత్తీస్‌గఢ్ తన వాటా నీళ్ల ఉపయోగించుకొనేందుకు 20 సంవత్సరాలు పడుతుందన్నారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా వారి వాటా తిరిగి రాదు కదా? ఇందుకు కొంత పూర్వ రంగముంది. గతంలో ఛత్తీస్‌గడ్‌లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందుకు అంగీకరిం చింది. అప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుగా మహానది గోదావరి అనుసంధానం జరిగిన తరువాతనే తమ గోదావరి కావేరి అనుసంధానానికి అంగీకరించుతామని మొండికే శారు. ఇప్పుడు కెసిఆర్ జావగారిపోయారు. కారణాలు బహిరంగ రహస్యమే. తదుపరి ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తన వాటా నీళ్లు ఇవ్వనని అడ్డం తిరిగింది. తాజాగా ఛత్తీస్‌గడ్‌లో ఎన్నికలు జరుగుతున్నందున తిరిగి బిజెపి ప్రభుత్వం ఏర్పడు తుందనే ధీమా లేనిదే టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ అంత ధైర్యంగా ముందుకు పోరేమో! కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇంతకాలం గోదావరి కావేరి నదుల అనుసంధానంపై తీసుకుంటున్న చర్యలను నిక్కచ్చిగా వ్యతిరేకిస్తున్న కెసిఆర్ క్రమేణా మాట మార్చారు. ఇటీ వల వరకు గోదావరిలో తమ వాటా నీళ్లు మినహాయించి పైగా గోదావరిపై తాము సమర్పించిన ప్రాజెక్టుల డిపిఆర్‌లు ఆమోదిం చితే అంగీకరించుతామని చెబుతూ ఉండి మొన్న జరిగిన సమా వేశంలో ఇచ్చంపల్లి వద్ద నుండి కాకుండా ఎగువభాగం నుండి



నీటిని తరలించాలని కోరడం గమనార్హం. తీరా ఈ నెలాఖరుకు ఎన్నికల పూర్తయి తెలంగాణ ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే గోదావరి కావేరి అనుసంధానం పురిటిలోనే సంధికొట్టి మట్టికొట్టుకుపోవచ్చు. ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖాధికారుల చేసిన సూచనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. గోదావరి ట్రిబ్యునల్ గంపగుత్తుగా ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌కు కేటాయించిన 1480 టియంసిల్లో ఎవరి వాటా ఎంతో ఇంతవరకు తేలలేదు. తెలంగాణ తన వాటా 967 టియంసిలని ఎపి వాటా కేవలం 510 టియంసిలని చెబుతోంది. ఆ మేరకు తెలంగాణ ప్రాజెక్టులు గోదావరిపై ప్రతిపాదిస్తోంది. ఎపి తమ వాటా 775 టియంసిలుగా చెబుతోంది. ఈ పంచాయతీ తెగ కుండా పోలవరం నుండి నదుల అనుసంధానం చేపట్టామని ఏ ప్రాతిపదికన మొన్న జరిగిన సమావేశంలో ఎపి అధికారులు ప్రతి పాదనలు చేశారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ హక్కులకు భంగం కలగ కుండా నదుల అనుసంధానం చేపట్టాలని ఎపి అధికారులు చెబు తూ పోలవరం ప్రతిపాదన ఎలా చేశారు? దేశంలో ఏ నదీజలాల అంశంలోనైనా దిగువ రాష్ట్రానికి మిగులు జలాలపై హక్కు ఉం టుంది. పోలవరం ప్రాజెక్టు పూర్తయి రాష్ట్రంలో ప్రభుత్వమే అంత ర్గత నదుల అనుసంధానం చేపడితే దాదాపు 330 టియంసిల గోదావరి జలాలు రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలకు తరలించే అవ కాశముంది. మొన్న పల్నాటి సభలో కూడా ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి గోదావరి కృష్ణ పెన్నార్ నదుల అనుసంధానం ప్రస్తా వన తెచ్చారు. పోలవరం నుండే కావేరి అనుసంధానం జరిగితే ఈ పథకానికి నీళ్లు వదులుకున్నట్లే. ఇలాంటి ప్రతిపాదన వదలి పెట్టి పోలవరం నుండి కావేరి అనుసంధానం చేపట్టామని ఎపి అధికారులు ఎలా కోరుతారు? అదే జరిగితే ఎపికి ఎట్టి పరిస్థితు ల్లోనూ వంద టియింసిలకు మించి లభ్యమయ్యే అవకాశం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత బరితెగింపునకు తలపడినదంటే తన ప్రాధాన్యతల్లో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం లేకపోవడానికి తోడు సాగునీటి ప్రాజెక్టులపై వ్యయం చేసే ఆర్థిక స్తోమత లేకపోవడమే. అయితే టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఇది రెండవ దశలో చేపడ తామని చెప్పడం కొంత మెరుగు. మరోవైపు శ్రీరాం చేసిన ప్రతి పాదనకూడా ఎపికి నష్టదాయకమే.ఏ నదీలోయ నుండైనా మరొక నదీలోయకు నీళ్లు తరలించే ముందు భాగస్వామ్య రాష్ట్రాల వాటా తేలవలసి ఉంది. కాని ఇంతవరకు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాటాలు తేలలేదు. మొన్న జరిగిన సమావేశంలో దిగువ రాష్ట్ర మైన ఎపి కాబట్టి ముందుగా రెండు తెలుగు రాష్ట్రాల వాటా తేల్చి తదుపరి అనుసంధానం ప్రతిపాదన పరిశీలించాలని అధికారులు కోరవలసి ఉంది. కాని ఆ దిశగా ఎపి ఆలోచించినట్లు కన్పించ లేదు. కేంద్రప్రభుత్వం ఏ ప్రతిపాదన చేసినా కీలకమైన అంశాలు అడిగే పరిస్థితి కన్పించడం లేదు. ఇచ్చంపల్లి నుండి గాని లేక ఎగువ భాగం నుండి కాని అనుసంధానం చేపడితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతిమంగా దిగువ రాష్ట్రమైన ఎపి మిగులు జలాలే కాకుండా నికర జలాలు కూడా నష్టపోవలసి ఉంటుంది. ●



# ఉగ్రబంధం: జమ్ముకాశ్మీర్‌లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులపై వేటు

**శ్రీనగర్, నవంబరు 22 :** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రమూకలతో సంబంధాలున్నాయనే ఆరోపణపై డాక్టర్, పోలీస్ సహా నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఎస్‌ఎంహెచ్‌ఎస్ హాస్పిటల్ శ్రీనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెడిసిన్) డాక్టర్ నిసారుల్ హసన్, కానిస్టేబుల్ (జమ్ముకశ్మీర్ పోలీస్) అబ్దుల్ మాజీద్ భట్, లేబరేటరీ బేరర్ అబ్దుల్ సలాం రాదర్, టీచర్ ఫరూక్ అహ్మద్ మిర్‌లను సర్వీస్ నుంచి డిస్మిస్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. ఫరూక్ అహ్మద్ మిర్‌ను తొలుత 1994లో విద్యాశాఖలో నియమించగా ఆపై 2007లో టీచర్‌గా పదోన్నతి పొందారు. ఉగ్రవాదాన్ని కఠినంగా అణచివేయడం, ఉక్కు పాదం మోపడమే తమ విధానమని, జమ్మకశ్మీర్‌ను ఉగ్రవాద రహిత ప్రాంతంగా మలిచేందుకు ఎల్‌జీ యంత్రాంగం కట్టుబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. గత మూడేండ్లుగా జమ్ముకశ్మీర్‌లో పాక్ ఉగ్రమూకలకు సాయం అందిస్తున్నారనే ఆరోపణలపై దాదాపు 50మందికి పైగా ఉద్యోగులను అధికార యంత్రాంగం విధులనుంచి తొలగించింది. వీరిపై పాక్‌కు చెందిన ఉగ్రవాదుల భారత్‌లోకి చొరబడేందుకు సాయం చేయడం, ఉగ్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం, ఆర్థిక సాయం అందించడం, వేర్పాటువాద అజెండాను ప్రేరేపించడం వంటి ఆరోపణలున్నాయి.



# జమ్మూకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

## ఆర్మీ అధికారి, సైనికుడి వీరమరణం

**శ్రీనగర్,నవంబరు22:** జమ్ము కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో బుధవారం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మరణించారు. కార్డన్‌సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ధర్మశాల సమీపంలోని బజిమాల్ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం చుట్టుముట్టింది. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య భీకర పోరు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. కాల్పుల్లో ఓ అధికారి, సైనికుడు ప్రాణాలు కోల్పోగా మరొకరికి గాయాలయ్యాయని వెల్లడించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని అధికా రులు తెలిపారు. కాగా, జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రమూకలతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై డాక్టర్, పోలీస్ సహా నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఎస్‌ఎంహెచ్‌ఎస్ హాస్పిటల్ శ్రీనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెడిసిన్) డాక్టర్ నిసారుల్ హసన్, కానిస్టేబుల్ (జమ్ము కశ్మీర్ పోలీస్) అబ్దుల్ మాజీద్ భట్, లేబరేటరీ బేరర్ అబ్దుల్ సలాం రాదర్, టీచర్ ఫరూక్ అహ్మద్ మిర్‌లను సర్వీస్ నుంచి డిస్మిస్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఫరూక్ అహ్మద్ మిర్‌ను తొలుత 1994లో విద్యాశాఖలో నియమించగా ఆపై 2007లో టీచర్‌గా పదోన్నతి పొందారు. ఉగ్రవాదాన్ని కఠినంగా అణిచివేయడం, ఉక్కుపాదం మోపడమే తమ విధానమని ప్రభుత్వం పేర్కొంది.

# త్వరలో కర్ణాటక కులగణన నివేదిక: - సిద్ధరామయ్య

**బెంగళూరు, నవంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాశ్వత వెనుకబడిన తరగతుల కమిషన్ రూపొందించిన కులగణన నివేదికను డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకోనుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు.ఆయన బుధవారం బెంగళూరులో ఆరోగ్యశాఖ నిర్వహించిన అనీమియా విముక్తి కర్ణాటక కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో తన ప్రభుత్వం 160కోట్లు రూపాయలతో సర్వే జరిపించిన కులగణన నివేదికను ఈసారి ప్రభుత్వం ప్రకటించనుందన్నారు.ఈ నివేదిక తప్పుల తడకగా ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు.వెనుకబడిన కులాల జనసంఖ్య గురించి అన్ని వివరాలతో నివేదికను సిద్ధం చేశారని తెలిపారు.నివేదిక బయటపడితే ఎక్కడ తమ కులాల వాస్తవ సంగతులు వెల్లడి అవుతాయని లింగాయతులు, ఒక్కలిగ కులాల నాయకులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

వెనుకబడిన కులాల అభివృద్ధికు ఈనివేదిక దోహదంచేస్తుందని చెప్పారు. నివేదిక గురించి అనవసరమైన ఆందోళన పడకూ డదని విపక్షాలకు హితవు పలికారు.కాగా ప్రధాన ప్రతిపక్షం బిజెపి దీనిపై విమర్శలు గుప్పించాయి.

# ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం

**వాషింగ్టన్,నవంబరు 22 :** అంతర్జాతీయ సమాజం మధ్యవర్తిత్వంతో 50 మంది బందీలకు కూడా విముక్తి లభించనుంది. ఈ క్రమంలో కుదిరిన ఒప్పందంపై అమెరికా స్పందించింది. అంతర్జాతీయ సమాజం మధ్యవర్తిత్వంతో 50 మంది బందీల విడుదలకు ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ డీల్‌ను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వాగతించారు. 'అక్టోబరన7న ఇజ్రాయెల్‌పై హమాస్ క్రూరమైన దాడి చేసి బందీలుగా తీసుకెళ్లిన వారి విడుదల కోసం కుదిరిన ఒప్పందాన్ని నేను స్వాతగిస్తున్నాను. ఈ ఒప్పందం అమలైతే.. అంతులేని వేదన అనుభవించిన వారు తమ కుటుంబాలతో కలుస్తారు. అందుకు నేను సంతోషిస్తున్నాను' అని బైడెన్ అన్నారు. అలాగే ఈ ఒప్పందం కుదరడం వెనుక కీలకంగా వ్యవహరించిన ఖతార్ ప్రధాని, ఈజిప్టు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఒప్పందం అమలు కోసం నిబద్ధత ప్రదర్శించారంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహును అభినందించారు. ఈ ఒప్పందం వేళ.. కొద్దిరోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ వెళ్లనున్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ వేళ ఆయన పర్యటన ఉంటుందని తెలుస్తోంది. కాగా, మంగళవారం అర్ధరాత్రి వరకు జరిగిన సమా వేశంలో ఇజ్రాయెల్



మంత్రివర్గం హమాస్‌తో ఒప్పందానికి ఆమోద ముద్ర వేసింది. ఈ సందర్భంగా ఇజ్రయెల్ ప్రధాని నేతన్యాహు మాట్లాడుతూ.. 'కష్టమైనదే..కానీ ఇది సరైన నిర్ణయమ్మే' అని మంత్రులతో తెలిపారు. ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్ నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణ పాటించనుంది.

**ఇజ్రాయెల్‌తో అంతర్జాతీయ శాంతిభద్రతలకు ముప్పు: ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ**

గాజా సమస్య మానవత్వానికి, న్యాయానికి సంబంధించిన అంశమని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ అన్నారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం నేపథ్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రిక్స్ సమావేశంలో ఇబ్రహీం వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. గాజాలో నెలకొన్న యుద్ధ వాతావరణానికి ఇజ్రాయెలే కారణమని ఆరోపించారు.

ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశానికి మద్దతిస్తున్న వారంతా మానవత్వాన్ని, విలువల్ని, హక్కులను ఉల్లంఘిస్తున్నారు. గాజాలో వాస్తవ పరిస్థితులను దాచిపెట్టి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ ప్రజల అభిప్రాయాలను ఏమార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గాజాలో మారణకాండకు అమెరికా మద్దతున్న ఇజ్రాయెలే బాధ్యత వహించాలి అని ఇబ్రహీం రైసీ ధ్వజమెత్తారు. గాజాలోని ఆసుపత్రుల్లో దాడులు చేస్తూ మహిళలు, చిన్నారులు, వైద్యులు, పాత్రికేయులను కూడా హతమారుస్తున్నారని మండిపడ్డారు. ఇజ్రాయెల్‌ను ఉగ్రవాద దేశంగా, ఆ దేశ సైన్యాన్ని ఉగ్రవాద సంస్థగా గుర్తించాల్సి న అవసరముందని రైసీ వ్యాఖ్యానించారు. అణ్వస్త్రాలు, రసాయన ఆయుధాలు కలిగి ఉన్న ఇజ్రాయెల్ ప్రాంతీయంగానే కాదు, అంతర్జాతీయ శాంతి భద్రతలకు ముప్పేనని ఇబ్రహీం వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధాన్ని నిలువరించడంలో ఐక్యరాజ్యసమితి భద్రత మండలి విఫలమైందని, బ్రిక్స్ దేశాలన్నీ కలిసికట్టుగా గాజాపై దాడులను ఆపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రాజస్థాన్‌లో కాంగ్రెస్ నిష్క్రమణ చారిత్రక అవసరం

## ప్రధాని మోడీ



**జైపూర్, నవంబరు 22:** రాజస్థాన్‌లో ఎన్నికలు సమీపిస్తోన్న వేళ అధికార, ప్రతిపక్షాల ప్రచార హోరు రెట్టింపు అయింది. అధికార కాంగ్రెస్‌ను గద్దెదించేందుకు బిజెపి అగ్రనాయకులు రాజస్థాన్ ఎన్నికల ప్రచారానికి క్యూ కడుతున్నారు. తాజాగా ప్రధాని నరేంద్రమోడీ అక్కడ చేసిన రాజకీయ ప్రసంగం అక్కడి కాషాయదళంలో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లయింది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ చేసిన అన్ని తప్పుడు వాగ్దానాల కంటే తాను ఇచ్చే హామీ చాలా ఎక్కువ అని ప్రధాని నరేంద్రమోడీ బుధవారం నొక్కి చెప్పారు. రాష్ట్రాన్ని అవినీతి నుండి విముక్తి చేయడానికి అశోక్‌గెహ్లాట్ ప్రభుత్వాన్ని సాగనంపాలని రాజస్థాన్ ప్రజలను కోరారు. పేదలు, ప్రజల సంక్షేమంపై కాంగ్రెస్ తప్పుడు విధానాలు ఎక్కడినుంచి ముగుస్తుందో మోడీ హామీ అక్కడి నుండి మొదలవుతుందని ఆయన అన్నారు. దుంగార్‌పూర్ జిల్లాలో జరిగిన బహింగసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దుష్టపాలనను అంతమొందించేందుకు ప్రజాస్వామ్యం రాజస్థాన్ ప్రజలకు అవకాశం ఇచ్చిందని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని కోరారు. కాంగ్రెస్‌ను తరిమికొట్టి అల్లర్లు, అవినీతి నుండి రాజస్థాన్‌ను విముక్తి చేయండి. కేంద్ర పథకాలను త్వరగా అమలు చేయడానికి కాంగ్రెస్ నిష్క్రమణ చారిత్రక అవసరం అని ఆయన అన్నారు. రాజస్థాన్‌లో ప్రతి ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్‌చేసిందని ఆయన విమర్శించారు. రాజస్థాన్‌లో ప్రతి ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌లోనూ జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకుని నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ నేతలు, వారి సన్నిహితుల మధ్య ఇలాంటి వ్యాపారాం జరుగుతోందని దుయ్యబట్టారు. వారి పిల్లలు అధికారులు అయ్యారని, మీ పిల్లలను నిర్దాక్షిణ్యంగా రోడ్డునపడేలా చేశారని ధ్వజమెత్తారు. యువత ఆలోచించాలని కోరారు. గెహ్లాట్ ప్రభుత్వం రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రాదని, రాజస్థాన్ ప్రజలు దీనిని గమనించాలని ఆయన అన్నారు. తాజాగా రాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మోడీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనావేస్తున్నారు. రాజస్థాన్‌లో నవంబర్ 25న ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి.

# కెనెడియన్లకు ఇ-వీసా సేవల పునరుద్ధరణ

**న్యూఢిల్లీ,నవంబరు 22 :** కెనడా పౌరులకు ఇ-వీసా సేవలను భారత్ పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. దీంతో కెనెడియన్లకు అన్ని రకాల వీసా సేవలను అందుబాటులోకి తెచ్చినట్లైంది. ఖలిస్థానీ అంశంపై భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు కొనసాగుతున్న పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 2 నెలలుగా కెనడా పౌరులకు నిలిపివేసిన ఇ-వీసా సేవలను భారత్ బుధవారం పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. జీ 20 దేశాధినేతల వర్చువల్ సమావేశానికి ముందు ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. దౌత్యపరమైన ఉద్రిక్తల నేపథ్యంలో.. ఈ ఏడాది సెప్టెంబరు 21 నుంచి కెనెడియన్లకు వీసా సర్వీసులను భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆతర్వాత ఈ నిర్ణయాన్ని కొంత మార్చుకుంది. భద్రతాపరమైన పరిస్థితులను సమీక్షించిన అనంతరం అక్టోబర్ 26 నుంచి కెనడా పౌరులకు ఎంట్రీ వీసా, బిజినెస్ వీసా, మెడికల్ వీసా, కాన్ఫరెన్స్ వీసా కేటగిరిల్లో సేవలను పునరుద్ధ




రించారు. తాజాగా ఈ-వీసా, బిజినెస్, మెడికల్ అందుబాటులోకి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఇప్పుడు కెనడా పౌరులకు అన్ని రకాల వీసాలను భారత్ పునర్ధరించినట్లైంది.

భారత ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధవారం సాయంత్రం జీ20 దేశాధినేతల వర్చువల్ సదస్సు జరగనుంది. ఈ భేటీలో నెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో కూడా పాల్గొననున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల జరిగిన జీ20 దేశాల స్పీకర్ల సదస్సుకు కెనడా దూరంగా ఉంది. దీంతో తాజా సమావేశానికి ట్రూడో హాజరవుతారా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొనగా .. దానిపై ఒట్టావా స్పష్టతనిచ్చింది. అయితే, ఈ భేటీ జరగనున్న సమయంలో వీసా పునరుద్ధరణ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన కెనడా ప్రధాని.. అక్కడి మన దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు వేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రూడో వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత్.. మన దేశంలో కెనడా రాయబారిని కూడా బహిష్కరించింది. అంతేగాక, కెనడాలో హింసాత్మక ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రవాస భారతీయులు, కెనడా వెళ్లాలనుకునేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలంటూ ఓ అడ్వైజరీ కూడా జారీ చేసింది. అదే సమయంలో దౌత్య సిబ్బంది విషయంలో ఇరు దేశాల మధ్య సమస్థాయి ఉండాలని పేర్కొంటూ.. భారత్‌లో తమ దౌత్యవేత్త సంఖ్యను తగ్గించుకోవాలని ట్రూడో సర్కారుకు సూచించింది.

# అవసరమైతే 'డీప్‌ఫేక్'పై కొత్త చట్టం

## కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబరు 22 :** డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడికి అవసరమైతే తాము కొత్త చట్టం తీసుకొస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు.ఇందుకోసం ఫ్రేమ్‌వర్క్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే దిశగా కేంద్ర చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియా సంస్థలతో కేంద్రం త్వరలో సమావేశం జరపనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కీలకవ్యాఖ్యలు చేశారు. కృత్రిమ మేధ (ఎ1)డీప్‌ఫేక్ వంటి సాంకేతిక సృష్టించే నకిలీ సమాచారం నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని ఓ జాతీయ మీడియా సంస్థకు వెల్లడించారు. 'సాధికారిత, వృద్ధి, సృజనాత్మకతకు ఏ బలమైన సాధనమే అయినప్పటికీ.. కొంతమంది దాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విషయాన్ని మర్చిపోవద్దు. టెక్నాలజీ సాయంతో వీరు నకిలీ, విద్వేషపూరిత సమాచారాన్ని వ్యాప్తి చేసి. సమాజంలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ సమాచారం ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి వాటిని అరికట్టేందుకు ఇప్పటికే మేం ఐటీ నిబంధనలు తీసుకొచ్చాం' అని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. వీటిని వ్యాప్తి అడ్డుకునేందుకు కొత్తగా ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. వీటిని వ్యాప్తిని అడ్డుకునేందుకు కొత్తగా ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. డీప్‌ఫేక్, నకిలీ సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు అవసరమైతే కొత్తచట్టం తీసుకొస్తామనని కేంద్ర మంత్రి తెలిపారు. డీప్‌ఫేక్, నకిలీ సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. ఈ అంశంపై సామాజిక మాధ్యమ సంస్థలో కేంద్ర సమావేశం కానున్న నేపథ్యంలో రాజీవ్ చంద్రశేఖర్ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల కొందరు సినీతారల డీప్‌ఫేక్ వీడియోలు కలకలం రేపిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని మోడీ కూడా గతవారం స్పందిస్తూ.. డీప్‌ఫేక్ వీడియోలు ఆందోళనకరమన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే చర్యలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం.. నవంబరు 23,24న సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులతో భేటీ కానుంది.



# ఉత్తర కాశీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**డెహ్రాడూన్, నవంబరు 22:** ఉత్తర కాశీ టన్నెల్‌లో చిక్కుకున్న 41 మంది కార్మికులను కాపాడటానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 3 అంబులెన్స్‌లు ఇప్పటికే అక్కడికి చేరుకున్నాయి. మరో 5 అంబులెన్స్‌లు త్వరలో టన్నెల్ చెంతకు చేరుకోనున్నట్లు అధికారులు చెప్పారు. వారుతెలిపిన వివరాలప్రకారం సిల్క్యారా సొరంగం కుప్పకూలిన ప్రదేశంలో 10వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తర కాశీ జిల్లా సిల్క్యారా వద్ద నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిన ఘటనలో చిక్కుకున్న 41 మంది కూలీలు క్షేమంగా ఉన్నారన్న సమాచారం అధికారులకు, కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది. శిథిలాల నుంచి 53 మీటర్ల మేర చొప్పించిన 6 అంగుళాల పైప్‌లో వాకీటాకీలు జతచేసిన ఎండోస్కోపీ కెమెరాతో రికార్డు చేసిన వీడియోను అధికారులు నిన్న విడుదల చేశారు. ఈ వీడియోలో కూలీలు పసుపు, తెలుపు రంగులోని హెల్మెట్లు ధరించి, ఒకరికొకరు మాట్లాడుకుంటూ పైప్ నుంచి వచ్చిన ఆహారపదార్థాలను అందుకోవడం కనిపించింది. తామంతా క్షేమంగానే ఉన్నట్లు వాకీటాకీలో సమాచారం అందించారు. ప్రధాని మోడీ ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్ చేసి సహాయక చర్యలపురోగతిని తెలుసుకున్నారు. మరో వైపు అధికారులు సొరంగంపై నిలువునా డ్రిల్లింగ్ చేయడంపై దృష్టి సారించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు కొనసాగుతున్న మిషన్‌లో, వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ కార్మికులందరినీ వేగంగా తరలించడానికి కృషి చేస్తున్నామని పుష్కర్‌సింగ్ ధామి తెలిపారు. సిల్క్యారా టన్నెల్ సైట్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, స్ట్రెచర్ నుంచి బిపి పరికరాల వరకు అన్ని మెడికల్ సపోర్ట్ మెషీన్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. మొత్తంగా 40కి పైగా అంబులెన్స్‌లు కావాలని రాష్ట్ర ఆరోగ్యశాఖకు సమాచారం అందించినట్లు వివరించారు.

# షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో కూలిన విమానం

## పైలట్ మృతి



**వాషింగ్‌టన్,నవంబరు 22 :** టెక్సాస్‌లోని ఓ షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో చిన్న విమానం కూలిపోవడంతో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందాడు. ఈ ఘటన టెక్సాస్‌లో మంగళవారం చోటు చేసుకొంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. టెక్సాస్ ప్లానోలోని ఒక షాపింగ్ సెంటర్ పార్కింగ్‌లో హఠాత్తుగా ఓ చిన్న విమానం (సింగిల్ ఇంజిన్ మూనీ ఎమ్20) కుప్పకూలింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, అధికారులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుడిని పైలట్‌గా గుర్తించారు. అంతేకాకుండా పార్కింగ్ స్థలంలో ఉన్న కొన్ని వాహనాలు దగ్ధమయ్యాయి. కాగా.. ఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే ఎయిర్‌పోర్టు ఉంది. అయితే, ఈ విమానం టెకాఫ్ లేదా ల్యాండింగ్ సమయంలో ఈ ప్రమాదం సంభవించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఫెడరల్ ఏవిషన్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్ఏఏ), నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్(ఎన్‌టీఎస్‌బీ) దర్యాప్తు చేపట్టాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌లయ్యాయి.

ఇటీవల టెక్సాస్ రాష్ట్రంలోని మెకెకిన్నేలో కూడా ఓ బుల్లి లాన్సర్ ప్రాప్‌జెట్ విమానం రన్‌వేపైనుంచి అదుపు తప్పి రోడ్డుపై వెళుతున్న కారును ఢీకొన్న విషయం తెలిసిందే. అమెరికాలో గత కొన్నేళ్లుగా చిన్నవిమానాల ప్రమాదాల సంఖ్య భారీగానే ఉంటోంది.

# శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్‌పై దాడి కేసు

## పంజాబ్, హర్యానాల్లో ఎన్‌ఐఏ సోదాలు




**అమృత్‌సర్, నవంబరు 22:** అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలని భారత కాన్సులేట్ కార్యాలయంపై దాడి చేసిన ఘటనను ఎన్‌ఐఏ విచారిస్తోంది. ఈ మేరకు పంజాబ్, హర్యానాలోని 14 ప్రాంతాల్లో బుధవారం ఎన్‌ఐఏ సోదాలు చేసింది. పంజాబ్‌లోని మోగా, జలంధర్, లూథియానా, గురుదాస్‌పూర్, మొహాలీ, పాటియాలా, హర్యానాలోని కురుక్షేత్ర, యమునానగర్ జిల్లాల్లో ఈ దాడులు నిర్వహించినట్లు ఎన్‌ఐఏ అధికార ప్రతినిధి తెలిపారు. మార్చి 19, జులై 2న శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్‌పై జరిగిన దాడుల వెనుక కుట్రను చేధించడానికి పలు ప్రదేశాలలో రైడ్స్ చేసినట్లు ఎన్‌ఐఏ తెలిపింది. ఈ దాడిలో నేరపూరిత చొరబాటు, విధ్వంసం, ప్రజా ఆస్తులకు నష్టం, కాన్సులేట్ అధికారులను గాయపరచడం, భవనాలకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించినట్లు అధికారి ప్రతినిధి వెల్లడించారు. తాజాగా రెండు రాష్ట్రాల్లో 14 ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో విలువైన సమాచారంతో పాటు నేరారోపణ పత్రాలతో కూడిన డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఐఏ తెలిపింది.

దాడి చేసిన వారిని గుర్తించి, వారిని విచారించేందుకు సిద్ధమవుతున్నామని, భారత వ్యతిరేక శక్తులకు బలమైన సందేశం పంపడంలో భాగంగా ఈ కేసును ఎన్‌ఐఏ విచారిస్తోంది. మార్చి 18,19 మధ్య రాత్రి శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై కొన్ని ఖలిస్తాన్ అనుకూల శక్తులు దాడులు చేశాయి. ఈ దాడి తర్వాత జులై 2న కాన్సులేట్ భవనానికి నిప్పు పెట్టేందుకు ప్రయత్నించాయి. ఈ కేసును విచారించేందుకు ఎన్‌ఐఏ ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోను సందర్శించింది. ఈ దాడిలో పాల్గొన్న యూఎస్ సంస్థలు, వ్యక్తుల సమాచారాన్ని గుర్తించడానికి ఎన్‌ఐఏ దర్యాప్తు చేస్తోంది.

# భగ్గుమన్న కొరియా ద్వీపకల్పం

## సైనిక డీల్‌ను సస్పెండ్ చేసిన సియోల్

**సియోల్,నవంబరు 22 :** కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఉత్తర కొరియా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా దక్షిణ కొరియా ఓ సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించాలని నిర్ణయించింది. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా క్షక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఉద్రిక్తలను రాజేసింది. దీనికి ప్రతిగా 2018లో తాము ఉత్తర కొరియాతో చేసుకొన్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తామని దక్షిణ కొరియా ప్రకటించింది. ఈ అంశాన్ని దక్షిణ కొరియా ప్రధాని హాన్ డక్ సూ వెల్లడించారు. ఇక తమ దేశ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని ఇనోప్లై జోన్‌లోఎగురుతాయని ప్రకటించారు. ఉత్తర కొరియా ఐదేళ్ల మిలటరీ ప్లాన్‌లో నిఘా ఉపగ్రహ ప్రయోగం కీలకమైన అంశం. ఈ ప్లాన్‌ను 2021లోకిమ్ జోంగ్ ఉన్ ఆవిష్కరించారు. తాజాగా అందిన నిఘా టెక్నాలజీతో అమెరికా, దక్షిణ కొరియా, దేశాల మధ్య సైన్యం కదలికలపై ఉత్తరకొరియా నిఘా పెట్టే అవకాశాలున్నాయి. అంతేకాదు. ఉత్తరకొరియా అణ్వాయుధాలను కచ్చితత్వంతో ప్రయోగించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. దీనిపై ఆ దేశ స్పేస్ ఏజెన్సీ నేషన్ ఏరోస్పేస్ టెక్నాలజీ అడ్మినిస్టేషన్ సంస్థ స్పందిస్తూ.. ఈ ప్రయోగంతో దేశ అత్మరక్షణ సామర్థ్యం పెరిగిందని అభివర్ణించింది. తొలిసారిగా ఉత్తరకొరియా నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని దక్షిణ కొరియా, జపాన్ నిర్ణయించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఈ ఉపగ్రహం రూపకల్పనలో రష్యా నుంచి ఉత్తరకొరియా సాంకేతిక సహకారం తీసుకున్నట్లు సమాచారం. కొరియా ద్వీపకల్పనలో రష్యానుంచి ఉత్తరకొరియా సాంకేతిక సహకారం తీసుకున్నట్లు సమాచారం. కొరియా ద్వీపకల్పం. చైనా మధ్య ఉన్న సముద్రం మీదుగా ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిందని దక్షిణ కొరియా సైనికాధికారులు తెలిపారు. ఈ రాకెట్ శకలాలు ఆసియా భూభాగంలోనే పడే అవకాశాలున్నాయన్నారు. గతంలో రెండు సార్లు నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు కిమ్ ప్రభుత్వం విఫలయత్నం చేసింది. ఈ సారి రష్యా సహకారంతో ప్రయోగాన్ని విజయవంతం చేసింది.

# జనవరి 22 వరకు కృష్ణా ట్రిబ్యునల్ విచారణ వాయిదా

**హైదరాబాద్,నవంబర్22,ప్రభాతవార్త:** కృష్ణజాల పంపిణీ నూతన విధివిధానాల అంశంపై విచారణను ట్రిబ్యునల్ రెండు నెలలు వాయిదా వేసింది. బుధ,గురువారాలలో విచారణ జరగాల్సి ఉండగా స్టేట్‌మెంట్ ఆఫ్ కేసు ఫైల్ చేయాలని తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను బుధవారం ఆదేశిస్తూ జనవరి 22 వాయిదా వేసింది. అక్టోబర్ 6న కేంద్రం జారీచేసిన విధివిధానాలపై ఇరువర్గాల వాదనలు వింటూ విచారణ జరుపాల్సి ఉంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా నది నీటిని పున:పంపిణీ చేస్తూ కేంద్రం కొత్తగా ఆదేశాలు జారీచేసింది. కేంద్రం జారీచేసిన గెజిట్‌పై అభ్యంతరాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీమ్‌కోర్టును ఆశ్రయించింది. కేంద్ర గెజిట్‌పై సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇవ్వకపోవడంతో కృష్ణా ట్రిబ్యునల్ విచారణ కొనసాగిస్తోంది. మరోవైపు సుప్రీమ్ కోర్టులో ఈనెల 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేసినపిటిషన్ విచారణకు రానున్నది. కెడబ్ల్యూడిటి-2 నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీమ్ కోర్టులో ఐదు స్పెషల్ లీవ్ పిటీషన్‌లను బేసిలోని రాష్ట్రప్రభుత్వాలు దాఖలు చేశాయి. సెక్షన్(5) ప్రకారం కెడబ్ల్యూడిటి -2 ఇచ్చిననివేదిక పక్కన పెట్టాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీమ్ కోర్టును అభ్యర్థించింది, సుప్రీమ్ కోర్టు 2011 సెప్టెంబర్ 16న స్టే ఇచ్చింది. సుప్రీమ్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌పిలు పెండింగ్‌లో వున్నాయని కేంద్రజల శక్తి దృష్టికి ఇప్పటికి రెండు పర్యాయాలు ఎంపి తీసుకొచ్చింది. ట్రిబ్యునల్ ద్వారా న్యాయబద్ధంగా కేటాయింపులు జరగాలని వారు కోరారు. ఏపికి 2,578 టిఎంసిల కంటే ఎక్కువ అదనపు ప్రవహాలను ఉపయోగించుకొనేందుకు ఉమ్మడ ఆంధ్రప్రదేశ్‌కు కెడబ్ల్యూడిటి -3 బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ స్వేచ్ఛఇచ్చింది. బేసిల్‌లో 65శాతం నికరజనలాలు అంటే 811టిఎంసిలు బేసిన్‌లోని రాష్ట్రాలకు సగటు ప్రవాహాలతో సహా 65శాతం లభ్యత ఆధారంగా నీటనికూడ కేటాయించింది,. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన మొత్తం కేటాయింపులు 1005టిఎంసిలు (811టిఎంసిలలతో పాటు అదనపు194 టిఎంసిలు) దీనితోపాటు అదనపు మిగులు ప్రవాహాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు హక్కు కల్పించారు. కెడబ్ల్యూడిటి-1 మాత్రం 75శాతం నీటి లభ్యతతో 2130టిఎంసిలు నీటి కేటాయింపులను నిర్ధారిస్తూ కెడబ్ల్యూటిసి-2 ఉత్తర్వులు నివేదిక సమర్పించింది.

# టిఎస్ఆర్టీసీ ఉద్యోగుల వేతనాల్లో కోత

## ఇసికి జెఎసి నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఆర్టీసీ ఉద్యోగుల వేతనాల్లో యాజమాన్యం కోత విధించిందని ఆరోపిస్తూ జేసిని నేతలు ఎన్నికల కమిషన్‌ను కలిశారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీఎస్ ఆర్టీసీ జేఏసీ నేత అశ్వత్థామ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అములలో ఉన్న పుడు అక్రమంగా జీవో ఇచ్చారని తెలిపారు. హరిత నిధి పేరుతో కార్మికుల జీతాల నుంచి రూ.300 కోత విధిస్తున్నారని, అక్రమంగా జీవో ఇచ్చి జీతాలలో కోత విధించడం చట్టవిరుద్ధం నేరమని పేర్కొన్నారు. ఆ జీవోను రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు అశ్వత్థామ రెడ్డి తెలిపారు. మరోవైపు, అశ్వత్థామ రెడ్డి బీజేపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు.

# కోర్టుల్లో సబార్డినేట్ పోస్టుల ఫలితాలు విడుదల

## అర్హత పత్రాలు సమర్పించండి: హైకోర్టు రిజిస్ట్రార్

**హైదరాబాద్, నవంబరు 22 , ప్రభాతవార్త :** ఈ ఏడాది జనవరిలో జరిగిన జ్యుడీషియల్ సబార్డినేట్ పోస్టుల పరీక్ష ఫలితాలను విడుదలయ్యాయి. ఎంపికైన వారు తమ అర్హత సర్టిఫికెట్లు, స్థానిక (లోకల్ క్యాండిడేట్),సామాజిక ధృవీకరణ (క్యాస్ట్) పత్రాలను సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) బుధవారం కోరారు. ఈ పత్రాలను సమర్పించకపోతే తదుపరి మెరిట్ ఉన్న వారిని ఎంపిక చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిని అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. హైకోర్టు తోపాటు కింది కోర్టుల్లో ఖాళీగా ఉన్న సబార్డినేట్ పోస్టుల భర్తీకి ఈ పరీక్ష నిర్వహించారు.

# బర్రెలక్క కుటుంబానికి రక్షణ కల్పించాలి

## ఆమె తమ్ముడిపై దాడిని ఖండిస్తున్నాం: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ కొల్లాపూర్ శాసనసభకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బర్రెలక్క(శిరీష) కుటుంబానికి రక్షణ కల్పించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ప్రచారం ముగించుకొని ఇంటికెళ్తున్న సమయంలో ఆమె తమ్ముడిపై గుర్తు తెలియని వ్యక్తులు భౌతికదాడికి పాల్పడ్డారని.. నామినేషన్ వేసినప్పటి నుంచి వారి కుటుంబ సభ్యులను ప్రలోభాలకు, వేధింపులకు, భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని తమ్మినేని గుర్తు చేశారు. ఒకవైపు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంటూనే, నిరుపేద దళిత అమ్మాయి రాజకీయంగా ముందుకొస్తే ఇలాంటి ఘటనలకు పాల్పడడం దారుణమన్నారు. గతంలో నిరుద్యోగ అంశంపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు శిరీషపై కేసు పెట్టి కోర్టుల చుట్టూ ఇప్పటికీ తిప్పుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పోటీచేసే హక్కును కాలరాయడం సరైంది కాదని తమ్మినేని మండిపడ్డారు. బర్రెలక్క తమ్ముడిపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని, శిరీష్ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

# మూడు నెలల్లోగా సిడిపిఒ పోస్టుల భర్తీ చేయాలి

## సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని వివిధ పోస్టుల భర్తీకి గాను గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన మేరకు వాటి భర్తీకి సత్వరమే చర్యలు చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ శాఖకు చెందిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్) గ్రేడ్-1 పోస్టులతో పాటు, ఇదే శాఖకు చెందిన సమగ్ర శిశు అభివృద్ధి సర్వీస్ (ఐసీడీఎస్) పరిధిలోని చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ (సీడీపీఓ) పోస్టుల భర్తీని మూడు నెలల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. కాగా ఈ ఏడాది సెప్టెంబరు 5వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం సీడీపీఓల పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ పూర్తి అయినప్పటికీ నియామకాలు మాత్రం భర్తీ చేయలేదంటూ 13 మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. అలాగే నవంబరులో జారీ చేసిన మరో నోటిఫికేషన్ ప్రకారం మహిళా, శిశు సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ మరో నలుగురు అభ్యర్థులు హైకోర్టులో ఇంకో పిటీషన్‌ను దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ పి మాధవీదేవి నేతృత్వంలోని బెంచ్ విచారణ చేపట్టింది. పిటీషనర్ తరపు న్యాయవాది రమేశ్ తమ వాదనలు వినిపిస్తూ నోటిఫికేషన్ల ఆధారంగా కమిషన్ నియామక ప్రక్రియ చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో మెరిట్ జాబితా ప్రకటించడంతో పాటు, సర్టిఫికెట్ల పరిశీలన కూడా అయిందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అయితే ఇతర పోస్టుల భర్తీకి సంబంధించి ప్రశ్నా పత్రాల లీకేజీ వెలుగులోకి రావడంతో ఆ కారణంగా సీడీపీఓ, సూపర్‌వైజర్ పోస్టుల భర్తీని నియమించకపోవడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ విషయంలో ఎలాంటి లీకేజీ ఆరోపణలు లేవని చెప్పారు. నియామక బోర్డు తరపున అడ్వకేట్ రాంగోపాలరావు తమ వాదనలు వినిపిస్తూ గ్రూప్ 1 పరీక్షల లీకేజీ వ్యవహారంపై దర్యాప్తు సాగుతుండటంతో మహిళా సంక్షేమ శాఖ పోస్టుల భర్తీని తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలిపారు. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం సెప్టెంబరు నాటికి సీడీపీఓ, సూపర్‌వైజర్ పోస్టుల భర్తీ ప్రక్రియ వ్యవహారంపై ఎటువంటి ఆరోపణలు లేనందున వీటి విషయంలో నిలిపివేత నిర్ణయం సరికాదని వ్యాఖ్యానించింది. మూడు నెలలోగా ఈ పోసుట్ల భర్తీ ప్రక్రియను భర్తి చేయాలని ఆదేశించింది. తదుపరి ఈ పిటీషన్లపై విచారణను మూసివేస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది.

# బెల్ట్‌షాపులను రద్దుచేస్తాం

## బిజెపి పాలనలో మహిళలకు రక్షణలేదు: మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా

**కరీంనగర్,నవంబరు 22,ప్రభాతవార్త:** తెలంగాణలో బెల్ట్‌షాపులు పెరిగిపోయాయి దక్షిణభారత దేశంలోనే అత్యధికంగా మహిళలపై లైంగికదాడులు జరిగే మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం వుందని మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా తెలిపారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజలను తాగుబోతులుగా మారుస్తుందని ఆరోపించారు. లిక్కర్ ఆదాయంపైనే రాష్ట్రప్రభుత్వం నడుస్తోందని చెప్పారు.లిక్కర్ ఆదాయం 36వవేల కోట్లు పెరిగింది. దీనితో గత పదేళ్ళలో 47శాతంకు నేరాల రేటు పెరిగింది. బిజెపి ప్రభుత్వం భేటి పడావో భేటి బచావో అంటూనే మహిళలకు రక్షణలేకుండా చేస్తుంది తెలంగాణలో మహిళలకు రక్షణ కల్పించడానికి బెల్ట్‌షాపులను వెంటనే మూసివేస్తాం. మద్యానికి బానిసై ఇరువై వేల మంది మృతిచెందారు. బెల్ట్‌షాపులకు వ్యతిరేకంగా ఆదివాసి మహిళలు ఇతరసంఘాలు పోరాడుతున్నాయి. మహిళా సాధికారత విషయంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైంది. అంగన్‌వాడీకు సరైన వసతి కల్పించలేదు. బాలికలు చదివే ప్రభుత్వ పాఠశాలలో నీటి వసతి లేదు. టాయిలెట్లులేవు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహాలక్ష్మిపథకం తో 2500నగదు ఆర్థిక సహాయం తోపాటు గ్యాస్ సిలెండర్ 500రూపాయలు ఇస్తాం. ప్రతిజిల్లాలలో రిహాబిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. ఆడబిడ్డలకు పెళ్ళికి లక్షతో పాటు పదిలక్షల గ్రాముల బంగారం ఇస్తాం అని ఆమె అన్నారు. కాలేజికి వెళ్ళే అమ్మాయిలకు ఎలక్ట్రానిక్ స్కూటర్లను అందిస్తాం అని అన్నారు.

## నకిలీ వేలి ముద్రలతో ప్రైవేటు బ్యాంకు ఖాతాదారులకు టోకరా

# రూ. 10 లక్షలు కాజేసిన ఆరుగురు కేటుగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఆధార్ కార్డ్‌తో పాటు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో భూదస్తా వేజు పత్రాలను తెలివిగా కాజేసి వాటిలో వున్న వారి వేలి ముద్రలకు నకిలీ వేలి ముద్రలను తయారు చేస్తూ వారి బ్యాంకు ఖాతాలోని నగదును ఆన్‌లైన్ ద్వారా కాజేస్తున్న కేటుగాళ్ల ఉదంతమిది. దీనికి సంబంధించి ఆరుగురు కేటుగాళ్లను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి ఐదు లక్షల రూపాయలను జప్తుచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ముంబాయికేంద్రంగా పనిచేస్తున్న ఫినో పేమెంట్స్ బ్యాంకుకు సికింద్రాబాద్‌లో ఓ కార్యాలయం వుంది. ఈ కార్యాలయంలో బ్యాం కింగ్ సర్వీస్ సేవలను అందించేందుకు కె.శ్రీనే అనే వ్యక్తి లైసెన్స్ పొందాడు. ఆన్‌లైన్ ద్వారా సేవలను అందించడం ఇతని విధి. ఇందుకోసం బ్యాంకు అధికారులు ఇతనికి ఒక యూజర్ ఐడి ఇచ్చారు. అయితే శ్రీను తన యూజర్ ఐడిని దుర్వినియోగం చేయడంతో పాటు పదిమంది నేరగాళ్లతో చేతులు కలిపి తనకు లైసెన్స్ ఇచ్చిన బ్యాంకులో ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే ఖాతాదారుల




నకిలీ వేలి ముద్రలతో ప్రైవేటు బ్యాంకు ఖాతాదారులకు టోకరా వేసిన నేరగాళ్ల నుంచి జప్తు చేసుకున్న వస్తువులను చూపుతున్న సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్

వివరాలుతెలుసుకున్నాడు. అనంతరం వీరి ఆధార్ కార్డులను సంపాదించడంతో పాటు ఇందులో కొందరి భూదస్తా వేజులను సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల నుంచి సంపాదించాడు. వీటి ద్వారా కొందరి వేలి ముద్రలను నకిలీవి తయారు చేశాడు. ఇందుకోసం అందుబాటులో వున్న టెక్నాలజిని వాడాడు. దీని తరువాత నకిలీ వేలి ముద్రల ఆధారంగా శ్రీను తనకు పరిచయం వున్న అసదరన్, ఉదయ్ కిరణ్, మహమ్మద్ ఇయాజ్, నరేంద్ర, శివకృష్ణలతో కలిసి ఫినో పేమెంట్స్ బ్యాంకు ఖాతాదారుల ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించి పది లక్షల రూపాయలు కాజేశాడు. గత సెప్టెంబర్‌లో ఈ గోల్‌మాల్ జరి గింది. దీనిపై బ్యాంకు అధికారులు సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులకు పిర్యాదు చేయగా దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఈ గోల్‌మాల్‌కు శ్రీను అతని ముఠా కార ణమని తేల్చింది. వీరిని బుధవారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నకిలీ వేలి ముద్రలను తయారు చేసేందుకు వాడిన వస్తువులను జప్తు చేశారు. ఈ కేసులో మరో ముగ్గరు నిందితులు పట్టుబడాల్సి వుంది. ఇదే సమయంలో ఈ ముఠా కాజేసిన పది లక్షల రూపాయలలో ఐదు లక్షల రూపాయలను ఖాతాదారులకు అందేలా చేయడంలో పోలీసులు సఫలమయ్యారు. మిగతా సొమ్మును జప్తు చేసేందుకు యత్నిస్తున్నారు.

# వాహనదారులకు కొత్త నిబంధనలు: ఉల్లంఘిస్తే భారీ జరిమానా, జైలు శిక్ష

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :** దేశంలో భారీ సంఖ్యలో వాహనాలు పెరిగిపోతున్నాయి. దీంతో రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో నిబంధనల్లో సైతం భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వాహనదారుడు ఐదు రకాల డాక్యుమెంట్లను తప్పనిసరిగా కలిగి ఉండాలని కొత్త నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కొత్త నిబంధనలను పాటించండంలో విఫలమైతే రూ.15 వేల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ఇందులో మొదటిది ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండాలి. బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌కు మూల స్థంభమైన డ్రైవింగ్ లైసెన్స్ లేని పక్షంలో రూ.5000 వేలు జరిమానా విధించడం జరుగుతుంది. దీంతో పాటు మరో ముఖ్యమైన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సి). ఈ సర్టిఫికెట్ లేని వాహనదారులు వాహన నిబంధనల ఉల్లంఘనల కింద రూ.10వేలు జరిమానాగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష సైతం విధించే అవకాశం ఉంటుంది. ఈ నిబంధన పునరావృతమైన పక్షంలో రూ.15 వేల జరిమానాతో పాటు రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించడానికి అవకాశాలు ఉన్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ ఆర్‌సితో పాటు వాహన బీమా సర్టిఫికెట్ కలిగి ఉండటం కూడా తప్పనిసరి. రహదారిపై ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు ఇదిఆర్థిక కవరేజీని ఇస్తుంది. కొత్త నిబంధన ప్రకారం కాలుష్య నియంత్రణ కోసం అవసరమైన సర్టిఫికెట్‌ను వాహనదారుడు కలిగి ఉండాలి. తనిఖీల సమయంలో పీయూసీ సర్టిఫికెట్ లేని పక్షంలో వాహనదారుడు రూ.10 వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించాల్సి ఉంటుంది. చివరగా అత్యవసర సమయాల్లో కీలకమైన సమాచారాన్ని అందించే ఆధార్ కార్డు, పాస్‌పోర్టు లేదా మరేదైనా చెల్లుబాటయ్యే వ్యక్తిగత గుర్తింపు పత్రాలను తీసుకెళ్లాలని, ట్రాఫిక్ విభాగం అధికారులు సూచిస్తున్నారు. ఈ నిబంధనలను కట్టుబడి ఉండటం ద్వారా డ్రైవర్లు సురక్షితమైన రహదారులకు సహకరించడంతో పాటు నాన్ కాంప్లయింట్‌కు సంబంధించి గణనీయమైన జరిమానాలను నివారించవచ్చు. ట్రాఫిక్ నిబంధనల్లో మార్పులు చోటుచేసుకుంటున్నప్పుడు వాహనదారులు రోడ్లపైకి వచ్చే సమయంలో అవసరమైన పత్రాలను కలిగిఉన్నట్లు నిర్ధారించుకోవాలని, దీంతో జరిమానాల నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంటున్నారు. ఈ కఠినమైన నియమాలును అమలు చేయడంవల్ల రహదారి భద్రతను నిర్వహించడమే కాకుండా సంఘంలో బాధ్యతను కలిగిఉండటాన్ని సైతం ప్రోత్సహిస్తున్నదని, ట్రాఫిక్ నలను కచ్చితంగా పాటించడం ద్వారా భారీ జరిమానాలనుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు.

# మహాముత్తారంలో కాంగ్రెస్ సర్పంచ్‌పై దాడికి నిరసగా మంథని బంద్



బంద్ పాటిస్తున్న దృశ్యం

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం లోని మహాముత్తారం మండలం మీనాజీపేటలో మంగళవారం రాత్రి కాంగ్రెస్‌నాయకుడు ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపైన బిఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డి తన అనుచరులతో కలిసి దాడిచేసిన సంఘటనకు నిరసనగా బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ బంద్‌కు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. కాగా మంథనిలో దుకాణాలు మధ్యాహ్నం వరకు స్వచ్ఛందంగా బంద్‌పాటిచగా పోలీసులు వ్యాపారస్థులతో దుకాణాలను తెరిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మహాముత్తారంలో జరిగిన దాడి విషయాన్ని వ్యాపారస్థులకు వివరించారు. ఏలాంటి సంఘటనలు జరుగకుండా మంథని సిఐ సతీష్, ఎస్సై కిరణ్‌తనసిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మనుధర్మ శాస్త్రం దిశగా విద్యా విధానాన్ని మార్చేస్తున్నారు

## జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయస్థాయిలో విద్య కాషాయీకరణ చేయాలని కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కుట్ర చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. హైస్కూల్ స్థాయిలో పాఠ్యాంశాలలో రామాయణం, మహాభారతాన్ని చేర్చాలని ఎన్‌సీఈఆర్‌టీ ప్యానల్ సూచించడం సరైంది కాదని తప్పు పట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్రమంగా మనుధర్మ శాస్త్రం దిశగా విద్యా వ్యవస్థను మార్చేందుకు జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని మండిపడ్డారు. అందుకు అనుగుణంగానే ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌ను మారుస్తున్నారని విమర్శించారు. దేశభక్తి లేకనే విద్యార్థులు విదేశాలకు వెళ్లిపోతున్నారని, సామాజిక శాస్త్రాలు, చరిత్ర పాఠాల్లో రామా యణం, మహాభారతం చేర్చడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి పెరుగుతుందని, వారు ఇక్కడే ఉంటారని ఎన్‌సీఈఆర్‌టీ ప్యానల్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులు విదేశాలకు వలస పోవడానికి కారణం దేశభక్తి లేక కాదని.. ఇక్కడ అవకాశాలు లేకని అన్నారు. ఒకవైపు మనిషి అంతరిక్షంలోకి వెళ్తుంటే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్ఫథం పెంపొందించాలన్న రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా పురాణాలను చరిత్రలో భాగం చేసి దేశాన్ని తిరోగమనంలోకి తీసుకెళ్తున్నారని నారాయణ మండిపడ్డారు. అలాగే ఇండియాకు బదులుగా భారత్ అనే పేరును పాఠ్యాంశాల్లో చేర్చాలనే సూచనను కూడా నారాయణ తప్పు పట్టారు. ఇండియా, భారత్ అనేది రాజకీయ పరమైన అంశమని.. దానిని పాఠ్యాంశాలలో జొప్పించడమేంటని ప్రశ్నించారు. ప్రతిపక్షాల కూటమికీ ఇండియా అని పేరు ఉన్నందునే .. ఇండియాకు బదులుగా భారత్ అని వాడాలని ఒత్తిడి తీసుకు వస్తున్నట్టుగా ఉందన్నారు. విద్యా వ్యవస్థలో కీలక స్థానాలైన యూజీసీ ఛైర్మన్‌గా ఉన్న జగదీష్, ఎన్‌సీఈఆర్‌టీ సభ్యులు ఇసాక్ వంటి వారంతా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న వారేనని వారంతా కేంద్ర ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాలకు అనుగుణంగానే చరిత్రను మార్చేందుకు ప్రణాళికబద్ధ కుట్రలో భాగమవుతున్నారని నారాయణ మండిపడ్డారు.

# బిసి సిఎం నిర్ణయంతో ఏకమవుతున్న బిసి వర్గాలు

## 67 సెగ్మెంట్‌లలో బిజెపికి సానుకూలం: ఓబిసి మోర్చా నేషనల్ సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్

**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి గెలుపు ఖాయమని ఓబిసి మోర్చా నేషనల్ సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్ పేర్కొన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడారు. 67 అసెంబ్లీ నియోజకవర్గాలలో బిజెపికి సానుకూల వాతావరణం నెలకొందన్నారు. దేశంలో మొదటి సారి ఓ జాతీయ పార్టీ బిసిని సిఎం చేయలని తీసుకున్న నిర్ణయం పట్ల బిసి సామాజిక వర్గంలో ప్రతి ఇంట్లో చర్చ జరుగుతుందన్నారు. కులసంఘాలు సమావేశాలను నిర్వహించి బిజెపికి మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. ఇది బిజెపికి కలిసి వచ్చే అంశం అన్నారు. బిసిని సిఎం చేయడానికి బిసివర్గాలన్ని ఏకమైముందుకు వస్తున్నారన్నారు. బిజెపి కేంద్రంలో బిసిలకు 27 శాతం అంటే 35 శాతం మంది కేంద్ర మంత్రులకు అవకాశం కల్పించిందన్నారు. కెసిఆర్ ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. కెసిఆర్ ఇచ్చిన వాగ్దానాలతో పాటు బిజెపి బిసిని సిఎంపై ఇచ్చిన వాటిని ప్రచారం చేస్తున్నామన్నారు.

# బిజెపికి అశ్వత్థామరెడ్డి రాజీనామా

**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** వనపర్తి అసెంబ్లీ స్థానాన్ని ఆశించిన టిఎస్‌ఆర్‌టిసి ఎంయూ చైర్మన్ అశ్వత్థా మరెడ్డి బిజెపికి రాజీనామా చేవారు. తనరాజీనామా లేఖను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిష న్‌రెడ్డికి పంపించారు. వనపర్తి టికెట్‌ను తనకు ఇచ్చినట్లే ఇచ్చి చివరిక్షణంలో అనుజ్ఞరెడ్డికి బిజెపి అధిష్టానం ఖరారు చేసింది. దీంతో వ మనస్థాపానికి గురై తాను రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే తనభవి ష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

# ఎన్నికల్లో ఓటమి భయంతోనే కెసిఆర్ కుట్ర రాజకీయాలు: వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** ఎన్నికల ఓటమి భయంతోనే కెసిఆర్ కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నారని వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. ప్రత్యర్థులను నైతికంగా ఎదుర్కొనే దమ్ము లేకఅధికారాన్ని వాడుకుని ఐటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఎన్నికల్లో గెలిచే సత్తా లేక కాంగ్రెస్ నాయకులపై ఐటి, ఈడి సోదాలు జరిపిస్తూ కెసిఆర్‌కు మోడీ సాయం చేస్తున్నారన్నారు.




స్వాధీనం చేసుకున్న నగదును చూపిస్తున్న అడిషనల్ డిసీపీ వెంకటరమణ,ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్ రెడ్డి

# తనిఖీల్లో రూ. 1 కోటి 20లక్షలు స్వాధీనం

## కారు డోర్‌లో నగదును నింపుకొని పట్టుబడ్డ వైనం

**నాచారం, నవంబర్ 22 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నగరంలోని ఆయా ప్రాంతాల్లో పోలీసుల తనఖీలలో నోట్ల కట్టలు భారీగా పట్టుబడుతున్నాయి. తాజాగా బుధవారం సాయంత్రం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలను తనిఖీ చేస్తుండగా రూ. 1కోటి 20 లక్షలు పట్టుబడ్డాయి. అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి కథనం ప్రకారం. ఎన్నికలకోడ్ అమలులో ఉన్న క్రమంలో నాచారం పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ప్రధాన రోడ్డులో ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఎస్సైలు గంగాధర్ రెడ్డి, సారంగపాణి సిబ్బందితో వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో నాగోల్‌కు చెందిన సునీల్ రెడ్డి, కార్‌మెకానికి శరత్ బాబుతో కలిసి కారులో నాచారంనుంచి భువనగిరి వెళుతున్నారు. వారి కారును పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానంగా, భయంగా కారులో ఉన్న వారు మాట్లాడటంతో వాహనాన్ని పూర్తిగా పోలీసులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో అందులో ఉన్న సునీల్‌రెడ్డి భయపడి తాము కారు డోర్‌లో స్క్రూలనుతీసీ అందులో నగదును రవాణా చేస్తున్నట్లు చెప్పాడు. దీంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. భారీ మొత్తంలో నగదు హవాలానా లేదా పొలిటికల్ వాళ్లదాఅనేకోణంలో దర్యాప్తుచేసి తెలుసుకుంటున్నామనిఅడిషనల్ డీసీపీ వెంకటరమణ చెప్పారు.

# ఎన్నికల బరిలో విద్యా సంస్థల యజమానులు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ఊపందుకుంది. రాష్ట్రంలో 119 శాసన సభ స్థానాలు ఉండగా.. వాటి కోసం సుమారు 2290మంది పోటీ పడుతున్నారు. సాధారణంగా ఎన్నికల్లో రాజకీయాల్లో ఉన్న వారు పోటీ చేస్తారు. కానీ ఈ మధ్య కాలంలో రాజకీయాల్లోకి వ్యాపారవేత్తలతోపాటు విద్యా సంస్థల యజమానులు కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పలు విద్యా సంస్థల యజమానులు పోటీ చేస్తున్నారు. జనగాం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు విద్యా సంస్థలకు చెందిన వ్యక్తులు కావడం విశేషం. ప్రధాన పార్టీలుగా ఉన్న అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థితోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి కూడా విద్యా సంస్థ యజమానే. అధికార పార్టీకి చెందిన వ్యక్తికి డిగ్రీ కాలేజీల నుంచి ఇంజనీరింగ్ కాలేజీలుఉన్నాయి. అలాగే ప్రైవేటు యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. దాంతోపాటు ఈ మధ్యనే మెడికల్ యూనివర్సిటీకి కూడా అనుమతి వచ్చింది. అలాగే కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న వ్యక్తికి స్కూల్స్ నుంచి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేలున్నాయి. అలాగే మేడ్చల్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న మంత్రి అధికార పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థి కూడా విద్యా సంస్థకు చెందిన వ్యక్తి. ఆయనకు మెడికల్ కాలేజీలతో పాటు, ఇంజనీరింగ్ కాలేజీలు ఉండటంతోపాటు డిగ్రీ కాలేజీల నుంచి పీజీ కాలేజీల వరకు పదుల సంఖ్యలో ఉన్నాయి. ప్రైవేటు యూనివర్సిటీని సైతం ఏర్పాటు చేసుకున్నారు.

# వివేక్ వెంకటస్వామిపై ఫెమా ఉల్లంఘన కేసు

## విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ సెక్యూరిటీ మధ్య రూ. 100 కోట్ల లావాదేవీలు:ఇడి ప్రకటన

**హైదరాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెన్నూరు నియోజికవర్గం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వివేక్ వెంకట స్వామిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఫెమా ఉల్లంఘన కింద కేసు నమోదు చేసింది. వివేక్ వెంకటస్వామి ఇల్లు, కార్యాయాలపై మంగళవారం నిర్వహించిన సోదాలపై ఈడీ అధికారులు బుధవారం ప్రకటన విడుదలచేసి అనేక వివరాలను వెల్లడించారు. వివేక్ వెంకటస్వామికి చెందిన విశాఖ ఇండస్ట్రీస్ కంపెనీ నుంచి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఈ నెల 13వ తేదీన ఎనిమిది కోట్ల రూపాయలు బ్యాంకు ద్వారా వెళ్లినట్లు ఈడీ తెలిపింది వాస్తవానికి ఎ నిమిది కోట్ల రూపాయలు విశాఖ ఇండస్ట్రీస్‌కు చెందిన వేనని, విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థది కాదని ఈడీ పేర్కొంది. విశాఖ ఇండస్ట్రీస్, విజిలె న్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బాకీ వున్నందు వల్లే ఎనిమిది కోట్ల రూపాయలు పంపినట్లు విశాఖ ఇండస్ట్రీస్ చెప్పడం అబద్ధమని ఈడీ తెలిపింది. వాస్తవా నికి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదాయం 20 లక్షల రూపాయలేనని, ఆస్తులు, అప్పులు కలిపి 64 కోట్ల రూపాయలతో బ్యాలెన్స్ షీట్ తయారు చేశారని, ఇదే సమయంలో కంపెనీ లావాదేవీలు మాత్రం 200 కోట్ల రూపాయలకు పైగా వుందని తేలిందని ఈడీ తెలిపింది. ఈ కంపెనీని వివేక్ వెంకటస్వామి నియంత్రిస్తున్నారని, ఈ క్రమం లోనే విజిలెన్స్ సెక్యూరిటీసర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కంపెనీ ఫెమా నిబంధనలు ఉల్లంఘించిందని ఈడీ తెలిపింది. వాస్తవానికి విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు యశ్వంత్ రియల్టర్స్ మాతృ సంస్థగా తేలిందని, ఈసంస్థ రియల్టర్స్‌లో విదేశీయుల షేర్లు ఎక్కువగా వున్నాయని ఈడీ తెలిపింది. వివేక్ వెంకట స్వామి ఫెమా నిబంధనలు ఉల్లంఘించి విదేశం లో సంస్థను ఏర్పాటుచేశారని, తమ దాడుల్లో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు, డాక్యుమెంట్లు లభించాయని వీటిని జప్తు చేశామని ఈడీ వెల్లడించింది.



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

### పేదల భూములను లాక్కున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి: సిఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క

**మహేశ్వరం, నవంబర్ 22ప్రభాతవార్త:** రాష్ట్రంలో, మహేశ్వరంలో బిఆర్ఎస్ నిరంకుశ పాలనను అంతం చేయాలని సిఎల్పి నాయకులు భట్టి విక్ర మార్క పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి మద్ధతుగా తుక్కుగూడ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వేల ఎకరాలను పేదలకు పంచి పెడితే, ఇప్పుడున్న ఎమ్మెల్యే, మంత్రి సబితాఇంద్రారెడ్డి, ప్రభుత్వం పెద్ద సంస్థలతో చేతులు కలిపి పేదల భూములను లాక్కున్నారని విమర్శించారు. కాంగ్రెస్అధికారంలోకి రాగానే లాక్కున్న భూములన్నింటిని తిరిగి పేదలకు చెందేలా చేస్తామని హామినిచ్చారు. కేఎల్ఆర్‌ను గెలిపిస్తే వాటన్నింటికి చెక్ పెడుతామని చెప్పారు. కేఎల్ఆర్‌ను నీతికి, నిజాయితికి నిలువుటద్దం, సేవకుడే నాయకుడు అనే సిద్ధాంతంతో అబ్దుల్ కలాం అడుగుజాడల్లో ప్రయాణించిన వ్యక్తి అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కేఎల్ఆర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలనిచెప్పారు. కార్యక్రమంలో ఏపి పిసిసి అధ్యక్షులు రుద్రరాజు, డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యులు పారిజాత నరసింహారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, అమరేందర్‌రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తే రైతుకు ముప్పు

### బిఆర్ఎస్‌ను గెలిపిస్తేనే రైతుబంధు
### ప్రజలు ఇంకా పరిణతి చెందాలి
### ధరణి రద్దయితే భూములపై హక్కులు గాల్లోకి
### తాండూరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ధరణి తొలగిస్తే రైతుబంధు రాదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు ధరణికి బదులు భూమాత పెడితే దాన్ని భూమేతగా మార్చుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ఆశీర్వాదసభలో భాగంగా బుధవారం తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి తరపున సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రజలకు మంచినీటిని అందించలేదని కేసీఆర్ గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజలు కాగ్నా, కాగరవేణి వాగులను తవ్వి చెలిమెల నీళ్లు తాగిన రోజులు మరిచిపోలేదన్నారు. పదేండ్ల తెలంగాణలో అన్ని రంగాలలో పురోగతి సాధించమని గుర్తు చేశారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సురక్షిత నీరు సరఫరా చేస్తున్నామని ఉద్ఘాటించారు. సాగునీటి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వ్యవసాయ రంగాన్ని ఆదుకున్నామని తెలిపారు. ఆర్థిక నిపుణులతో చర్చించి ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నామని అన్నారు. వివిధ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డామని చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ప్రమాదం తప్పదని కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు జీవన్మరణ సమస్య నెలకొంటుందన్నారు. విద్యుత్ కోతలు విధిస్తారని తెలిపారు. సాక్ష్యాత్తూ పీసీసీ అధ్యక్షుడే 24 గంటల సరఫరా అవసరం లేదనడం అవివేకమని విమర్శించారు. రైతుబంధు దుబారా అని ఉత్తమ్‌రెడ్డి వ్యాఖ్యానించడం శోచనీయమన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ అస్తవ్యవస్థ పాలన సాగిస్తోందన్నారు. కనీసం ఐదు గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదని గుర్తు చేశారు. తెలంగాణలో దళారీల రాజ్యం రానీయ్యవద్దని కోరారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే రైతుబంధు వస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇది వరకు ఏటా రూ.10 వేలు వేశామని, ఇకపై 16 వేలు జమ చేస్తామని హామీ ఇచ్చారు. కత్తి ఎదుటి వారికి ఇచ్చి యుద్ధం తమను చేయమంటే ఎలా సాధ్యం సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ధరణి రద్దు చేస్తే మళ్లీ వీఆర్వోలు వస్తారన్నారు. రైతులు భూముల హక్కులు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బొటన ద్వారా యాజమాన్యాల హక్కులను పొందే రోజులు తొలగించామన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు కల్పించామని, అవసరమైన సరకులను కొనుగోలు చేశామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో మైనార్టీ, గిరిజన సంక్షేమానికి పాటు పడ్డామని తెలిపారు. మైనార్టీ విద్యాభివృద్ధికి సంక్షేమ స్కూళ్లను నెలకొల్పామని చెప్పారు. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజాస్వామ్యం పరిణతి పెరిగిన దేశాలలో చక్కటి విధానాలు ఉన్న పార్టీలకే ఓటు వేస్తేందుకు ప్రజలు నిర్ణయం తీసుకుంటారని కేసీఆర్ తెలిపారు. ఇక్కడ కూడా అలాంటి పరిస్థితులు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అంకితభావంతో పనిచేసే నాయకున్ని గెలిపించాలన్నారు. అభ్యర్థి గుణగణాలను, టిక్కెట్ ఇచ్చే పార్టీల నడవడిక, అభివృద్ధిపై విజన్ ఉన్నవారికి ఓటు వేయాలని ఆయన కోరారు. ఓటు వజ్రాయుధమని, ఐదేండ్లలో ప్రజల తలరాత మార్చుతుందని చెప్పారు.



బుధవారం తాండూరు ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కెసిఆర్

### యేడాదిన్నర లోపు పాలమూరు పథకంతో సాగునీరు

**కొడంగల్ నవంబర్ 22ప్రభాతవార్త:** ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు 50లక్షలతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి జైల్లో చిప్పకూడు తిన్నా సిగ్గు రాలేదని సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గీలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై ఘాటు విమర్శలు చేశారు. సట్ట పగలు డబ్బు సంచులతో ఓటుకు నోటులో దొరకిన దొంగ అంటూ విమర్శించారు. రైతులకు 24 గంటలు కరెంటు అవసరం లేదంటున్న రేవంత్ మాటలు వింటే అగమైగారని, 3 గంటల కరెంటు కావాలా..24 గంటల కరెంటు ఉండాలా మీరే తెల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ధరణీ తీస్తామంటున్నారు. ధరణీ తీస్తే రైతుబంధు ఎట్లోస్తది.. ప్రజలు బాగా ఆలోచన జేయాలే కాంగ్రెస్ వస్తే దళారీల రాజ్యం అవుతుందన్నారు. రైతుబంధు పుట్టించిందే కేసీఆర్ అంటూ ప్రతి రైతు పండించే పంట ప్రభుత్వమే కొంటుందన్నారు. రైతుబంధు దుబారా నా మంచిదేనా..మీరే చెప్పండి అంటూ రైతుబంధు ఉండాలా వద్దా ప్రజలంతా చేతులెత్తాలే అన్నారు. రేవంత్‌రెడ్డి ఉట్టి ఫాల్తు మాటలు మాట్లాడే వ్యక్తి ఏకాన పని చేయని ఫాల్తు రేవంత్‌రెడ్డి కావాలో ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి పనులు చేసిన నరేందర్‌రెడ్డి కావాలో మీరే అలోచించుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేది లేదు పొయ్యేది లేదని, ఉత్త గ్యాస్ మాటలు తప్ప రేవంత్‌రెడ్డికి నీతి లేదు, నియ్యత్ లేదు, ఇటువంటోడు కొడంగల్‌కు అవసరమా అంటూ విమర్శించారు. కామారెడ్డిలో ఆయన అంగి ఉడగొడుతుండ్రు..కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని లాగు ఉడేదాక ఒడగొట్లాలే అన్నారు. కొడంగల్‌లో నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే కొడంగల్‌కు వస్తీ..కొడంగల్‌లోనే ఒకరోజు ఉంటా..ప్రజల్లోనే ఉంటానని హామీ ఇచ్చారు. ఏడాదిన్నర లోపు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేసిన ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామన్నారు. అనంతరం హెలీకాప్టర్‌లో మహబుబ్‌నగర్‌కు తరలివెళ్ళారు. సభలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఎంపీ కేశవరావు, మాజీ స్పీకర్ మధుసుదనాచారీ, మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 30న సింగరేణిలోని కాంట్రాక్ట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి: సిఇఒకు సిపిఎం లేఖ

**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున.. సింగరేణిలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధారికారి(సీఈవో)కి సీపీఐఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి బుధవారం సీఈవోకి లేఖ రాశారు. రాష్ట్రంలో ఈ నెల 30న పోలింగ్ ఉన్నందున ప్రభుత్వరంగ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన సెలవు దినాన్ని ప్రకటించిందని.. కానీ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఓటింగ్‌లో పాల్గొనుటకు సెలవు మంజూరు చేయడం లేదని తెలిపిందని లేఖలో పేర్కొన్నారు. కాబట్టి సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఈవోని కోరారు. వేతనంతో కూడిన సెలవు ఇవ్వకపోతే సింగరేణిలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు తమ ఓటు హక్కును విని యోగించుకోలేరని అందుకే అందరిలాగే వారికి కూడా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని సీఈవోని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను తెలంగాణ ప్రజలు నమ్మి మోసపోవద్దు
### కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యెడ్యూరప్ప



**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి మోసపోవద్దని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప అన్నారు. బుధవారం బిజెపి మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి తరుపున ఆయన పలు ప్రాంతాలలో పర్యటించేందుకు వచ్చిన మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో అక్కడి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో దారుణంగా విఫలమైందన్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఇచ్చిన ఐదు గ్యారంటీలు అమలు కావడం లేదన్నారు. కర్ణాటక ప్రజలను మోసం చేసిన సిద్దరామయ్య ప్రభుత్వం దివాలా దిశగా నడుస్తోందన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రచారం చేస్తున్నారని, అయితే ప్రజలు వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే తప్పకుండా బిసి వ్యక్తిని సిఎం చేస్తామన్నారు.

## డిసెంబరు 3న బిజెపికి ప్రజలు బ్రహ్మారథం పట్టనున్నారు

### దేశం, ధర్మం మా నినాదాలు
### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి మారుతారు
### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో చివరి దశకు ఎన్నికల ప్రచారం చేరుకుని డిసెంబరు 3న ప్రజలు బిజెపికి బ్రహ్మారథం పట్టనున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో సానుకూల వాతావరణం నెలకొందన్నారు. బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రజలు ఏకమవుతున్నారని, అవినీతి పాలన పోవాలని చర్చించుకుంటున్నారన్నారు. 75సంవత్సరాల స్వతంత్ర్య దేశంలో మొదటిసారి ఓ జాతీయ పార్టీ బిసిని సిఎం చేయాలని తీసుకున్న నిర్ణయం పట్ల బిసి సామాజిక వర్గంలో ప్రతి ఇంట్లో చర్చ జరుగుతుందన్నారు. కుల సంఘాలు సమావేశాలను నిర్వహించుకుని మమ్మల్ని కలిసి మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. ఇది బిజెపికి అదనంగా కలిసోచ్చే అంశం అన్నారు. విద్యావంతులు, మేధావులు కూడా ముందుకు వస్తున్నారన్నారు. అవినీతి, బంధుప్రీతి వాళ్లనినాదాలు అని, దేశం, ధర్మం మా నినాదాలు అన్నారు. సెంట్రల్ ఫండ్స్ రానుందనే పథకాలు ఆలస్యం అయ్యాయనేది అర్థరహితం అన్నారు. మెడికల్ కళాశాలలకు కోసం 100 ఉత్తరాలు రాశానని అంటున్నారు. దమ్ముంటే కెసిఆర్ ఆ లేఖలను బయటపెట్టాలన్నారు. మెడికల్ కళాశా లలను ఇస్తానంటే తానులేఖ ఇస్తే మీరు స్పందించలే దన్నారు. కేంద్ర, ఆరోగ్యశాఖ మంత్రి లేఖ రాస్తే ఇసెం స్పందించలేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ అవినీతికి పర్యాయపరం అన్నారు. కర్ణాటకలో ఇటీవల అధికారంలోకి వచ్చి వందల కోట్ల రూపాయలను ఇక్కడ ఎన్నికల కోసం ఖర్చు చేస్తుందని, దీన్ని తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని దోచుకుంది. 50 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని, ప్రజలను దోచుకుంది. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. కెసిఆర్ తన కుమారుడు సిఎం అవుతారని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి మారుతారని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు అవకాశం ఇవ్వరన్నారు. బొగ్గు నుంచి హెలికాప్టర్ల వరకు కాంగ్రెస్ కుంభకోణాలకు పాల్పడిందన్నారు. తెలంగాణ అభివృద్ధిచెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు రావాలన్నారు. ప్రజలు బిజెపికి అవకాశం ఇస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ కుటుంబానికి అబద్దాలు చెప్పడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలన్నారు.

## మునుగోడులో కూసుకుంట్ల గెలుపు ఖాయం : మంత్రి కేటిఆర్

### కేటిఆర్ రోడ్‌షోతో గులాబి మయం అయిన చౌటుప్పల్

**చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త:** మునుగోడులో మూడో సారి సైతం బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభార్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఉదయం పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. భారీగా తరలి వచ్చిన జనంను చూసి ఆయన మాట్లాడుతూ ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఈరోజే ఖరారు అయ్యిందన్నారు. మెజార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పాటుపడాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందిన తర్వాతనే మునుగోడులో అభివృద్ధి నోచుకుందన్నారు. ఫ్లోరైడ్‌ను తరిమికొట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఈ ప్రాంతానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించిన ఘనత ప్రభాకర్‌రెడ్డిదేనన్నారు. 2014 నుంచి 2018 వరకు గత ఏడాది జరిగిన ఉప ఎన్నికల తర్వాత రూ.లక్షల కోట్లను వెచ్చించి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కోమటిరెడ్డి సోదరులు డబ్బులు, మద్యం, అహంకారంతోనే ప్రజలను బానిసల్లాగా చూస్తూ నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. గత 2018 ఎన్నికల్లో డబ్బుల ప్రభావంతో గెలుపొందిన కోమటిరెడ్డి నాలుగేళ్ల పాటు ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదన్నారు. ఏడాది క్రితం రూ.18 వేల కోట్లకు బిజెపికి అమ్ముడు పోయి అవసరం లేని ఉప ఎన్నికలను తీసుకువస్తే మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రభాకర్‌రెడ్డి గెలుపొందిన ఏడాదిలోనే సుమారు రూ.600 కోట్ల నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి, విద్యుత్ వెలుగులు నింపారన్నారు. చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి, మర్రిగూడెలో 30 పడకల ఆస్పత్రి మంజూరు చేయించారన్నారు. చండూరు రెవిన్యూ డివిజన్‌గా, గట్టుప్పల్ మండలంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు జవాబుదారిగా ఉంటూ ప్రభాకర్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. మరోసారి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో ప్రతి మహిళకు రూ.3 వేల సౌభాగ్యలక్ష్మీ పథకం వర్తిసుతందన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం, రూ.5 లక్షల బీమా అందిస్తామన్నారు. రైతు బంధు పథకాన్ని రూ.16 వేలకు పెంచుతామన్నారు. ఇలా మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాన్నింటిని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ గెలుపుతోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధ్యమౌతుందని, తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, గీత కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్, పాల్వాయి ప్రవంతి, మాజీ ఎంపి రాపోలు ఆనంద భాస్కర్, జెల్లా మార్కండేయ, కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతల దామోదర్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, నిరంజన్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు



## విశాఖలో బడి ఆటోను ఢీకొన్న లారీ

### 8మంది విద్యార్థులకు గాయాలు, ఒకరి పరిస్థితి విషమం: ఆటో డ్రైవర్ తప్పిదమే ప్రమాదానికి కారణం!

**విశాఖ క్రైం- ప్రభాతవార్త:** ఉదయం దాదాపు రోడ్లన్నీ బడులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సంబంధించిన ఆటోలు, బస్సుల రాకపోకలతో హడావిడిగా ఉన్నాయి. సరిగ్గా ఉదయం 7.25 ని. సమయంలో ఓ స్కూల్ ఆటోను లారీ ఢీకొట్టింది. దీంతో స్కూల్ ఆటో పల్టీలు కొట్టింది. ఆటోలో ఉన్న విద్యార్థులు రోడ్డుపై పడిపోయారు. ఆటో నుజ్జు నుజ్జు అయిపోయింది. ప్రమాదం దృశ్యాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయి. పిల్లలు బోరున ఏడుస్తూ రక్తం కారుతున్న గాయాలతో రోడ్డుపై పడి ఉండడం చూసిన వారి హృదయాలు చలించిపోయాయి. ఈ ఘటన విశాఖ నగరంలో సంగం శరత్ థియేటర్ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే విశాఖలోని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి సంగం శరత్ థియేటర్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బేతని స్కూల్ విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో అతి వేగంగా ఓ లారీ వచ్చి స్కూల్ ఆటోను ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు రక్తస్రావం కావడంతో స్థానికులు హుటాహుటిన పిల్లలను స్థానిక సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారవ్వగా స్థానికులు క్లీనర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ప్రమాదంలో విద్యార్థులు హాసిని ప్రియా, గాయత్రీ వాణీ జయ రమ్య,, భవేష్, లక్ష్య, చార్విక్, కుశాల్ కేజీ, కేయూష్ తీవ్రంగా గాయపడ్డారు. కాగా వీరిలో పదో తరగతి విద్యార్థిని హాసిని పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పరుగుపరుగున ఆసుపత్రికి చేరుకున్నారు. రక్తపు గాయాలతో పడి ఉన్న తమ చిన్నారులను చూసుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆటో డ్రైవర్ తప్పిదం వలనే ప్రమాదం జరిగిందనేది స్పష్టంగా సీసీ టీవీ ఫుటేజ్‌లో కనిపించిందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. రెడ్ సిగ్నల్ పడినప్పటికీ హైస్పీడ్‌లో లారీ దూసుకువచ్చి ఆటోను ఢీకొన్నట్లు పేర్కొంటున్నారు. హెవీ వెహికల్స్‌కి నిషేధం ఉన్న టైమ్‌లో సిటీలోకి లారీ రావడం చర్చనీయాంశంగా మారింది.



**మధురవాడలో మరో స్కూల్ ఆటో బోల్తా...**

విశాఖ నగరంలో పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్ ఆటో ప్రమాదం జరిగింది. మధురవాడ, నగరంపాలెం రోడ్డు పై వెళ్తున్న స్కూల్ ఆటోకి పంది అడ్డురావడంతో డ్రైవర్ అదుపు చేసుకోలేకపోయాడు. దీంతో ఒక్కసారి ఆటో బోల్తా పడింది. ఈ మేరకు ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు విద్యార్థులతో పాటుగా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అప్రమత్తమై పిల్లలను చికిత్స నిమిత్తం గాయత్రీ ఆసుపత్రికి తరలించారు.

## ఎన్నికలు బహిష్కరించండి

### మావోయిస్టుల పిలుపు
### మన్యంలో హైఅలర్ట్

**చర్ల ప్రభాతవార్త:** ఐదు రాష్ట్రాలలో జరగనున్న బూటకపు ఎన్నికలను బరిష్కరించాలని మావోయిస్టు పార్టీ పిలుపు నిచ్చిన నేపథ్యంలో మన్యంలో హై అలర్ట్ ప్రకటించారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర కమిటీ పేరిట మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో వాల్ పోస్టర్లు, బ్యానర్లు, పత్రికా ప్రకటనల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో మావోయిస్టులు అలజడులకు పాల్పడవచ్చన్న నిఘా వర్గాల సమాచారం మేరకు పోలీసులు అప్రమత్తం అయ్యి నిఘాను కట్టుదిట్టం చేస్తారు. తెలంగాణ చత్తీస్‌ఘఢ్ సరిహద్దు అటవి ప్రాంతాలలో ముమ్మర కూంబింగ్ నిర్వహిస్తున్నారు. మావోయిస్టు చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు ఉమ్మడి రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో ముందుకు సాగు తున్నారు. ఇప్పటికే ఛత్తీస్‌ఘఢ్‌లో రెండు విడతలుగా జరిగిన ఎన్నికలు స్వల్ప చెదురుమెదురు ఘటనలు మినహా పెద్దగా అలజడులు చోటు చేసుకోలేదు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మునుపెన్నడూ లేని విధంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఓటింగ్ శాతం పెరగడం గమనార్హం. దీంతో అక్కడి పోలీ సులు ఊపిరిపీల్చుకున్నారు. బూటకపు ఎన్నికలు బహిష్కరించాలని మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట మంగళవారం ప్రతికలకు ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే డివిజన్ జిల్లా కమిటీల పేరిట వివిధ ప్రాంతాలలో పోస్టర్లు వేసిన మావోలు అటవి ప్రాంత గ్రామాలలో నివసించే ఆదివాసీలకు ఎన్నికలను బరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిసింది. గ్రామాలలో సభలు సమావేశాలు నిర్వహించి ప్రచారం చేసినట్లు సమాచారం. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఓట్ల కోసం గ్రామాలకు వస్తే తన్ని తరమాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీలను నిలదీయాలని అన్నారు. ఓట్ల కోసమే గ్రామాలకు వస్తున్నారు తప్ప సమస్యల పరిష్కారం కోసం కాదని ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏజన్సీ ప్రాంతంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను ఏజెన్సీ ప్రాంతంలో పకడ్బందీగా నిర్వహిస్తామని సిఐ రాజగోపాల్ అన్నారు.



## వరల్డ్ కప్ విజేతలకు డూప్లికేట్ ట్రోఫీ!

### అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వద్దే అసలు ట్రోఫీ, విశ్వకప్ తొలి పేరు ఫ్రుడెన్షియల్ వరల్డ్ కప్
### బంగారం, వెండితో ట్రోఫీ తయారీ, కప్ వెనుక ఆసక్తికర విషయాలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** దాదాపు నెల రోజులుగా జరిగే ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే ప్రతిష్టాత్మక వరల్డ్ కప్ పోటీల్లో విజేత జట్టుకు దక్కేది డూప్లికేట్ ట్రోఫీయే. అయితే అసలు ట్రోఫీని వరల్డ్ కప్ మ్యాచ్‌లను నిర్వహిస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) సంబంధించిన దుబాయ్‌లోని కార్యాలయంలో ఉంచుతారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ప్రపంచ కప్‌పై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ లవర్స్ ప్రపంచ కప్ కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తారు. ఈ నేపథ్యంలో 2023 వరల్డ్ కప్ మ్యాచ్ ముగిసింది. ఈసారి వరల్డ్ కప్‌లో భారత్ జట్టు తొలి నుండి అద్భుత ఆటతీరును కనపరచినప్పటికీ, ఫైనల్ ఓటమి అందరినీ బాధకు గురి చేసింది. యావత్ దేశం నిరాశలో కూరుకుపోయింది. ఫైనల్‌లో హ్యూహాత్మకంగా వ్యవహరించిన ఆసిస్ విశ్వకప్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. అయితే వరల్డ్ కప్ తయారీ వెనుక పలు ఆసక్తికర విషయాలు ఉన్నాయి.

క్రికెట్ వరల్డ్ కప్ 1975లో ప్రారంభమైంది. ఇంగ్లండ్ వేదికగా జరిగిన తొలి ప్రపంచ కప్‌ను వెస్టిండీస్ సొంతం చేసుకుంది.

ఈ తొలి వరల్డ్ కప్‌కు ఫ్రుడెన్షియల్ వరల్డ్ కప్ అని నామకరణం చేశారు. ఫ్రుడెన్షియల్ అనే బీమా కంపెనీ ఈ కప్‌ను స్పాన్సర్ చేయడంతో ప్రపంచ కప్‌కు ఈ పేరు వచ్చింది. వరల్డ్ కప్ ట్రోఫీని వెండి, బంగారంతో రూపొందించారు. లోపల వెండి, పై భాగంలో బంగారాన్ని పూత వేస్తారు. ఆ తర్వాత 1979, 1983 సంవత్సరాల్లో జరిగిన వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌ల్లోనూ ఇదే బీమా కంపెనీ స్పాన్సర్ చేసింది.

తదుపరి 1996 తర్వాత అంతర్జాతీయ క్రికెట్ మండలి ట్రోఫీలో కొన్ని మార్పులు చేసి దాన్ని తయారు చేసింది. ట్రోఫీ తయారీ బాధ్యతను లండన్ లోని గారార్డ్ అనే జ్యువెల్లరీ సంస్థకు అప్పగించింది.

వెండితో తయారు చేసిన వరల్డ్ కప్ ట్రోఫీపై బంగారు పూత పూస్తారు. ఈ ట్రోఫీ తయారీకి రెండు నెలల సమయం పడుతుంది. వరల్డ్ కప్ ట్రోఫీ 60 సెంటీమీటర్ల ఎత్తు ఉంటుంది.

ట్రోఫీ పైన బంగారంతో చేసిన గ్లోబ్ ఉంటుంది. ఈ గ్లోబ్‌కు సపోర్టుగా మూడు సిల్వర్ కాలమ్స్ ఉంటాయి. ఇవి స్టంప్‌లు బెయిల్స్ ఆకారంలో నిలువు వరుసలో ఉంటాయి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌కు గుర్తుగా గుండ్రంగా ఉన్న గ్లోబ్ క్రికెట్ బంతిని సూచిస్తుంది. ఏ కోణం నుండి చూసినా ఒకేలా ఉండటం ఈ ట్రోఫీ తయారీ వెనుక ఉన్న ప్రత్యేకత.

అలాగే ఈ ట్రోఫీ 11 కిలోల వరకూ బరువు ఉంటుంది. ఈ విధంగా వరల్డ్ కప్ ట్రోఫీని తయారు చేయడానికి సుమారు 31 లక్షల రూపాయల మేర ఖర్చు అవుతుంది. వరల్డ్ కప్‌ల్ విజయం సాధించిన జట్టు పేరును ట్రోఫీ కింది భాగంలో ముద్రిస్తారు. ఈ పోటీల్లో గెలిచిన జట్టుకు ట్రోఫీకి సంబంధి నకలును మాత్రమే అందించి అసలు ట్రోఫీని మాత్రం ఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఉంచుతారు.

# బీడుభూమిలో ఔషధమొక్కల సాగు..



తనకెదురయినచేదు అనుభవం మరొకరికి ఎదురవ్వ కూడదనుకుంది రీవాసూద్. భర్త క్యాన్సర్‌తో బాధ పడటం చూశాక. స్వచ్ఛమైన ఆహారం కోసం వ్యవసాయ బాట పట్టా రామె. బీడు భూమిలో ఔషధ మొక్కల సాగు చేసి.. ఫార్మాస్యుటి కల్స్ సంస్థలకు ఆ ఉత్పత్తులందిస్తున్నారు.

ఆరు పదులు నిండితే ఇక విశ్రాంతి తీసుకోవచ్చను కుంటారంతా. ఢిల్లీకి చెందిన 65 ఏళ్ల రీవాసూద్ మాత్రం ఇందుకు భిన్నం. భర్త డాక్టర్ రాజీవ్ సూద్ 2012 క్యాన్సర్‌కు గురైనప్పుడు రసాయనపూరిత ఆహారం కూడా ఇందుకు ఒక కారణమని వైద్యులు చెప్పారు. అప్పటి నుంచి భర్తకు సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన ఆహారాన్ని వడ్డించేవారీమె. ఆయన ఆరోగ్యం కుదుటపడిన తర్వాత సేంద్రియ వ్యవసాయం చేయాలని సొంతూరు హిమాచల్‌ప్రదేశ్‌కు చేరుకున్నారు.

**అంతర పంటగా ఔషధాలు....** చాలా ప్రయత్నాల తర్వాత 30 ఎకరాల బీడు భూమి దొరికింది రీవాసూద్‌కి. అందులో ఏం పండిస్తావ్? అంటూ ఎగతాళి చేశారంతా. మాది రైతు కుటుంబమనే ధైర్యమే నన్ను ముందుకు నడిపించింది. ఆవుపేడ, మూత్రం వంటి సహజ ఎరువులు చల్లి నేలను సారవంతం చేశా. సర్పగంధ, శతావరి, వస, వైజయంతి మొక్కలనెలా పెంచాలో తెలుసుకున్నా. చుట్టుపక్కల కాక్టస్ పెరగడం చూసి, అక్కడ డ్రాగన్ ఫ్రూట్స్‌ని ప్రధాన పంటగా వేశా. అందులో అంతరపంటగా ఔషధమొక్కల పెంపకం మొదలుపెట్టా'నంటారు రీవా. చుట్టుపక్కల గ్రామాల్లో ఒటిపోయిన ఆవులను కొనుగోలు చేసి వాటి పేడ, మూత్రంతో ఎరువు చేసేవారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలకెళ్లి సర్పగంధ, మునగ, అశ్వగంధ, స్టీవియా, తులసి విత్తనాలను సేకరించి 2018లో మొదటి పంట వేస్తే.. అశ్వగంధ ఆరు నెలలకేచేతికొచ్చింది. సర్పగంధ, శతావరి వేర్లు ముదరడానికి రెండున్నరేళ్లు పట్టింది. ఈ ఔషధమొక్కల ఆకులు, వేర్ల పొడిని ఫార్మా సంస్థలకు అందించడం మొదలు పెట్టా'నంటారీమె.

**లాభాలతో....** సాధారణ పంట కన్నా రెట్టింపు లాభం ఈ ఔషధమొక్కలతో వస్తుం దంటారు రీవా. 'సొంతంగా ఎరువులు, వర్మీ కంపోస్ట్ తయారీతోపాటు స్థానిక పాల వ్యాపారుల వద్ద మజ్జిగ కొనుగోలు చేసి దాన్ని పంటకు స్ప్రేగా వినియోగిస్తాం. పసుపు, వేప, కరివేపాకు పంట వేసి వాటినే పురుగుల మందుల తయారీకి వాడతాం. ఇతర రైతులకు లాభంపై అవగాహన కలిగించ డానికి ఔషధమొక్కల నర్సరీ ప్రారంభించాం. నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు, నాబార్డు ద్వారా వచ్చే రైతులకు వీటిని విక్రయిస్తున్నాం. దేశవ్యాప్తంగా పలు ఫార్మాస్యుటికల్ సంస్థలకు ముడిసరకు నందిస్తున్నాం. గతేడాది మా వార్షికాదాయం రూ.50 లక్షలు అనే రీవా సేంద్రియ వ్యవసాయం చేసే ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ❑



# ప్రేమించిన వ్యక్తితో పెళ్లి చేయండి !

## వ్యథ





డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** ఉన్నత లక్ష్యాలు ఉన్న కొందరు అమ్మాయిలు ప్రేమ విషయంలో దిగజారి పోతు న్నారు. బాగా చదువుకుని మంచి ఉద్యోగంలో స్థిరపడటం మానేసి పోకిరి గాళ్ళను ప్రేమించ డం చూస్తే ఆశ్చర్యం వేస్తోంది. లంగా, ఓనీల కోసం నాలుగు షాపుల్లో గంటల తరబడి వెదికెవారు దారిన పోయే వాడిని చటుక్కున ప్రేమించేస్తు న్నారు.కనిపెంచిన తల్లితండ్రుల కంటే ప్రేమించిన వాడే ముఖ్యం అంటున్నారు. ప్రేమించిన వాడు తాగుబోతు, తిరుగుబోతు, కూనీకోరు అయినా వెనక వేసుకొస్తున్నారు. ఈ దోరణికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు.గతంలో ప్రేమ గుడ్డిది అనేవారు. ఇప్పుడు కొందరిని చూస్తే ప్రేమ ఒక పిచ్చి అనాల్సి వస్తోంది. నా స్నేహితురాలి కూతురు ఎంబిఎ చదివింది. వయస్సు 22 సంవత్సరాలు ఒక మంచి కంపెనీలో హెచ్‌ఆర్ విభాగంలో ఉద్యోగ అవకాశం వచ్చింది. అమ్మాయి చాలా చలాకీగా ఉంటుంది. ఇంగ్లీషులో చక్కగా మాట్లాడుతుంది. చూడటానికి ఆకర్షనీయంగా ఉంటుంది. చదువు మార్కులు, నైపుణ్యాలతో పాటు అన్ని అంశాలు చూసి ఉద్యోగానికి ఎంపిక చేశారు. అయితే ఉద్యోగంలో చేరడానికి మూడు రోజుల ముందే ఒక అబ్బాయితో కలిసి ఇల్లు విడిచివెళ్లి పోయింది. ఆమె తల్లితండ్రులు రెండు రోజులు తెలిసిన చోటంతా వెదికి ఆఖరికి పోలీసుస్టేషన్‌లో కేసుపెట్టారు. అయినా ప్రయోజనం లేక పోయింది. మూడు నెలల తరువాత ఆమె స్నేహితురాలి ద్వారా జాడ తెలిసింది. ఆమె, మరొక అబ్బాయి కలిసి బెంగుళూరులోని స్నేహితుని గదిలో ఉన్నారు. అక్కడే ఉద్యోగ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అబ్బాయి తనతో తీసుకెళ్లిన 25 వేల రూపాయలు ఖర్చుకాగానే అమ్మాయి మెడలో ఉన్న బంగారు గొలుసు లక్ష రూపాయలకు అమ్మేశారు. అబ్బాయి డిగ్రీ వరకు చదువుకున్నాడు. తాగుడు, తిరుగుడు అలవాటు ఉంది. ఒక హత్యకేసులో నిందితునిగా ఉన్నాడు. అతని తల్లిదండ్రులు మార్కెట్‌లో కూరగాయల కొట్టు నడుపుతున్నారు. అన్ని విషయాలు తెలుసుకున్న అమ్మాయి తల్లితండ్రులు పోలీసుల సహాయంతో ఇద్దరిని తీసుకొచ్చారు. పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ చేసి ఎవరి ఇంటికి వారిని పంపేశారు. హత్యకేసులో బెయిలు మీద ఉన్న అబ్బాయిని కొంత భయపెట్టి మందలించి ఇంటికి పంపేశారు. అయితే అమ్మాయి అతను లేకుండా తాను బతకలేను అంటు న్నది. ఎప్పటికైనా అతన్నే పెళ్ళి చేసుకుం టాను అంటూ మెండిగా వాదిస్తోంది. అతని వ్యక్తిగత విషయాలు అన్నీ తనకు తెలుసని అయినా అతనే కావాలని పట్టుపడుతున్నది అబ్బాయి మాత్రం ఆమె తన వెంటబడినందున ఆదరించానని చెప్పాడు. ఇప్పటికే ఇలాంటి అమ్మాయిలు నలుగురితో గడిపా నని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. అమ్మాయి వస్తే కాదనను, రాకపోతే బతిమలాడను అంటున్నాడు. అమ్మాయికి అబ్బాయి నిర్లక్ష్య దొరణి గూర్చి చెప్పినా వినడం లేదు. మరొక మంచి సం బంధం చూసి పెళ్లిచేద్దామన్నా సహకరించడం లేదు. అమ్మాయి తల్లికూతురి మీద ఉన్న ప్రేమతో కోర్కెలు తీర్చు కోడానికి ఎవరితో అయినా తిరుగు, పెళ్లి మాత్రం ఉద్యోగం సంపాదన ఉన్నవాడిని చూసి చేస్తామని అనునయిస్తోంది. అయినా ఆమె వినడం లేదు. ఆమె తల్లి ప్రభావం కూడా ఆమెపై కొంత ఉందేమో అనిపిస్తోంది. ఆమె కూడ తాగు బోతైన భర్తతో సఖ్యత లేక తాను ఉద్యోగం చేస్తున్న ఆఫీసులోని ఒకరితో వివాహేతర సంబంధం పెట్టుకుని ఉంది. ఈ దశలో అమ్మాయిని ప్రేమిచిన అతనికే ఇచ్చి పెళ్లి చేయడం మంచిదా లేక ఆమె మనసు మార్చి మరొకరితో పెళ్లి చేయడం మంచిదా? ఆమెను మార్చడానికి వీలౌతుందా తెలుప గలరు.

- ఒక సోదరి, మదనపల్లి

**జవాబు :** అమ్మా, మీరు అన్నట్టు కొందరు అమ్మాయిలు ప్రేమ పేరుతో జీవితాలను నరకప్రాయం చేసుకుంటున్న సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి వారు సమాజంలో ఒక శాతం కంటే తక్కువే ఉంటారు. ఇప్పటి అమ్మాయిల్లో అధిక శాతం ఏరి, కోరి, ఎంపిక చేసుకుని పెళ్లి చేసుకుంటున్నారు. పెళ్లి ఆలస్యం అయినా తగిన అబ్బాయి కోసం అన్వేషిస్తున్నారు. అయితే కొద్దిమంది అమ్మాయిలు మాత్రం వ్యామోహానికి గురై దారి తప్పుతున్నారు. దీనికి ప్రధానకారణం హార్మోన్లు అన్నది నా అభిప్రాయం. కొందరిలో శృంగారకోర్కెలు కలిగించే హార్మోన్లు ఎక్కువగా ఉత్పత్తి కావడం వల్ల వ్యామోహంతో తప్పులు చేస్తుంటారు. మంచి తెలివి తేటలు లక్ష్యాలు ఉన్నప్పటికి వ్యామోగం వల్ల వివేకం నశించి దారి తప్పు తుంటారు. అలాగే పెరిగిన వాతావరణం, పెంపకం, స్నేహితుల ప్రభావం, పరిసరాల ప్రభావం, వ్యక్తిత్వం, మానసిక ఆరోగ్యం లాంటి అంశాలు ప్రభావితం చేస్తుంటాయి. యవ్వనం లోకి అడుగు పెడుతున్న అమ్మాయి ప్రవర్తనను పరిశీలిస్తే ముందే పసిగట్టవచ్చు. తల్లిదండ్రులు గమనించి సరిదిద్దవచ్చు అయితే ఇప్పటి తీరికలేని జీవితాల వల్ల కొందరు తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త తీసుకోలేక పోతున్నారు. ఇక మీరు తెలిసిన అమ్మాయి విషయాన్ని పరిశీలిస్తే ఆమెలో ఉద్వేగ, ప్రవర్తనాలోపాలు ఉన్నాయని భావించాలి. దీనికి ఆమె వ్యక్తిత్వం, హార్మోన్లు కారణంగా చెప్పవచ్చు. ఆమెపై తల్లి ప్రభావాన్ని కాదనలేము. ఆవు చేలో మేస్తే దూడ గట్టున వేసుందా అన్నట్టు తల్లి ప్రవర్తన చూసి కూతరు దారితప్పి ఉండవచ్చు. ఆమెకు కౌన్సెలింగ్ చేసి కోర్కెలు తగ్గించి వివేకం కల్పించవచ్చు. మనసు మార్చి మరొక పెళ్లికి ఒప్పించవచ్చు. అయితే ఒక అబ్బాయితో వెళ్ళి పోయి మూడు నెలల కలసి ఉన్న అమ్మాయి మనసు మార్చి మరొకరితో పెళ్లి చేయడం ధర్మం కాదనిపిస్తోంది. మేజర్ అయిన అమ్మాయి ఇష్టపడిన వ్యక్తికి పెళ్ళాడవచ్చని చట్టం చెపుతుంది. భారతీయ సాంప్రదాయం ప్రకారం ఆమెకు మరొకరితో వివాహం చేయడం అనైతికం అనిపిస్తుంది. కాబట్టి ప్రేమించిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేయండి. ❑

# జయహో మాతా !



ఇద్దరు మహనీయులను గూర్చి, ఆ ఇద్దరూ ఒకే దివ్య శక్తి వేర్వేరు రూపాలలో, ఆయా ప్రాంతాల్లోని జనులను ధర్మ మార్గాన సంచరించేటట్టు చేసిందని వెలువడిన గ్రంథాలు -అందులోను ఆంగ్లంలో ఉండవచ్చును, ఉండకపోవచ్చును. మచిలీపట్నం నివాసి శ్రీ ఓ.వి.జి. సుబ్రహ్మణ్యం గారు షిరిడీ సాయి బాబాను, జిల్లెళ్లమూడి అమ్మను గూర్చి, సాయి ది మదర్ అండ్ అనసూయ, ది అమ్మ అనే అద్వితీయ రచన చేశారు. ఆ ఇద్దరూ సర్వ దేవతామూర్తులుగా - ఎవరు ఏ రూపంలో భావిస్తే ఆ రూపంలో భక్తులకు సాక్షాత్కరించారు. ఇద్దరికి అన్నదానమంటే అమితప్రేమ తమను నమ్మిన ఆర్తుల బాధను తామే అనుభవించి, ఆర్తులను బాధావిముక్తులను చేసిన సంఘనలు ఆ ఇరువురి జీవితాల్లో పుష్కలంగా ఉన్నాయి. ఇద్దరూ పంచ భూతాలపైన వారికి గల అప్రతిహతమైన అధికారాన్ని సందర్భోచితంగా చూపారు. ఇద్దరూ దర్శన మాత్రం చేతనే ఇహ పర సుఖాలను, రెండు చేతులా ఆశ్రితులకు పంచారు. తేడాలు లేకపోలేదు - అందులో ఒక తేడా - జిల్లెళ్లమూడి అమ్మ వివాహితురాలు. పెళ్ళిలో పెద్దపులి లేదని రుజువు చేసి, లోకానికి అభయం ప్రసాదించటానికి వివాహం చేసుకొని భర్తతో, సంతానంలో కలిగే కష్ట,సుఖాల కెరటాలపై ఊయలలూగుతూ, లోకాన్నంతా కన్న బిడ్డగా ప్రేమించి పరమ ఉన్నతిని పొందారు. ఇక సాయిబాబా బ్రహ్మచారిగా ఉండి, విశ్వాన్నే స్వకుటుంబంగా ఎంచుకుని, సర్వజనుల యోగక్షేమాలకు తన యావజ్జీవితాన్ని నిర్విశేషంగా సమర్పించారు. ఒకసారి సాయిబాబా తనకోసం చేయించుకొనిన రొట్టెలను కుక్కకు పెట్టారు. జిల్లెళ్లమూడు అమ్మ తనకు ఇచ్చిన ఆరు పూరీలను సంతోషంగా గంతులు వేసుకుంటూ వెళ్ళి వాటిని ఆకలితో అంటరాని వారికి పెట్టింది. వాళ్లు తింటే తాను తిన్నట్టే! అమ్మ మార్చి 28, 1923న జన్మించింది. జయహోమాత శ్రీ అనసూయ రాజరాజేశ్వరి శ్రీ పరాత్పరి.

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

## చెలి చిట్కా



విటమిన్ పుష్కలంగా లభించే నిమ్మజాతి పండ్లు, కాయ గూరలు ఎక్కువగా తీసు కుంటే మనకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు.❑

# కీళ్లనొప్పులు రాకూడదంటే..



ఒమెగా 3 తక్కువగా తీసుకునే వారిలో కీళ్ల బిగుసుకు పోవడం, వాపు వంటి సమస్యలు కనిపిస్తాయి. సాల్మన్, ట్రౌట్, మాక్రెల్, సార్డినెస్ వంటి చేపలు ఎక్కువగా తినాలి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి.

- ఒకవేళ మీరు శాకాహారులైతే వాలనట్స్, అవిసెలు, ఫిష్ ఆయిల్ సప్లిమెంట్స్‌ను తీసుకోవాలి.
- విటమిన్ సి ఎక్కువగా తీసుకోవాలి. స్ట్రాబెర్రీలు, ఆరెంజ్, కివి, పైనాపిల్, క్యాలిఫ్లవర్ బ్రొకోలి, క్యాబేజీ వంటివి ఎక్కువగా తినాలి.
- పండ్లు, కూరగా యలు ఎక్కువగా తినడ ల్ల ఆస్టియో ఆర్థరైటిస్‌పె పోరాడే శక్తి లభిస్తుంది.
- ధాన్యాలు, పండ్లు, కూరగయాల్లో కూడా తక్కువ ఫ్యాట్ ఉండే ఆహారా పదార్థాలను తీసుకున్నట్లయితే కీళ్లనొప్పులు వచ్చే అవకాశాలు చాలా తగ్గుతాయి.
- యాంటీ ఇనప్లమేటరీ మందుల్లో ఉపయోగించే కెమికల్స్ అల్లంలో ఉంటాయి. కాబట్టి అల్లంటీ ఎక్కువగా తాగాలి. ఆహారపదార్థాల్లోనూ వాడాలి. పసుపులో కూడా కీళ్లలో వాపును తగ్గించే గుణం ఉంది. ❑

# నేడు విష్ణు మంచు బర్త్‌డే సందర్భంగా కన్నప్ప క్రేజీ అప్‌డేట్



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్న ప్ప... ఈచిత్రంలో ప్రతి ఇండస్ట్రీ నుంచి ఓస్టార్ పాల్గొంచు కున్నారు. ప్రభాస్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ ఈ చిత్రంలో నటిస్తున్నారు. మోహన్‌బాబు కీ రోల్‌లో నటిస్తు న్నారు.. టైటిల్ పాత్రలో మంచు విష్ణు కన్పించ నున్నారు. ప్రస్తు తం యూనిట్ న్యూజి లాండ్‌లో షూటింగ్ చేస్తోం ది.. దాదాపు 80శాతం చిత్రీకరణ పూర్త యింది.. విష్ణు బర్త్‌డే సంద ర్భంగా నవంబర్ 23న ఈ చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ రానుందని మేకర్స్ తెలిపారు. శివభక్తుడైన కన్నప్ప జీవిత చరిత్ర చుట్టూ ఈచిత్రం కథ సాగు తుంది.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్లపై ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు.

# అందరూ ఎంజాయ్ చేసేలా 'సౌండ్‌పార్టీ'

ఫుల్ మూన్ మూవీస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ.. వీజేసన్నీ, హ్రితక శ్రీనివాస్ జంటగా నటించారు. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవిపోలిశెట్టి , మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈచిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది. ఈనెల 24న విడుదల అవుతుంది. తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడారు.. సినిమా మంచి విజయం సాధించాలని



కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, సన్నీ మంచి టాలెంటెడ్ నటుడు అని అన్నారు. ఈ సినిమా విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు.. నాచురల్ స్టార్ నాని కొరియోగ్రాఫర్ శేఖర్ , హైపర్ ఆది వీడియో బైట్స్ ద్వారా యూనిట్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు విజయ్‌కుమార్, సన్నీ, శివన్నారాయణ, హ్రితిక శ్రీనివాస్, సంజయ్ శేరి, నిర్మాత రవిపోలిశెట్టి నిర్మాత మహేంద్ర,సంగీత దర్శకుడు మోహిత్ రెహమానిక్, లిరిసిస్ట్ పూర్ణాచారి తదితరులు మాట్లాడారు.

## తెర




# ఎమోషనల్ మూవీగా 'దళారి'

రాజీవ్ కనకాల, షకలక శంకర్, శ్రీతేజ్, అక్సా ఖాన్, రూపిక ప్రధాన పాత్రధారులుగా కాచిడి గోపాల్‌రెడ్డి రచన, దర్శకత్వంలో ఎడవెల్లి వెంకట్‌రెడ్డి నిర్మించిన చిత్రం దళారి.. ఈచిత్రంలో అన్నదమ్ముల మధ్య మంచి ఎమోషనల్ సన్నివేశాలతోపాటు, రాజకీయ నాయకులు, దళారీలు, బినామీల మధ్యలో జరుగుతున్న కొత్త అంశాలను జోడిస్తూ సెన్సార్ పూర్తిచేసుకని అతి త్వరలో విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.



కార్యక్రమంలో పొలిమేర2 ఫేమ్ సత్యం రాజేష్, రచయిత, దర్శకుడు , ప్రొడ్యూసర్ కోన వెంకట్, హీరో సునీల్ తదితరులు లిరికల్ వీడియోను విడుదల చేశారు. దర్శకుడు గోపాల్‌రెడ్డి, నిర్మాత వెంకట్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా 'ఉషా పరిణయం'



ఎన్నో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెర కెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందనుంది.. ఉషా పరిణయం .. అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందనున్న ఈచిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు.. క్రాఫ్ట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కె.విజయ్‌భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనుంది.. శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష, సూర్య నటిస్తున్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్‌ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కనున్న ఈసినిమాకు ఆర్‌ఆర్ ధ్రువన్ సంగీతం అందించబోతున్నారు.

# 'హాయ్ నాన్న' ట్రైలర్ రిలీజ్ డేట్



నాచురల్‌స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న.. .వైర ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్‌గా రూపొందింది.. ఈ చిత్రం ద్వారా శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పాన్ ఇండియాస్థాయిలో తెర కెక్కిన ఈసినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బేబీకియారా ఖన్నా కీలక పాత్రలోన నటించింది.. ట్రైలర్‌ను ఈనెల 24న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలియజేస్తూ ట్రైలర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. లీడ్‌పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు.. టీజర్, పాటలు ప్రామిస్ చేసినట్టుగా హాయ్ నాన్న ఎమోషన్స్‌తో కూడిన రోలర్ కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది.. మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు.. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.. డిసెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'ఇలాంటి సినిమా మీరెపుడు చూసుండరు'

రాజా కృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి వరకు ఎవరూ చూయని సినిమా. ఎవరు ఇవ్వని పెర్ఫామెన్స్‌తో 'ఇలాంటి సినిమా మీరెపుడు చూసుండరు'. అనే సినిమా రూపొందుతుందని హీరో, రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్ సూపర్ రాజా పేర్కొన్నారు. ఒకే షాట్‌లో తెరకెక్కిన రెండు గంటల సినిమాలో దాదాపు 1500 డైలాగులు బ్రేక్ లేకుండా చెప్పమని



దాని కోసం హీరో సూపర్‌రాజా , వంశీ గొన ఇద్దరు కలిసి 7నెలలు విరామం లేకుండా రిహార్సల్స్ చేశామని తెలిపారు.. ఒకే షాట్‌లో ఆక్ట్ చేస్తూ అలాగే డైరెక్టు కూడ చేయటం చాలా కష్టమైనా ఇష్టపడి అన్ని అడ్డంకులను ఎదుర్కొని సినిమాను పూర్తిచేశామని తెలిపారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ట్రైలర్ లాంచ్‌ను విడుదల చేశారు.. కార్యక్రమంలో నటి రమ్య ప్రియ, వంశీ గొన తదితరులు మాట్లాడారు.




# పరువు, ప్రతిష్ట, ఉనికి పోరాటం



**మల్కాజిగిరి- ప్రభాతవార్త**

పరువు కోసం ఒకరు, ప్రతిష్టను కాపాడుకోవడానికి మరోకరు, ఉనికిని బలాన్ని నిరూపించుకోవడానికి ఇంకొకరు మొత్తానికి మల్కాజిగిరి రాజకీయం రసకంద కాయంలో పడింది. రాష్ట్ర వ్యాప్తంగా అందిరి దృష్టిని ఆకర్షిస్తున్న నేపథ్యంలో బలమైన ముగ్గురు అభ్యర్థులు ఎన్నికల రణరంగంలో తమకు ఉన్న అన్ని శక్తి యుక్తులను వినియోగిస్తున్నారు. ఇరవై రోజులు ముందు నుంచే ఎన్నికల బరిలోకి దిగి ప్రచారాన్ని నిర్వహిస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా వినూత న్నమైన రీతిలో ప్రజలను ఆర్షించడానికి ప్రయత్నాలు చేస్తోంది బిజెపి. హిందూ సాంప్రదాయ పద్ధతిలో వస్త్రదారణలులో నేతలు కార్యకర్తలు హైలెట్‌గా నిలుస్తున్నారు. కాషాయ చొక్కా తలపాగాలుతో ఓటర్లులో కొత్త ఆలోచనను రేకెత్తించే విధంగా ముందుకుసాగుతున్నారు. గోవాకు చెందిన ఓ మహిళా ఎంపిని ఇన్‌చార్జ్‌గా నియమించడం జరిగింది. బిఆర్ఎస్‌ను కాదని పార్టీకి రాజీనామా చేయడం ద్వారా ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీలో చేరి నేడు పట్టు నిలుపుకోవడానికి తనకు ఉన్న రాజకీయ అనుభవంతో చాణక్యాన్ని ప్రదర్శిస్తున్నారు. హంగు ఆర్భాటాలు లేకుండా వ్యూహాత్మకంగా ప్రజలను మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాలుతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ ముందుకు సాగుతున్నారు. కొడుకు టిక్కెట్ విషయంలో బిఆర్ఎస్‌తో విభేదించి కాంగ్రెస్‌లో చేరిన ఆయన పరువును కాపాడుకోవాలనే కృత నిశ్చయంతో ఉన్నారు. మల్కాజిగిరి, మెదెక్ రెండు స్థానాలు గెలుచుకుని తన సత్తాను అధికార పార్టీకి చూపించాలనే కసి ఆయనలో కనపడుతోంది.

> మల్కాజిగిరిలో ఆసక్తికర రాజకీయం ఆలోచింప చేస్తున్న బిజెపి ప్రచార శైలి

మల్కాజిగిరిలో హంగూ ఆర్భాటం గులాబీ పార్టీదే కనపడుతోంది. అధికార పార్టీ కావడం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఆర్థికంగా బలంగా ఉండడంతో ఆయన వైపు అధిక శాతం పార్టీ శ్రేణులు మొగ్గు చూపుతున్నాయి. ఆరుగురు కార్పొరేటర్లులో నలుగురు బిఆర్ఎస్ వైపు ఉన్నారు. కింది స్థాయి శ్రేణులు అధిక సంఖ్యలో కారుకు పని చేస్తున్నారు. స్థానిక నాయకత్వంతో పాటుగా ఇతర ప్రాంతాలు నుంచి నేతలు స్థానికంగా మకాం వేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి ఓటమే లక్ష్యంగా వారు పని చేస్తున్నారు. మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డిలు మల్కాజిగిరిపై ప్రత్యేక దృష్టితో శ్రేణులకు దిశ నిర్దేశం చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కొత్త వ్యక్తి కావడం కారు పార్టీకి కలిసి వచ్చే అంశంగా ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలుపై వ్యతిరేకత ఉండనేది రాష్ట్ర వ్యాప్తంగా కనపడుతున్న ముఖ చిత్రం. మర్రి మల్కాజిగిరి ఓటర్లుకు కొత్త కావడంతో పార్టీకి అనుకున్న స్థాయిలో వ్యతిరేకత లేదనే చెప్పాలి. బస్తీ ఓటర్లు నేటికి బిఆర్ఎస్‌కు అనుకూలంగానే ఉన్నారు. సంక్షేమ పథకాలు అందిన వారు పార్టీకి మరో సారి ఓటు వేయడానికి సానూకూలత వ్యక్తం చేస్తున్నారు. బలమైన క్యాడర్ కార్పొరేటర్లు అండగా ఉండడంతో పార్టీ గెలుపుపై ధీమాగా ఉంది. గెలుపు పక్కన పెట్టి మెజారిటీపై దృష్టి కేంద్రీకరిస్తున్నామని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొంటుండడం విశేషం. భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ సీనియర్ నేత రామచంద్ర రావు పేరును ఇటీవలే పార్టీ ప్రకటించింది. మల్కాజిగిరి అసెంబ్లీ నుంచి ఇప్పటికే ఆయన రెండు సార్లు పోటీ చేశారు. 2014 లో జరిగిన ఎన్నికలలో అప్పటి టిఆర్ఎస్ అభ్యర్థి చింతల కనకారెడ్డి చేతిలో కేవలం 2322 ఓట్లు తేడాతో ఆయన ఓటమి చెందారు. 2018లో మైనంపల్లి హనుమంతరావు గెలుపొందగా రెండవ స్థానంలో రామచంద్ర రావు నిలవగా 40వేలు ఓట్లుకు పైగా ఆయనకు వచ్చాయి. నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంక్ బిజెపికి ఉంది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలులో సుమారుగా నలభై వేలు ఓట్లు ప్రతి సారి పార్టీకి పడుతున్నాయి. ఆంధ్ర ఉత్తర భారతదేశానికి చెందిన ప్రజలు పార్టీకి మద్దతుగా నిలిస్తున్నారు. 2023 ఎన్నికలు పార్టీకి ప్రత్యేకమనే చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కంటే పార్టీ బలంగా ఉండడం కలిసి వచ్చే అంశం. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు నువ్వా నేనా అనే స్థాయిలో పోటీ పడుతుండగా అటూ ఇటూ తేల్చుకోలేని ఓటర్లు సంఖ్యలో అధికంగా ఉంది. మైనంపల్లి, మర్రి రాజశేఖర్ రెడ్డిలలో ఎవరికి మద్దతు ఇచ్చినా ఇబ్బందులు పడతామా అన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు. ఇరువురి నడుమ బిజెపికి ఓటువేస్తే పోలా అనుకునే వారి సంఖ్య భారీగా పెగుతోంది. ప్రచార శైలి కూడా పార్టీకి కలిసి వస్తోంది. హిందుత్వ నినాదం అనేది పార్టీకి మొదటి నుంచి లక్ష్యం కాగా ఆ దిశగానే పార్టీ ముందుకు సాగుతోంది. కాషాయ షర్టు, తలపాగా ధరిస్తున్న నేతలు, కార్యకర్తలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ప్రజలు కూడా హిందుత్వ భావజాలం పట్ల మొగ్గు చూపుతున్నారడనంలో సందేహం లేదు. పార్టీ చేపడుతున్న ర్యాలీలు పాదయాత్రలకు ప్రజలు నుంచి వస్తున్న స్పందనే ఇందుకు నిదర్శనం. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మధ్యే నియోజకవర్గంలో ప్రధాన పోటీ ఉంటుందనే దాని నుంచి తాను ఉన్నాను అనే స్థాయికి బిజెపి వచ్చిందనేది విస్పష్టం. త్రిముఖంలో ఎవరు విజేతలుగా నిలుస్తారనేది ఆసక్తిరంగా మారింది.





# త్రిముఖ పోటీతో బోధన్ రాజకీయం రసవత్తరం

**హైదరాబాద్ - ప్రభాతవార్త**

అది పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రం ... గోదావరి, మంజీర, హరిద్రా నదులు తెలుగు నేలపై అడుగుపెట్టిన ప్రదేశం. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవరావు బలిరామ్ హెగ్డేవార్ పూర్వికుల గ్రామం ఆసియాలోనే ప్రసిద్ధిచెందిన నిజామ్ చక్కర కర్మాగారం పుట్టినిల్లు బోధన్. మహా రాష్ట్రను ఆను కొని వున్న బోధన్ నియోజకవర్గం 1952 లో ఏర్పాటైంది. ఇప్పటి వరకు 15సార్లు ఎన్నికలు జరిగాయి. ఆరుసార్లు కాంగ్రెస్, నాలుగుసార్లు తెలుగుదేశం, మూడు సార్లు స్వతంత్రులు, బిఆర్ఎస్ రెండుసార్లు విజయం సాధించింది. బోధన్ నియోజక వర్గంలో బోధన్ పట్టణం సాలూర ఎడపెల్లి, రెంజల్, నవీపేట మండలాలు ఉన్నాయి. మహ్మద్ షకీల్ అహ్మద్ వరుసగా రెండు సార్లు బోధన్ నుంచి గెలుపొందారు. నవంబర్ 30న జరుగబోయే ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు హోరాహోరిగా గెలుపుకోసం పోరాడుతున్నాయి. త్రిముఖపోటీతో ఇక్కడ రసవత్తరమైన పోరు జరుగబోతున్నది .భారత రాష్ట్రసమితి నుంచి మహ్మాద్ షకీల్ అమేర్, బిజెపి నుంచి వడ్డీ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి మాజి మంత్రి పి.సుదర్శన్ రెడ్డితో పాటు 14 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుచున్నారు. ఎవరికి వారు గెలుపుకోసం తీవ్రంగా పోటిపడుతూ ప్రచారం చేసుకుంటున్నారు.





| | | |
|---|---|---|
| 1952-57 | ఎస్ఎల్‌శాస్త్రీ | (కాంగ్రెస్) |
| 1957-62 | శ్రీనివాసరావు | (స్వతంత్ర) |
| 1962-67 | రాంగోపాల్ | (స్వతంత్ర) |
| 1967-72 | బిఆర్‌రావు | (స్వతంత్ర) |
| 1972-78 | నారాయణరెడ్డి | (కాంగ్రెస్) |
| 1978-83 | గులాంసాంధాని | (కాంగ్రెస్) |
| 1983-85 | సాంబశివరావు | (తెలుగుదేశం) |
| 1985-89 | బషీరుద్దీన్ బాబుఖాన్ | (తెలుగుదేశం) |
| 1989-94 | కొత్తరమాకంత్ | (టిడిపి) |
| 1994-99 | బషీరుద్దీన్ బాబుఖాన్ | (టిడిపి) |
| 1990-04 | సుదర్శన్‌రెడ్డి | (కాంగ్రెస్) |
| 2004-09 | సుదర్శన్‌రెడ్డి | (కాంగ్రెస్) |
| 2009-14 | సుదర్శన్‌రెడ్డి | (కాంగ్రెస్) |
| 2014-18 | మహ్మాద్‌షకీల్ | (టిఆర్ఎస్) |
| 2018-19 | మమ్మద్ షకీల్ | (టిఆర్ఎస్) |

బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ నియోజకవర్గం అభివృద్ధికి పదేళ్ళలో కృషిచేసినా ఆయన తన సన్నిహితులను అనేక మందిని దూరం చేసుకున్నారు. బోధన్ పట్టణంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి పరిచారు. సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేశారు. బోధన్‌లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేయడంలో నవిపేట, రేంజల్, బోధన్ మండలాలలో కొత్తగా 2800 ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ జరిగింది. బెల్లాల్ చెరువు పూడిక తీయడంతో భూగర్భజలాలు పెరిగాయి. మంచినీటి వసతి పెరిగింది. మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారు. బాలుర పాఠశాల భవన నిర్మాణం చేపట్టారు.

**బోధన్ ప్రధాన సమస్యల పరిష్కారంలో చొరచూపని ప్రజాప్రతినిధులు**

బోధన్ జీవనాధారం నిజామ్‌షుగర్ ఫ్యాక్టరీ తిరిగి తెరిపించడతలో ఇక్కడి ప్రజా ప్రతినిధులు వరుసగా విఫలమైనారు. మహ్మద్ షకీల్ తాను గెలిచిన వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తా అని గతంలో హామిఇచ్చినారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైనా షుగర్ ఫ్యాక్టరీని షకీల్ తెరిపించడలో విఫలమైనారు. ప్రతిపక్షాలకు ఇది ప్రస్తుతం అస్త్రంగా మారింది. మాటు కాలువకు గండి పడి 12 సంవత్సరాలైనా షకీల్ అహ్మద్ కావొచ్చు అంతకు ముందు వున్న ఎమ్మెల్యే కావొచ్చు పట్టించుకోలేదని ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వుంది. నవీపేట మండలం నుంచి మాటుకాలువ 12 కి.మి.పొడవుతో ఐదు గ్రామాల శివారులో జన్నేపల్లి, సిరన్‌పల్లి లింగాపూర్ నిజాంపూర్ తుంగిని గ్రామాలకు చెందిన 2వేల ఎకరాల ఆయకట్టు పరిధి రైతులు నష్టపోతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కూడా ఇబ్బందిగా మారింది. బోధన్ పట్టణంలో నాలుగు వందల ఇళ్లు మాత్రమే నిర్మించారు. ఇళ్ళపంపిణీ చేయలేదు. లబ్దిదారుల ఎంపిక అస్తవ్యస్తంగా మారింది. బోధన్ గంజ్‌లో కేంద్రగిడ్డంగుల సంస్థవైపు వెళ్లే రోడ్డు గతుకుల మయంగా వుంది. ఇందిరమ్మకాలనీ, ఆటోనగర్ డ్రెనేజీ పారిశుద్ధ్యం సమస్యలు నెలకొన్నాయి. జన్నేపల్లిని మండలంగా మారుస్తామని చెప్పినా ఆహామి అమలుకు నోచుకోలేదు.




**బోధన్‌లో లక్షా 70వేల 676 ఓటర్లు**

బోధన్‌లో ఒకలక్షా 70వేల 676 ఓటర్లు వున్నారు. ఇందులో 83,419 మంది పురుష, 87,253మంది మహిళా ఓటర్లు వున్నారు. ఇందులో 60వేల మంది ముస్లిం ఓటర్లు వున్నారు. మున్నూరుకాపు, పద్మశాలి, లింగాయత్, గొల్లకుర్మ, ముదిరాజ్ ఓటర్లు అధికంగా వుంటారు. 92వేల మంది బిసి ఓటరు వుంటారు. రెడ్డి,కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ ఇతర అగ్రవర్ణ కులాల వారు 18500 మంది వరకు వుంటారు.

**ఎంఐఎంకు షకీల్‌కు మధ్య పొరపచ్చాలు**

బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు ఎంఐఎం మధ్య మన స్పర్థలు తలెత్తాయి. ఎంఐఎం పార్టీ నేతల ఎనిమిది మందింపై ఎమ్మెల్యే హత్యాప్రయత్నం కేసు పెట్టారు. ఈ కారణంగా ఎంఐఎం నేతలు జైలుకు వెళ్లారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి జైలుకు వెళ్ళి పరమార్శించారు. బోధన్ ఎమ్మెల్యేపై యుద్ధం ప్రకటించారు. బిఆర్ఎస్‌కు సహకరించేది లేదని బీష్మప్రతిజ్ఞచేశారు. బోధన్‌లో 38 మంది కౌన్సిలర్‌లకు గాను 11 మంది ఎంఐఎం కౌన్సిలర్‌లు వున్నారు. మరోవైపు బోధన్ మునిసిపల్ చైర్మన్‌తో కూడా ఆయనకు సంబంధాలు తెగిపోయాయి. శివాజి విగ్రహం ఏర్పాటు విషయంలో మునిసిపల్ చైర్మన్ భర్తతో గొడవ జరిగింది. దీనితో మునిసిపల్ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరింది.

# పాలకుర్తిలో హోరాహోరీ ప్రచారం



**ప్రభాతవార్త -ప్రతినిధి, జనగామ**

పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం రోజు రోజుకు ఊపందుకుంటుంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా బీఆర్ఎస్ పార్టీ నుంచి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నుంచి యశస్వినిరెడ్డి, బీజేపీ పార్టీ నుంచి లేగ రామ్మోహన్ రెడ్డి బరిలో ఉన్నారు. కాగా, నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాలు ఉండగా, 178గ్రామాలు, 294పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం ఓటర్లు 2,3,730 ఉండగా, వీరిలో పురుషులు 1,22,040మంది ఉండగా, మహిళ ఓటర్లు 1,21,682 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 8మంది ఉన్నారు. ఇక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా స్థానికంగా ఉన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటుంది. స్థానికంగా ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ పథకాలతో పాటు స్థానికంగా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. మంత్రి దయాకర్‌రావు స్థానికంగా చేసిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తారనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచారం చేస్తుండగా, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎర్రబెల్లి ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ప్రచారాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న యశ్వసిని రెడ్డి తన అత్తయ్య ఝాన్సీ రెడ్డితో కలిసి ప్రచారం జోరుగా సాగిస్తుంది. నియోజకవర్గ టికెట్‌ను ఝాన్సీ రెడ్డి ఆశించినా భారత పౌరసత్వం లేకపోవడంతో తన కోడలు అయిన యశ్వసిని రెడ్డిని బరిలో నిలిపి ప్రచారం హోరెత్తిస్తుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తుంది. పాలకుర్తికి రేవంత్‌రెడ్డి సభ అనంతరం ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. కాగా, పాలకుర్తి నియోజకవర్గంలో ఇరుపార్టీల మధ్య హోరాహోరిగా కొనసాగుతుంది. ఇక బీజేపీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేస్తున్న లేగ రామ్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్రానికి అందించిన నిధులు, పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌ను నెలకొల్పాలని కోరుతున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తిని సీఎం చేసి గౌరవిస్తామన్నారు. అదేవిధంగా మాదిగల రిజర్వేషన్లకు బీజేపీపార్టీ కట్టుబడి ఉందని, అది చేసి నిరూపిస్తాం అన్నారు. అలాగే గత ప్రభుత్వాల దోపిడీలు, అరాచకాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రామాలకువిడుదల చేసిన నిధులను వివరిస్తూ బీజేపీకి పట్టం కట్టాలని ప్రచారం చేస్తున్నారు.





# ఓటరు నాడి అర్థం కాక అభ్యర్థులు ఆగమాగం

**ప్రభాతవార్త ప్రతినిధి - మహబూబాబాద్**

మానుకోటలో మూడు పార్టీల నుండి పోటి చేస్తున్న అభ్యర్థులకు ఓటరు నాడి అర్థంగాక తలలు పట్టుకుంటున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళీనాయక్, బిజెపి అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్‌లు రంగంలో నువ్వా నేనా అన్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి తగినవిధంగానే ఈ మూడు పార్టీలలోకి ప్రతి రోజు జనం చేరి కండువాలు కప్పుకుంటున్నారు. ప్రచారానికి కూడా భారిగానే తరలివస్తున్నారు. ఎవ్వరైనా ప్రశ్నిస్తే మాత్రం తాము పార్టీ కోసం అభ్యర్థి గెలుపుకోసం వచ్చామని చెబుతారు. ఇదే కూలీలు మరోపార్టీ ప్రచారంలో కూడా ఇదే విధంగానే చెబుతారు. మరో విచిత్రం ఏమిటంటే ఎవ్వరైనా నాయకుడు ఆ పార్టీకి రాజీనామా చేసి మరోపార్టీలో చేరే సమయంలో తాను ఒక్కడిని కాకుండా తన వెంట 100 నుంచి రెండు వందల మందిని తెచ్చుకుని అట్టాసంగా అపార్టీలో కండువాలు కప్పుకుంటారు. అయితే తన వెంట వచ్చినవారు అపార్టీలో ప్రేమతో చేరడంలేదు వారికి కూడా వేతనం వస్తేనే అప్పటి వరకు కండువాలు కప్పుకుంటారు. ఇది గతంలో ఎప్పుడు కూడాలేదు ఒకపార్టీలో ఉంటే అపార్టీ జెండాకిందనే ఉండేవారు కాని ఇప్పుడు ఉదయంఒక పార్టీ జెండా కప్పుకోవడం అక్కడ తన డిమాండ్లు ఒప్పుకోకపోతే మరో పార్టీలో చేరడం ఇది ఈ ఎన్నికల సమయంలో జోరుగా సాగుతుంది. ప్రతిరోజు బిఅర్ఎస్‌లో కాంగ్రెస్‌లో బిజెపిలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. చేరికలను పరిశీలిస్తే ముగ్గురు అభ్యర్థులు గెలవాల్సిందే అంతస్థాయిలో జనం పార్టీలలో చేరుతున్నారు. ఈసమయం పోతే అభ్యర్థులు మా మాట వినరు అనే అబిప్రాయంతో ఓటర్లు ఉన్నారేమో గాని అభ్యర్థులను అయేమయానికి గురిచేస్తున్నారు. ఏ వూరుకి పోయినా డబ్బులమోతాదును బట్టివెయ్యినుండి 2వేల మంది దాక ఊరేగింపులలో ఆ గ్రామాలలో ఉంటున్నారు. మరో పార్టీకి కూడా ఇదేస్థాయిలో జనం వస్తున్నారు. ఉన్నదే 2వేలమంది అయితే ఒక పార్టీకే ఆ జనంవస్తే మరోపార్టీకి ఉండకూడదు కాని మూడు పార్టీలను జనం అదరించి ఊరేగింపులలో పాల్గొంటున్నారు అంటే అర్థంచేసుకోవచ్చు.ఓటర్లు మాత్రం బిజెపి కాంగ్రెస్ బిఅర్ఎస్ అభ్యర్థులను పూర్తిగా నమ్మిస్తూ గెలుపుమీదే అనేరీతిలో విశ్వాసం కల్పిస్తున్నారు. బిజెపి అభ్యర్థి హుస్సేన్ నాయక్ మాత్రం అందరు అభ్యర్థుల కంటె ఎక్కువసార్లు ఇంటింటికి పోయి నేరుగాఓటర్లను కలవడం తాను స్థానికుడినని అదరించాలని చెప్పడంతోపాటు మూడుసార్లు నేరుగా ఓటర్లను కలవడం ఇదే సమయంలో ప్రతిగ్రామం నుండి బిజెపిలో చేర్చుకున్నారు. దీంతో ప్రజలు బాగానే అదరిస్తున్నారని గెలుపుపై అశలు పెట్టుకున్నాడు. ఇదే రీతిలోనే రెండుసార్లు తాను ఎమ్మెల్యేగా ఉంటూ అభివృద్ధిలో ముందుకు తీసుకుని పోయిన తనను ప్రజలు మరోసారి అవకాశం ఇస్తారనే పూర్తి విశ్వాసంతో బిఅర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ మాత్రం మానుకోట కాంగ్రెస్‌కు పెట్టని కోటగా ఉండేదని ప్రభుత్వవ్యతిరేకతతోపాటు కలిసి కట్టుగా పనిచేస్తున్న తమకే ప్రజలు పట్టంకట్టడం గ్యారంటనే దీమాతోనే ఉన్నారు.అయితే బైటికిగంబీరంగా చెబుతున్నప్పటికి ఓటరునాడి అర్థంగాక తమ అనుచరులతోపాటు కొందిరితో ప్రత్యేకసర్వే చేయించుకుంటూ ప్రజలనాడికి అనుగుణంగావ్యూహాలు మార్చుకుంటా ప్రచారంచేస్తున్నారు.ఓటరు మాత్రం ప్రధాన పోటీలో ఉన్నఅభ్యర్థులను నమ్మిస్తుంటే అభ్యర్థులు మాత్రం ఓటరునాటి అర్థంగాక తలలు పట్టుకుంటున్నారు.




అయితే వారికి రోజువారి వేతనాలు, ఖర్చులు ఇస్తేనే గాని ప్రచారానికి రావడం లేదు. నియోజకవర్గంలో కార్యకర్తలు, కొందరు నేతలు ఈ విషయంలో నిక్కచ్చిగా ఉండటంతో అభ్యర్థులకు ఖర్చు మోయలేని భారంగా మారింది. దీంతో గంటల సమయంగా ప్రచారం చేస్తూ ఉదయం అయితే ఇంత సాయంత్రం పూట అయితే మరికొంత అనే రీతిలో మాట్లాడుకుని ప్రచారం చేస్తున్నారు. ఒక విచిత్రం ఏమిటంటే అడ్డా కూలీల మాదిగానే ఎవ్వరు పిలిస్తే అపార్టీ జెండాలు పట్టుకోవడం ప్రచారం చేసి వచ్చేటప్పుడు రొక్కం తీసుకుని రావడం దాదాపు నెలరోజులుగా ఇదేపనిలో ఉన్నారు. దీంతో కొన్ని చోట్ల వ్యవసాయపనులకు సుతారి పనులకు కూలీల కొరత కూడా వచ్చింది. డబ్బులు తీసుకుని ప్రచారానికి రాక పోయినా

# జనగామలో జోరందుకున్న ఎన్నికల ప్రచారం..

## పార్టీలలో చేరికలతో ఉత్సాహంగా ముందుకు

**ప్రభాతవార్త -ప్రతినిధి జనగామ**

జనగామ రాజకీయం ఈసారి రసవత్తరంగా మారింది. ఇక్కడ ఎన్నికల సమయం సమీపించిన సమయంలో బిఆర్ఎస్‌లో ఒక్కసారిగా మార్పులు సంభవించాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి కాకుండా పల్లాకు టికెట్ ఇవ్వడం నియోజకవర్గంలో సంచనలం కలిగించింది. జనగామ నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాలు, 191గ్రామాలు ఉండగా 277 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. మొత్తం 2,29,609 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,14,626, మహిళలు 1,14,973 మంది, 10మంది ఇతరులు ఉన్నారు. జనగామ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం రోజురోజుకు జోరందుకుంటుంది. జనగామ నియోజకవర్గంలో మూడుపార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం మారుమోగుతుంది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ఆరుట్ల దశమంత్‌రెడ్డి బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ ప్రాంతానికి స్థానికేతరుడు కావడం, ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం ప్రయత్నించిన స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాకుండా పల్లారాజేశ్వర్‌రెడ్డికి కేటాయించడంతో కొద్దిరోజులు వారిమధ్య ఎడబాటు ఉండడంతో అధిష్టానం ఆదేశాల మేరకు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మద్దతుతో ప్రచారంలో పాల్గొంటున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, తొమ్మిదేళ్లలో వారు చేసిన అభివృద్ధిని ప్రచారంలో ఇంటింటికి తీసుకెళ్లి వివరిస్తు ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గంలో కొంత పట్టు ఉండి, అనుభవం కలిగి ఉన్న వ్యక్తికావడంతో ప్రచారంలో ముందుకెళ్లుతున్నారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతో పాటు పార్టీ పథకాలను జోడిస్తూ మండలాలు,గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీలో సీనియర్ నాయకుడు, అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి నాగపురి రాజలింగం పార్టీలో చేరడంతో నూతనోత్సహంతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. అలాగే నియోజకవర్గం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆరుట్ల దశమంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, దేశంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్‌సర్కారు వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కేంద్ర ప్రభుత్వ అధిష్టాన కేడర్ పార్టీ ప్రచారంలో పాల్గొంటూ ఓటర్లను ప్రభావితం చేసేందుకు కసరత్తులు చేస్తుడండం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని, ఆయా పార్టీలతో అభివృద్ధి శూన్యమని ప్రజలకు వివరిస్తూ స్థానికుడుగా తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్న తీరు, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్లిన పరిపాలనతో ప్రజలు విసిగెత్తిపోయారు. కేంద్రంలో బీజేపీ చేస్తున్న అభివృద్ధిని చూసి రాష్ట్రంలో కూడా బీజేపీ పాలన వస్తే రాష్ట్రం కూడా అభివృద్ధి వైపు పయనిస్తుందనే నమ్మకంతో బీజేపీకి ఓటు వేస్తాం.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.